WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, నవంబర్ 6, 2024 | సంపుటి - 21 | సంచిక 48 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

- అన్ని ఆస్తులను సమాజ ఆస్తులుగా గుర్తించలేం
- సుప్రీం కోర్టు ధర్మాసనం చారిత్రక తీర్పు

2లో..

న్యూఢిల్లీ, నినాదం:
ఏకపక్షంగా వ్యక్తుల ఆస్తులను స్వాధీనంచేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని, ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలోని అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీలులేదని తేల్చిచెప్పింది.

మేక రాళ్ల స్మగ్లింగ్

- దేశ, విదేశాలకు తరలిస్తూ కోట్లల్లో సంపాదన
- ముంబై, హాంకాంగ్, థాయిలాండ్ వంటి ప్రాంతాలకు తరలింపు
- మేక రాళ్ళల్లో ఆయుర్వేద ఔషధ గుణాలు..
- గుర్తించిన సైంటిస్టులు



దేశ, విదేశాలకు "మేక రాళ్ల"ను స్మగ్లింగ్ చేస్తూ వ్యాపారులు కోట్ల కొలది సంపా"ధన" పొందుతున్నారు. చట్ట వ్యతిరేకంగా కొనసాతున్న "దందా" ముంబై, హాంకాంగ్, థాయిలాండ్ లాంటి దేశ, విదేశాలకు ఆయుర్వేద ఔషధ గుణాలు ఉన్న మేక రాళ్ళను చట్టం కళ్లుగప్పి తరలించుకు పోతున్నారు.

గంగుల రాంగోపాల్

హైదరాబాద్, (నినాదం బ్యూరో):

మూగజీవాల ప్రాణాలు ఫణంగా పెట్టి చట్టం విరుద్ధంగా కోట్ల కొలది సంపా"ధన" కోసం తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో దట్టమైన అటవీ ప్రాంతాలను "మేక రాళ్ల" వ్యాపారానికి అనుకూలంగా ఎంచు"కొని" దేశ, విదేశాలకు మేక రాళ్ళు ఎగుమతి అవుతున్నాయి. గత కొన్నేళ్లుగా మేక రాళ్ల వ్యాపారంతో తెలంగాణ ప్రాంతానికి చెందిన అనేక మంది కోట్లకు పడగలెత్తారు. మూగ జీవాలైన మేకల పొట్ట భాగంలో ఔషధాలు ఉత్పత్తిని రహస్యంగా చేస్తూనే ఉన్నారు. ఎవరికీ అనుమానం రాకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఔషధ ఉత్పత్తికి ఫార్ములే లేక పోగా ప్రక్రియ ప్రయోగశాలల్లో చేయడం కుండా పరిశోధన రంగాలలో అనుభవం ఉన్న సైంటిస్టు (పరిశోధనపరులు) ఈ ఫార్ములాను కనుగొలేక పోతున్నారు.

2

మాంసం విషతుల్యం

విషతుల్యమైన చెట్ల ఆకులను రాళ్ల కోసం మేకలకు మేత తినిపించడంతో జీర్ణాశయం లో రాళ్లు ఉత్పత్తి అవుతున్న మేకలు బలహీన పడి నడవ లేని స్థితికి చేరుకుంటాయటా.. అవి సహజంగా మృతి చెందిన సందర్భాల్లో దుర్గంధం, దుర్వాసన వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. మేకను రాళ్ల కోసం చంపిన వాటి మాంసం తినడానికి అధిక శాతం తిరస్కరిస్తారని చెబుతున్నారు. మేక రాళ్ల వ్యాపారంలో పోటీతోనో, గ్రామాలలో రాజకీయ పార్టీల ఆధిపత్యపు పోరుతోనో కానీ అడవులలో మేకలు ఉండగా అటవీశాఖ అధికారులు, సిబ్బంది గుట్ట చుట్టూ ముట్టి తమ అనుమతి లేకుండా అడవిలో మేకలు ఎలా మేస్తాయని, కేసులు నమోదు చేస్తామని బెరిస్తూ ఉంటారటా. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని మేకల కాపర్ల పక్షాన అటవీ శాఖ అధికారుల తో మాట్లాడి ఎంతో కొంత దక్షిణ చెల్లిస్తుంటారటా. వ్యాపారంలో నెలకొన్న పోటీతో పరస్పరంగా ఫిర్యాదులు చేసుకుంటున్నారో తెలియదు కానీ ఈ ప్రాంతానికి మేకల సంఖ్య రావడం మాత్రం తగ్గిపోయితుంది. మనిషి తన కిడ్నీ, గాల్ బ్లాడర్ లో రాళ్లు ఏర్పడితే ఎంత నరకయాతన అనుభవిస్తాడో తెలియదు కానీ, తమ వ్యాపారం కోసం నోరులేని మూగజీవాల జీర్ణాశయాలలో రాళ్లను ఉత్పత్తి చేస్తున్న క్రమంలో అమాయకపు జీవాలను నరకయాతనకు గురి చేస్తూ వ్యాపారులు కోట్లు గడిస్తుందటం గమనార్హం.

చిన్నపిల్లల పట్ల జాగ్రత్త తీసుకోవాలే..!

చలికాలం వచ్చిందంటే చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి, చలితీవ్రత పెరిగిన కొద్ది చిన్న పిల్లల్లో జలుబు, దగ్గు రావడం సహజమే. కానీ వాటి పట్ల అశ్రద్ధ చేస్తే న్యూమోనియా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ వ్యాధి వల్ల పక్కటెముకలు ఎగురవేయడంతో పాటు ఊపిరితిత్తులలో నిమ్ము చేరి కొన్ని సందర్భాల్లో చనిపోయే ప్రమాదం కూడా లేకపోలేదు, చిన్న పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు తాగిస్తే నిమ్ము చేరకుండా ఉంటుంది.

చలి వణికిస్తోంది

- అటవీ గ్రామాల ప్రజలు గజగజ
- వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు
- గ్రామాలను కమ్ముకుంటున్న పొగమంచు
- క్రమ క్రమంగా తగ్గుతున్న ఉష్ణోగ్రతలు
- సీజన్ వ్యాధుల బారిన పడే ప్రమాదం
- ముందు జాగ్రత్తలు మేలంటున్న డాక్టర్లు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

వివరాలు 4లో..

నేటి నుంచే వివరాల సేకరణకు రంగం సిద్ధం

- రాష్ట్రంలో మరోమారు సమగ్రసర్వే
- ఆస్తులు అప్పులు మొదలు కుటుంబ వివరాల సేకరణ
- వివరాలన్నీ గోప్యంగా కంప్యూటరీకరణకు చర్యలు

హైదరాబాద్,నవంబర్5(నినాదం):

రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మొత్తం 56 ప్రధాన ప్రశ్నలు వేస్తారు. వాటిలో కొన్నింటికి ఉప ప్రశ్నలు వేసి ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం గణకులకు నిర్దేశిరచింది. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు

▸▸తరువాయి2లో

బిల్లుల చెల్లింపు ఇప్పట్లో లేనట్లే!

- మరి కొంతకాలం ఎదురుచూపులే
- మాజీ సర్పంచుల ఆందోళనపై మంత్రుల వ్యాఖ్యలతో తేట తెల్లం
- రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం

పెద్దపల్లి ప్రతినిధి, నినాదం:

రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లుల చెల్లింపు ఇప్పట్లో లేనట్లేనని తేలిపోయింది. మరి కొంతకాలం వేచి చూడాల్సిందేనని మంత్రుల మాటలను బట్టి వెల్లడయింది. తమకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఈ నెల 4న సర్పంచుల సంఘం జేఏసీ ఆందోళన నిర్వహించిన సంగతి తెలిసిందే.

3లో..

దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

కులగణనతో అన్ని కులాలకు న్యాయం

- నష్టపోతున్న కులాలకు ప్రాతినిధ్యం దక్కుతుంది
- కులగణన అవసరాన్ని పార్లమెంట్‌లోనే ప్రస్తావించా
- కులగణనపేరు చెప్పగానే దేశ విభజనపేరుతో విమర్శలు
- కులగణన పేరు చెబితేనే ప్రధాని మోడీ విమర్శలు
- హైదరాబాద్ సదస్సులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు

2లో..

హైదరాబాద్,నవంబర్5(నినాదం):

కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్ష నేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తావించగానే దేశాన్ని విభజించేస్తున్నామని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.

రాహుల్ మాట ప్రకారం కులగణన

సామాజిక న్యాయం రాహుల్ ఆశయం

కులగణన సదస్సులో సిఎం రేవంత్ వ్యాఖ్య

హైదరాబాద్, నినాదం:
భారత్ జోడో యాత్ర ఎంతో మందిని కదిలించిందని కులగణన సంప్రదింపుల సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేస్తున్నామని అన్నారు. ఇందిరా గాంధీ 'గరీబ్ హఠావో' అనే నినాదంతో చరిత్రలో నిలిచారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాహుల్ సామాజిక న్యాయం పేరుతో ఇచ్చిన పిలుపుతో ముందుకు కదులుతున్నామని అన్నారు.

2లో..

వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- విజన్ 2025 పేరుతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

హైదరాబాద్, నినాదం:
మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, ఆధునిక టెక్నాలజీని కూడా జోడిరచి వరంగల్ నగరాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి కోసం కీలక ప్రకటన చేశారు.

2లో..

ఆహార కల్తీని ఉపేక్షించబోం

ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు

ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్, నవంబర్5(నినాదం):
ఆహారాన్ని కల్తీ చేసేందుకు ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థితుల్లో వదలబోమని.. కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ హెచ్చరించారు. ఇటీవల ఆహారకల్తీపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిని ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు.

▸▸తరువాయి2లో

ప్రజల కోసమే కాంగ్రెస్ తపన

- బీఆరెస్ నేతల ఆరోపణలపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు
- తన పది ప్రశ్నలకు జవాబు చెప్పాలని బహిరంగ లేఖ

హైదరాబాద్, నినాదం: దేశంలో సామాజిక న్యాయం, ప్రజల జీవన ప్రమాణాలు పర్చడానికి నిరంతరం పోరాటం సాగిస్తున్నది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు.

2లో..

ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల్లోనూ ఆందోళన

ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ విమర్శలు

ఫోటోలు 2లో..

హైదరాబాద్, నినాదం:
మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు పుచ్చుకున్నారు... ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని మండిపడ్డారు.

ఆహారకల్తీని ఉపేక్షించబోం

నగరంలోని వెంగళరావు నగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో ఫుడ్ సేఫ్టీ విభాగం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫుడ్ సేఫ్టీ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. వ్యాపారం చేసుకునే వారికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. వసతి గృహాల్లో పిల్లలకు మంచి భోజనం పెట్టకుండా ఇబ్బంది పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పెరిగిన హోటళ్ల సంఖ్య, జనాభాకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల సంఖ్యను పెంచనున్నట్టు మంత్రి ప్రకటించారు.ఫుడ్ సేఫ్టీ విభాగం కమిషనర్ ఆర్‌వి కర్ణన్, ఐపీఎం డైరెక్టర్ శివలీల, జీహెచ్ఎంసీ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంత మంది స్ట్రీట్ ఫుడ్ వెండర్లకు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు.

వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

విజన్`2025 పేరుతో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా, వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఇటీవల వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి, నగర అభివృద్ధిపై చాలా కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించారు. వరంగల్‌ను తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని మా లక్ష్యం. మన నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం, అని మంత్రి చెప్పారు. మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం, నగర అభివృద్ధికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని, మొదటి ప్రాధాన్యతగా విమానాశ్రయ నిర్మాణానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఈ ప్రకటనతో వరంగల్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. వరంగల్ ప్రజలకు మంత్రి కొండా సురేఖ తీపి కబురు అందించారు. వరంగల్ ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం కానుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసే దిశగా సీఎంతో చర్చిస్తానన్నారు మంత్రి సురేఖ. అత్యుత్తమ నగరంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. జిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రత్యేక అధికారి నియమించాలని ఎంఎయుడి ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.

ప్రజల కోసమే కాంగ్రెస్ తపన

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షం స్థానానికి పరిమితమైనా పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసింది, మాట్లాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన, తమ నేత రాహుల్ గాంధీ పైన బీఆరెస్ నేతలు చేసిన ఆరోపణలపై స్పందిస్తూ, మంగళవారం నాడు విడుదల చేసిన బహిరంగ లేఖలో కారు పార్టీ పెద్దలకు ఆయన పది ప్రశ్నలు సంధించారు.

1)మలిదశ తెలంగాణా ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన 1200 మంది విద్యార్థులు, యువకుల కుటుంబాలను బీఆరెస్ పెద్దలు ఎందుకు విస్మరించారో ఇప్పుడైనా జవాబు చెప్పగలరా?

2) 2014 జూన్ 14న ముఖ్యమంత్రి హోదాలో అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన తీర్మానంలో 1200 బలిదానాలు జరిగినట్టు కేసీఆర్ స్వయంగా పేర్కొన్నారు. ఆ తర్వాత అనేక సార్లు మాట మార్చి అమరుల సంఖ్యను 585 కు కుదిస్తూ వేర్వేరు ఉత్తర్వుల్లో వెల్లడించారు. మిగిలిన 615 మంది ఏమై పోయారో పదేళ్ల విధ్వంస పాలనలో ఎప్పుడైనా ఆత్మ విమర్శ చేసుకున్నారా?

3) ప్రాణత్యాగం చేసిన అమరుల కుటుంబాలకు రూ.10 లక్షల నగదు, గృహ వసతి, సాగు భూమి, కుటుంబానికో ఉద్యోగం, ఉచిత విద్య, వైద్యం ఇప్పిస్తామని ఎన్నో హామీలిచ్చారు. చివరకు కొద్ది మందికి నగదు, ఉద్యోగాలు ఇచ్చినా మిగిలిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. బిడ్డలను, కుటుంబ పెద్దలను కోల్పోయిన ఆ కుటుంబాల గురించి కారు పార్టీ పెద్దలు ఎందుకు మాట్లాడటం లేదు?

4) అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతామన్న పెద్దలు అసలా మాటే అననే లేదని నాలుక మడత పెట్టింది వాస్తవం కాదా. దళిత కుటుంబాలకు ఇస్తామన్న 3 ఎకరాల భూమి నీటి మూట అయింది వాస్తవం కాదా?

5) తెలంగాణా తల్లిగా సోనియమ్మను పొగిడిన నోళ్లతోనే మీరు ఆ కుటుంబాన్ని కించపరుస్తున్న విషయం ప్రజలకు తెలియదనుకుంటున్నారా? పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తామన్నది ఎవరు? మాట తప్పింది ఎవరు? తెలంగాణాను ఇచ్చిన సోనియమ్మ, రాహుల్ గాంధీలు అకస్మాత్తుగా శత్రువులు ఎలా అయ్యారు ? రాజకీయంగా అదృశ్యమైపోతామన్న భయంతోనే కదా ఈ ప్రేలాపనలన్నీ.

6) అధికారం లోకి వచ్చిన వెంటనే నిరుద్యోగం అనేది ఉండదు అని ఆశలు కల్పించి కల్పించకుండా మోసగించింది మీరు కాదా?

7) గ్రూప్-1 పరీక్ష పేపర్ లీకయైనా సమర్థించుకున్న చరిత్ర ఎవరిది? నోటిఫికేషన్ విడుదల చేసిన మూడేళ్లలో సరిగ్గా పరీక్షలు నిర్వహించలేని అసమర్థత ఎవరిది? న్యాయస్థానాల జోక్యంతో పరీక్షలు రద్దు చేయాల్సిన పరిస్థితికి మీరు బాధ్యులు కాదా ? నిరుద్యోగుల ఉసురు పోసుకుంది ఎవరో ప్రత్యేకంగా చెప్పాలా?

8) ఇళ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్రూం నివాసాలు నిర్మించి ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి పదేళ్లలో మీరు కట్టింది ఎన్ని? పంపిణీ చేసింది ఎన్నో గుండెపై చేయి వేసుకుని చెప్పగలరా? కేజీ టు పీజీ విద్య హామీ అసలు మీకు గుర్తుందా?

9) కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఏడు జిల్లాల్లోని 16,40,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని నమ్మబలికారు. మరి లక్ష ఎకరాలైనా సాగులోకి వచ్చిందా? మేడిగడ్డ నిర్మాణలోపాల గురించి, అంచనా వ్యయం రూ.40 వేల కోట్ల నుంచి రూ.లక్షా 40 వేల కోట్లకు పెంచడం పైన విచారణ జరుగుతోంది కాబట్టి వ్యాఖ్యానించదల్చుకోలేదు. కానీ ఈ వాస్తవాలన్నీ ప్రజలకు తెలియదని అనుకుంటున్నారా?

10) మేం నిత్యం ప్రజల్లోనే ఉంటున్నాం. మా అధినేత రాహుల్ గాంధీ దేశమంతా పర్యటిస్తున్నారు. రాష్ట్రానికీ వచ్చి వెళ్లారు. మరి జనం మధ్యకు వెళ్లంది మీరా, మేమా? అధికారం కోల్పోయాక ఇంటికే పరిమితమై బయటకు రానిది మీ పార్టీ అధినేత కాదా? రాహుల్ గాంధీని తక్కువ చేసి మాట్లాడితే పెద్దోళ్లమై పోతామని భ్రమ పడుతున్నట్టున్నారు. ఉప ప్రాంతీయ పార్టీగా మారి ఉనికి కోల్పోతున్న రాజకీయ పక్షం నాయకులు మీరు.

ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

ఈ మేరకు 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కొన్ని కేసుల్లో మాత్రం మినహాయింపు ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను సమాజ వనరుగా పరిగణించొచ్చా అన్న కీలక కేసుపై కొద్దినెలల క్రితం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ ప్రైవేటు ఆస్తి సమాజ వనరు కాదు.. అన్ని ప్రైవేటు ఆస్తులూ సమాజ వనరులే.. ఈ రెండు పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడిరది. 1950లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయీకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేటు పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అనుగుణంగా ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీనిపై తీర్పు వెలువరించింది. అలాగే కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ.. చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు మాత్రం పాటించలేదు. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజాప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశ సంపద సమానంగా పంచాలంటే..దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కుల గణన సర్వే ద్వారా కులాల లెక్క తెల్చవచ్చు.. దేశవ్యాప్తంగా కుల గణనపై పార్లమెంట్ చర్చపెట్టింది తానేనని రాహుల్ గాంధీ అన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. కులగణన చేసినంత మాత్రాన సరిపోదు. వివిధ కులాల మధ్య సంపద పంపిణీ ఎలా ఉందో అధ్యయనం చేయాలి. అదేవిధంగా బ్యూరోక్రసీ, జ్యుడిషియరీ, మీడియాలో ఓబీసీలు, దళితులు, కార్మికుల భాగస్వామ్యం ఎంతుందో కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామన్నారు. కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా ఉంటుందని ఈ విషయంలో తాను తెలంగాణ నాయకత్వాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. రాహుల్ గాంధీ కార్యక్రమానికి ప్రముఖులైన ఆహ్వానితుల్ని మాత్రం సమావేశంలోకి ఆహ్వానించారు. ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేయనున్నారు.

మేక రాళ్ల స్మగ్లింగ్

మొదటిపేజీ తరువాయి

మేక రాళ్లకు ఎనలేని డిమాండ్

మేకల వధించి శరీరం నుంచి తీసే మేకరాళ్లకు భలే డిమాండ్ ఉంటుందని, ఆయుర్వేద ఔషధాల తయారీకి ముంబై, హాంకాంగ్, థాయిలాండ్ దేశ, దేశాలలో అధిక ధరలకు విక్రయిస్తారని సమాచారం. తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో, మహారాష్ట్రలోని నాందేడ్ కేంద్రాలుగా ఈ రాళ్ల వ్యాపారం జరుగుతుందన్నట్లు విశ్వసనీయ సమాచారం. దట్ట మైన అటవీ ప్రాంతాల్లో మేకల కడుపులలో మేక రాళ్లు పెరిగే మొక్కలు,ఆకులు, అలములు ఉన్నాయని, కొన్ని నెలలపాటు ఆ గుట్టపై గుడారాల్లాంటి స్థావరాలు ఏర్పాటు చేసుకొని మేకలను ప్రత్యేకంగా మేతకు తీసుకెళ్తుంటారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా కొన్ని నెలల పాటు మేకలను గుట్టలపై నుండి కిందకి రానివ్వరు. ఈ మేకల మేపినందుకు గానూ ఆయా గ్రామ పంచాయితీలకు అనధికారికంగా రూ.50 వేల నుండి ఒక లక్ష వరకు దక్షిణ చెల్లిస్తుంటారు. ఈ డబ్బులు గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తుంటారని తెలుస్తుంది.

మేకల కడుపులో రాళ్ల ఉత్పత్తి

కిడ్నీ, గాల్ బ్లాడర్ లో రాళ్లు ఏర్పడి మనుషులు అనారోగ్య బారిన పడిన సందర్భాల్లో మందులతో పాటు మనం తీసుకునే ఆహారంలో కాల్షియం తక్కువ మోతాదు లో ఉండాలి, అంటూ వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తారు. మేక కడుపులో రాళ్లు ఉత్పత్తి కోసం మేకల జీర్ణాశయాలలో రాళ్లు పెరగడానికి ప్రత్యేకంగా ఓ తరహా మేతను మేపుతారు. మేకలు అన్ని రకాల చెట్ల ఆకులు తింటాయి. సీతాఫలం చెట్టు ఆకు మినహా రాళ్ల ఉత్పత్తికి 'గొడిసె ఆకులు' జిట్టి రేణి పండ్ల ముళ్ళకంప చెట్టు ఆకులను 'పోతప్ప ఆకు మూడు నాలుగు నెలల పాటు వీటిని మేకలు తింటే వాటి పెద్ద పేగు లో (జీర్ణశం) సెప్టెంబర్, అక్టోబర్ మాసాల వరకు రాళ్లు పెరుగుతాయి. ఎలాంటి పరిస్థితి ఎదురైనా కొన్ని నెలల పాటు మేకలను గుట్ట కిందకి దిగనివ్వరు. మేకలు వీటితో పాటు ఇతర ఆకులు తింటే వాటి జీర్ణాశయంలో రాళ్లు పెరగవటా, పెరిగిన రాళ్లు వాటి మలవిసర్జనల్లో పోతాయటా..!అందుకే అన్ని జాగ్రత్తలను వాళ్ళు తీసుకుంటారటా..

పితృపక్షాలు, దసరా ఉత్సవాలు మహాలయాల అమావాస్య. రోజులలో మేకల మాంసం విక్రయిస్తుంటారు. ఈ రోజుల్లో మాంసానికి డిమాండ్ ఉంటుంది.

రాహుల్ మాట ప్రకారం కులగణన

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం తెలంగాణలో కులగణన చారిత్రకం కాబోతోందని, రాహుల్ గాంధీ నేతలకు మాట ఇస్తే అది శాసనమని రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణనపై ముందుకెళ్తున్నామని, కులగణన చేసి తెలంగాణ దేశంలో ఆదర్శంగా రాష్ట్రంగా నిలవబోతోందని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో చెప్పారు.

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కుల గణన సర్వే ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. పౌరసమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ ఇక్కడకు రావడం గొప్ప విషయమని, ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతో రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చారని, మాటలు కాదు చేతలతో చూపాలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని రాహుల్ గాంధీ అడుగు ముందుకు వేశారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే మన కర్తవ్యమన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో 31,383 మంది మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు`3076 (9.8శాతం), ఈడబ్ల్యూఎస్` 2774 (8.8శాతం), ఓబీసీలు`17,921(57.11శాతం), ఎస్సీలు`4828 (15.3శాతం), ఎస్టీలు`2783 (8.8శాతం) అని ఆయన తెలిపారు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. మనది రైజింగ్ తెలంగాణ అని ఆయన వ్యాఖ్యానించారు. దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమన్నారు. కులగణన పూర్తి చేసి బీసీలకు న్యాయంగా అందాల్సిన రిజర్వేషన్లు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. కులగణనను 2025 జనగణనలో పరిగణనలోకి తీసుకోవాలని ఈ వేదికపై తీర్మానం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌కు రాగా ఆయనకు సిఎం రేవంత్ తదితరులు ఘనంగా స్వాగతంపలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుంచి తెలంగాణలో ప్రారంభించనున్న కుల గణనపై ప్రజలు, మేధావులు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఆయన ఇక్కడకు వచ్చారు. బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో ఈ సదస్సు జరిగింది.

ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది. దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకొలే దన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవించామని రోజుకు దాదాపు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుంచి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటోడ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభ మయ్యాయి.ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకొలేదన్నారు. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నేరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. నల్గొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్న కాంగ్రెస్ పార్టీ సభలో కాంగ్రెస్ నాయకుడే మనం బయటకు వెళితే తన్నే పరిస్థితి ఉందని చెప్పాడు. మనం ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని చెప్పాడు. రేవంత్ రెడ్డికి పోలీసుల మీద కూడా నమ్మకం లేక సెక్యూరిటీలో నుంచి బెటాలియన్ పోలీసులను తీసేశారు. నిరుద్యోగులు, రైతులు, వృద్ధులు, మహిళలు అందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా సరే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల కోసం పోరాడతాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని మనం కోరుతున్నాం. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పోరాటం చేయాల్సిన అవసరముంది. మీ తరఫున శాసనసభలోనూ మేము పోరాటం చేస్తాం. మీడియా కూడా భయపడకుండా పోరాటం చేసే వాళ్ల సమస్యలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నానని కేటీఆర్ తెలిపారు.

నేటి నుంచే వివరాల సేకరణకు రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు. ఇందులో భాగంగా ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకులు వివరాలను సేకరించేలా ప్రశ్నావళిని రూపొందించారు. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించినట్లు తెలుస్తోంది.ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్లలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుంచి రుణం పొందారు.. అనే ప్రశ్నలను ప్రతి కుటుంబాన్ని అడగాలని నిర్ణయించారు. బ్యాంకులు, స్వయంసహాయక సంఘాల నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను కూడా చెప్పాలి. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. చరాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేస్తారు. వీటిలో బైకు, స్కూటర్, సొంత అవసరాలకు వాడే కారు, కిరాయికి తిప్పుతున్న కారు వంటివి ఉన్నాయా? వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్‌ఫోన్ ఇలా మొత్తం 18 రకాల చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి ఇవన్నీ ఎన్ని ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేది తెలపాలి. మీ ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది? ఇంటిలో ఉన్న మొత్తం గదులెన్ని.. బాత్‌రూం, మరుగుదొడ్డి ఉన్నాయా ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. మీకు ఎంత భూమి, ఎన్ని ఎకరాల్లో ఉంది.. అది పట్టా భూమా? లేదా ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ లేదా పట్టాలేని అటవీ భూమా.. వంటి వివరాలు కూడా సేకరిస్తారు. గత ఐదేళ్లలో ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందారా? ఆ పథకాల పేర్లు ఏమిటి? వంటి వివరాలు సేకరిస్తారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఎన్నికైతే రిజర్వేషన్‌లోనా, ఎన్ని పర్యాయాలు అనేది చెప్పాలి. రాష్ట్రపతి, ప్రధాని తప్ప మిగతా ఏ హోదాలో ప్రజాప్రతినిధిగా పనిచేసినా వివరాలు చెప్పాలి. వార్డు సభ్యుడి నుంచి కేంద్రమంత్రి, గవర్నర్, సీఎం దాకా ఏ పదవి పొందినా సరే నమోదు చేయించాలి.సర్వే సమయంలో గణకులు కుటు

ప్రజల సంక్షేమమే ఆయన లక్ష్యం

కృంగిన కల్వర్టుకు మరమ్మత్తులు చేపట్టిన కౌన్సిలర్ రాము - పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం న్యూస్): జమ్మికుంట మున్సి పాలిటీ పరిధిలోని 26వ వార్డులో ఉన్న కల్వర్టు గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ప్రభావం ఎక్కువ కావడంతో గత రెండు సంవత్సరాల క్రితం కృంగి పోవడం జరిగింది. 26, 28 వార్డులకు ప్రధాన రహదారిగా ఉన్నటువంటి ఈ కల్వర్టు మీదుగా వెళ్లడం చాలా ఇబ్బందికరంగా ఉందని మున్సిపల్ అధికారు లను కలిసి సమస్యను 26 వ వార్డు కౌన్సిలర్ దిడ్డి రాము పాలకవర్గం తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వార్డులలో మిషన్ భగీరథ పైపుల కోసం తవ్వినటువంటి వాటిని పూడ్చడం కోసం 20 లక్షల నిధులు విడు దల చేయడం జరిగింది. దానిలో భాగంగా 26వ వార్డుకు కొంత ఖర్చు చేసి మరమ్మత్తులు చేయవలసిందిగా కౌన్సిలర్ మున్సిపల్ పాలకవర్గంతో చర్చించగా స్పందించిన మున్సిపల్ కమిషనర్, చైర్మన్ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం రోజు పూజ చేసి పనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దిడ్డి రాము మాట్లా డుతూ, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని నాపై నమ్మకంతో ప్రజలు నన్ను గెలిపించారని గెలిచిన తర్వాత వారి సమస్యలను పరిష్క రించడం నా బాధ్యత అని ఆయన అన్నారు. కల్వర్టు ప్రమాద స్థితిలో ఉందని వెంటనే మరమ్మత్తు చేయాలని మున్సిపల్ కమి షనర్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా వారి సహకారంతో ఈ కార్య క్రమాన్ని ఈరోజు ప్రారంభించడం జరిగిందని నాకు సహకరించిన అధికారులకు పాలకవర్గానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లండన్ వేదికగా ప్రారంభమైన వరల్డ్ ట్రావెల్ మార్కెట్

హైదరాబాద్, (నినాదం న్యూస్): నవంబర్ 5-7 వరకు లండన్‌లో జరిగే వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌లో భారతదేశం పాల్గొంటుంది. ఇన్‌బౌండ్ టూరిజంను మెరుగుపరచడం, దేశాన్ని ప్రధాన ప్రపంచ ప్రయాణ గమ్య స్థానంగా ఉంచడం లక్ష్యంగా ఇందులో పాల్గొంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు, ఇన్‌బౌండ్ టూర్ ఆపరేటర్లు, విమానయాన సంస్థలు, భారతీయ టూరిస్ట్ పరిశ్రమకు చెందిన హోటళ్లతో సహా దాదాపు 50 మంది వాటాదారుల ప్రతినిధి బృందంతోలో పాల్గొంటున్నట్లు పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇందులో భాగంగానే ఇన్క్రెడిబుల్ ఇండియా స్టాల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూకేలో భారత హై కమీషనర్ విక్రమ్ దురై స్వామి, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హాతో కలిసి తెలంగాణా ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ పర్యాటక శాఖ స్టాల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా లండన్ టీ ఎక్స్పోంజ్ చైర్మన్ తో మంత్రి భేటీ అయ్యారు. తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు, హైదరాబాద్ లో టీ ఎక్స్పోంజ్ ఔట్లెట్, లండన్ ఐ తరహాలో ఐకానిక్ జాయింట్ వీల్ ఏర్పాటుపై చర్చించారు. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణామోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డా.వంశీ కృష్ణ, డా. రాజేష్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోయిన పాస్ పోర్ట్ దొరికితే ఇవ్వండి

మల్లాపూర్, నవంబర్ 05 (నినాదం న్యూస్): మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ గ్రామానికి చెందిన చిట్యాల నవీన్ 36 సం, ఆగస్టు 20 రోజున మెట్ పల్లి నుండి స్వగ్రామానికి వస్తుండగా మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయింది అందులో పాస్ పోర్ట్ (నం: S6479825) ఇతర విలువైన పత్రాలు ఉన్నాయని ఎవరికైనా దొరికినచో 9640834353 నంబర్‌కి తెలుపగలరని కోరారు. దొరికిన పాస్ పోర్ట్ ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

IN THE HON'BLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: KUSHAIGUDA, MALKAJGIRI
SOP.NO. 28 OF 2024
Between
1.Mrs. Anthonia, w/o. Late. G. Venkata Swamy, C/o. Shri. Michael Ross. Aged; 76 Occupation Housewife R/o. H.No. 37-93/19,beside Sadhana Kiran and General Store, Road. No.1, Madhura Nagar,Neredmet X Road,Secunderabad-500056
2.Mr..G.Varaprasad Rao, S/o. Late. G. Venkataswamy, Aged;52 Occupation: retd ex servicemen ,r/o. H.No.1-1-110/1/40/A, yashoda mma Colony, Road No.1, Ramdass Nagar, Near back Side of Yerra Lalitha Function Hall, Kapra, Ecil Post Hyderabad-500056.
Late. G. Prakash Kumar S/o. Late. G. Venkataswamy
Thru legal heirs 2 to 3
3. Mrs.. G. Shanti, w/o. Late. Shri G. Prakash Kumar, Aged; 48 occupation: House wife.
4. Mr.. John Reuban S/o. Late. Shri. G. Prakash Kumar, Aged; 19 yrs, Student
5. Miss. G.Mary Virgina D/o. Late. G.Prakash Kumar Aged; 16 (Being minor represented by her mother i.e. Petitioner No.2 Smt. Shanti.).
All 2 to 3 are R/o. H.No. 33-71/10/6, SV Officers Colony, Road-7, R.K.Puram Post, Secunderabad-500056.
6. G.Maheswar Babu,S/o. Late. G. Venkata swamy Aged; 48 Occupation: pvt employee C/o. Shri. Hanumanth Rao Anna,R/o. R/o. H.No. 37-93/74 Plot. No.142, Road. No.3 Second Floor, Madhura Nagar,Neredmet X Road,Secunderabad-500056
7. Miss.. Santhoshi Kumari, D/o. Late. G. Venkata Swamy.C/o. Shri. Michael Ross. Aged; 35, Occupation: Teacher R/o. H.No. 37-93/19,beside Sadhana Kiran and General Store, Road.No.1, MadhuraNagar,NeredmetX,Road ,Secunderabad-500056,
PETITIONER. No.1 to 7.
And
1. Mr. G.Vijay Kumar , S/o. Late. G. Venkata Swamy, Aged: 50 Occupation: Pastor.
Address; 1. Hosanna mandir/ Church, Parechur (Mandal & Post) Bapatla District, Andhra Pradesh: 523169.
Address II: C/o. Paster Shri Abhraham (incharge) Hosanna Ministries, Hosanna mandir, Amravathi Road, Gorantla, Sarada Colony, Guntur, Andhra Pradesh_ 522034.
2. The Branch State Bank of India, Stressed Assets recovery Branch-II, D-No.1-8-563/1, 1st Floor, Opp: Sandhya Theatre, Near, RTC X Road, Hyderabad-500020 India.
3. All concerned
Respondent No.1 to 3
PUBLICATION ORDER
The above said SOP No. 28 of 2024 is filed by the above PETITIONERS for Grant Succession Certificate stating all the petitioner are successors to the amount lying in the bank in the name of late to Late. G. Venkata Swamy . The ALL CONCERNED Defendants to take notice that date of hearing of the above SOP No. 28 of 2024 is fixed on 11-11-2024 at 10.30 a.m. The All concerned Defendants should present themselves in person or through their counsel on 11-11-2024 at 10.30 a.m failing which the matter will be decided Ex Partee
Sd/-
K.BADRI& ASSOCIATES
ADVOCATES, LEGAL ADVISORS & ARBITRATORS 103, 1st Floor, Plot. No.833, J.S.Plaza, Defence Colony, Sainikpuri, Secunderabad-500094, Telangana,
CELL:9908195090, 9908985858,
Email:advocate.badri@gmail.com

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
మెహిదీపట్నం బ్రాంచ్, 12-2-460/1/జి, జీవన్ కళ్యాణ్ నగర్, అంబా థియేటర్ దగ్గర, మెహిదీపట్నం, హైదరాబాద్-500028.
ఫోన్: 040-23421651, 23421652.
ఇ-మెయిల్: mehipp@bankofbaroda.com, వెబ్‌సైట్: www.bankofbaroda.com
సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన
దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును "ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా" ప్రాతిపదికన వేలము వేయబడును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం.	మొత్తం బకాయి	వాహనము వివరణ	రిజర్వు ధర	బయానా
1.	శ్రీ ఇంజమూరి సుభాష్ బాబు, చిరునామా: కేరాఫ్: ఇంజమూరి జాన్ లాజర్, 4-60/1, సుబ్బయ్య నాయుడు పేట, ఇరగవరం మం॥, కాకినేరు, వెస్ట్ గోదావరి, ఆంధ్రప్రదేశ్ -534320 మరియు 2-240, 2వ అంతస్తు, సమత కో-ఆపరేటివ్ సొసైటీ దగ్గర, అశ్విన్ కాలనీ, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500049. రుణ ఖాతా నెం. 29920600005080.	మొత్తం బకాయిలు: రూ. 25,01,482/- + 01.11.2024 నుండి వడ్డీ + ఇతర అనుషంగిక ఖర్చులు చార్జీలు. (రికవరీ ఏదైన ఉంటే అది తీసివేయగా)	Vehicle: MG Hector Reg. No. TS07KF4647 CH. NO. MZ7HD1P2A6H100311 E. No. 463445924223130 MFG/Model: Hector Smart 1334 DBM BS-VI Colour: Starry Black MFG Month/Year: Jan-23	రూ. 17,10,000/- (రూపాయలు పదిహేడు లక్షలు పది వేలు మాత్రమే) కనీస విడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే)	రూ. 1,71,000/- (రూపాయలు ఒక లక్ష డెబ్బై ఒక్క వేలు మాత్రమే)

ఖాతా పేరు: న్యూ ఇంటర్నేషనల్ అకౌంట్, ఖాతా నెం. 29920015181219, IFSC కోడ్ BARB0MEHDIP, బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, మెహిదీపట్నం బ్రాంచ్.
ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 27.11.2024, బుధవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 26.11.2024, మంగళవారము సా. 04.00 గం.లలోగా, జెత్పాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 25.11.2024, సోమవారం ఉ. 10.30 గం.ల నుండి సా. 04.00 గం.లలోగా (బ్లైజ్ సెక్యూరిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, 2-460/1/జి, జీవన్ కళ్యాణ్ నగర్, అంబా థియేటర్ దగ్గర, మెహిదీపట్నం, హైదరాబాద్-500028 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి ఫోన్ నెం. +91 9989894455 వారిని సంప్రదించవలెను.
ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:
1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించుటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ జెత్పాహిక బిడ్డర్లు వాహనమునుపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).
తేది: 05.11.2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

GRADIENTE INFOTAINMENT LIMITED
CIN: L66120TG1992PLC014317
నమోదిత కార్యాలయం: నెం.306, 3వ అంతస్తు, మే ఫ్లెయిర్ గార్డెన్స్, బంజారాహిల్స్, రోడ్ నెం.12, హైదరాబాద్- 500034, తెలంగాణ, టెలీ: 040 35167745, ఇ-మెయిల్: gradienteinfoltd@gmail.com
వెబ్‌సైట్: www.gradientinfotainment.com
అసాధారణ సర్వసభ్య సమావేశ నోటీస్
గ్రేడియెంట్ ఇన్‌ఫోటెయిన్‌మెంట్ లిమిటెడ్ వారి సభ్యుల యొక్క ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు 02వ అసాధారణ సర్వసభ్య సమావేశం, అసాధారణ సర్వసభ్య సమావేశం నోటీస్‌లో పేర్కొన్న విధంగా వ్యాపార లావాదేవీల నిమిత్తం కంపెనీ నమోదిత కార్యాలయం: నెం.306, 3వ అంతస్తు, మే ఫ్లెయిర్ గార్డెన్స్, బంజారాహిల్స్, రోడ్ నెం.12, హైదరాబాద్- 500034 వద్ద 27 నవంబర్, 2024న బుధవారము మ. 12.00 గం.లకు నిర్వహించబడుతుందని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
వాటాదారులకు NSDL ఇ-ఓటింగ్ విధానముల ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయము ఏర్పాటు చేయబడును. రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి 24 నవంబర్, 2024న ఉదయం 9:00 గంటలకు ప్రారంభమవుతుంది మరియు 26 నవంబర్, 2024న సాయంత్రం 5:00 గంటలకు ముగుస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ ఆ తర్వాత ఓటింగ్ కొరకు NSDL ద్వారా నిలిపివేయబడును. రికార్డ్ తేదీ (కట్-ఆఫ్ తేదీ) అనగా నవంబర్ 20, 2024 నాటికి సభ్యులు / లబ్ధిదారుల యజమానుల యొక్క రిజిస్ట్రార్‌లో వారి పేర్లు కలిగి ఉన్న సభ్యులు ఎలక్ట్రానిక్ పద్ధతిలో వారి ఓటు వేయవచ్చును. వాటాదారుల యొక్క ఓటింగ్ హక్కు కట్-ఆఫ్ తేదీ అయిన 20 నవంబర్, 2024 నాటికి కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారి వాటాకు సమాంతరముగా ఉండును.
SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62 తేది: 13 మే, 2022 ప్రకారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("SEBI")చే జారీ చేయబడిన MCA సర్క్యులర్లు మరియు సర్క్యులర్లు అనుసరించి అసాధారణ సర్వసభ్య సమావేశం ("EGM") యొక్క నోటీసు కంపెనీ/డిపాజిటరీస్ వద్ద నమోదైన ఇ-మెయిల్ చిరునామాలు కలిగిన సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా మాత్రమే పంపబడినవి.
కంపెనీ వద్ద వారి ఇ-మెయిల్ చిరునామాలను అప్‌డేట్ చేసుకోని వారు మరియు భౌతిక రూపములో వాటాలు కలిగి ఉన్న సభ్యులు అవసరమైన డాక్యుమెంట్లతో పాటు shareholders@gradientinfotainment.com వద్ద కంపెనీకి లేదా support@purvashare.com వద్ద RTA, M/s Purva Sharegistry (India) Pvt Ltdకు వాత్రపూర్వకముగా వారి ఇ-మెయిల్ చిరునామాలను అప్‌డేట్ చేసుకోవల్సిందిగా కోరబడుతున్నారు. డిమెటీరియలైజ్డ్ రూపములో వాటాలు కలిగి ఉన్న సభ్యులు సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద వారి ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టర్/అప్‌డేట్ చేసుకోవల్సిందిగా కోరబడుతున్నారు.
EGM నోటీస్ కంపెనీ వెబ్‌సైట్ www.gradientinfotainment.com పై లభ్యమగును. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ('NSDL') యొక్క వెబ్‌సైట్ www.evoting.nsdl.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ అనగా CSE లిమిటెడ్ www.cse-india.com పై కూడా లభ్యమగునని సభ్యులు గమనించగలరు.
నోటీస్‌తో పాటు పంపిన ఇ-ఓటింగ్ సూచనలను చదువుకోవల్సిందిగా సభ్యులు కోరబడుతున్నారు మరియు ఏదేని విచారణలు ఉంటే తరుచుగా అడిగే ప్రశ్నలు ("FAQs")ను రిఫర్ చేయవల్సిందిగా లేదా evoting@nsdl.comకు ఇ-మెయిల్ పంపవల్సిందిగా లేదా టోల్ ఫ్రీ నెం. 022 - 4886 7000 కు కాల్ చేయవల్సిందిగా కోరబడుతున్నారు.
గ్రేడియెంట్ ఇన్‌ఫోటెయిన్‌మెంట్ లిమిటెడ్ తరపున
సం/-
ప్రదేశం: హైదరాబాద్ విమల్ రాజ్‌మాథూర్
తేది: 05-11-2024 మేనేజింగ్ డైరెక్టర్

బిల్లుల చెల్లింపు

ఇప్పట్లో లేనట్లే!

- మరి కొంతకాలం ఎదురుచూపులే
- మాజీ సర్పంచుల ఆందోళనపై మంత్రుల వ్యాఖ్యలతో తేట తెల్లం
- రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 05(నినాదం): రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లుల చెల్లింపు ఇప్పట్లో లేనట్లేనని తేలిపోయింది. మరి కొంతకాలం వేచి చూడాల్సిందేనని మంత్రుల మాటలను బట్టి వెల్లడయింది. తమకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఈ నెల 4న సర్పంచుల సంఘం జేఏసీ ఆందోళన నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందిస్తూ గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల బిల్లులను గత ప్రభుత్వం పెండింగులో పెట్టగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రూ.580 కోట్లను విడుదల చేసిందని వెల్లడించారు. జరిగిన పనులపై విదా రణ జరిపి బిల్లులు చెల్లిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు మార్చి నెల వరకు బిల్లులు చెల్లిస్తామని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాగా మాజీ సర్పంచులు మాత్రం తమ సమస్య తీరేది ఎప్పుడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులు చేసి అప్పుల పాలైన తమను అప్పటి, ఇప్పటి ప్రభుత్వాలు వదిలేశాయని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీల్లో నెలసరి సాధారణ ఖర్చులతో పాటు పల్లె ప్రగతి కింద చేసిన వివిధ అభివృద్ధి పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్కో పంచాయతీలో రూ.3లక్షల నుంచి రూ. 50 లక్షల పైగా బిల్లులు పేరుకుపోయాయని సర్పంచుల సంఘం జేఏసీ నాయకులు చెబుతున్నారు. గత ప్రభుత్వం వందలకోట్ల బిల్లులు చెల్లించడంలో జాప్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నైనా తమ సమస్య తీరుతుందని భావించిన మాజీ సర్పంచులకు ఆశాభంగమే ఎదురవుతోంది. అభివృద్ధి పనుల కోసం చేసిన అప్పులు గుదిబండగా మారి దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతుందని పలువురు మాజీ సర్పంచులు తెలిపారు. అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నామనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేతల మాటల యుద్ధం... మాజీ సర్పంచుల ఆందోళన నేపథ్యంలో పెండింగ్ బిల్లుల వ్యవహారంపై రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం చర్చనీయాంశమయింది. మాజీ సర్పంచులపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం పంచాయతీలకు పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని వ్యాఖ్యానించారు. మాజీ సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడేదాకా ప్రభుత్వం స్పందించదా? అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ సర్పంచుల అంశాన్ని భారాస రాజకీయ ఎజెండాగా మార్చుకొని ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర చేస్తోందని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. మాది సర్పంచులు బీఆర్ఎస్ ట్రాప్‌లో పడవద్దన్నారు. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యపై బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో సర్పంచుల మెడపై కత్తి పెట్టి పనులు చేయించారని, మానసిక ఆందోళనకు గురి చేశారని ఆరోపించారు. పదిమంది దాకా సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. ఇదిలా ఉంటే సర్పంచులు అప్పుల పాలవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభు త్వాలు కారణ మేనని కేంద్రమంత్రి సంజయ్ విమర్శించారు. చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నిం చారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆందోళన చేస్తే ఆగదొక్క టమేంటని ప్రశ్నించారు. నేతల మధ్య మాటల యుద్ధం ఎలా ఉన్నా.. బిల్లుల కోసం మాజీ సర్పంచులకు మరికొంత కాలం ఎదురు చూపులు తప్పని తేలిపోయింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
మెహిదీపట్నం బ్రాంచ్
12-2-460/1/జి, జీవన్ కళ్యాణ్ నగర్, అంబా థియేటర్ దగ్గర, మెహిదీపట్నం, హైదరాబాద్-500028.
ఫోన్: 040-23421651, 23421652, ఇ-మెయిల్: mehdip@bankofbaroda.com
రుణగ్రహీతకు నోటీసు
(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (2) క్రింద)
దిగువవారికి:
1. శ్రీ మల్లెల ఆదినారాయణ, తండ్రి: మల్లెల సర్పింహా బాబయ్య, నెం. 3-37, ఇంజాపూర్, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-501510.
విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై "చట్టము"గా పిలువబడుతుంది)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
ఖాతా యొక్క పేరు: శ్రీ మల్లెల ఆదినారాయణ
సర్/మేడమ్,
మా మెహిదీపట్నం బ్రాంచ్ వద్ద మీరు పొందిన రుణ సదుపాయముల గురించి.
1. మంజూరు నిబంధనలు మరియు వివిధ రుణ సదుపాయాల మంజూరును తెలియజేస్తూ మా లెటర్ నెం. ADV/Retail-00001513983-LMS, తేది: 27.09.2022ను మేము రిఫర్ చేస్తున్నాము. పై మంజూరు దృష్ట్యా దిగువ తెలిపిన విధంగా సెక్యూరిటీ ఏర్పాటు చేసిన తరువాత మీరు రుణ సదుపాయాలను పొందినారు మరియు వినియోగించడం ప్రారంభించినారు. వివిధ రుణ/క్రెడిట్ సదుపాయ రుణఖాతాలలో ప్రస్తుత బకాయి మొత్తం మరియు సదరు రుణము కొరకు కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్టులు దిగువ విధంగా ఉన్నవి.

సదుపాయ రకం మరియు స్వభావము	పరిమితి	వడ్డీ రేటు	09.10.2024 నాటికి బకాయి మొత్తం (08.10.2024 వరకు వడ్డీతో కలుపుకొని)
గృహ రుణము	రూ. 17,12,000/-	9.20%	రూ. 17,44,387/-

భద్రతా ఒప్పందం క్రింద గల సెక్యూరిటీల సంక్షిప్త వివరణ: టైటిల్ డీడ్ ద్వారా సమాన తనఖా పెట్టబడిన ఆస్తి వివరములు: తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ఘట్‌కేసర్ మం॥, పోచారం గ్రా॥ వద్ద సర్వే నెం. 35లోని "సద్భావన టౌన్‌షిప్" పేరు గల టౌన్‌షిప్ నందు టవర్ నెం. సి02లో 4వ అంతస్తులో 761 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా కలిగిన 2 బిహెచ్‌కె ఫ్లాట్ నెం. 407 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్, తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 408.
(2) మీరు 10.07.2024 మరియు ఆ తరువాత చెల్లించవలసిన టర్మ్ రుణము వాయిదాలు చెల్లించడములో విఫలమయినారు.
(3) మీరు విఫలమైన కారణముగా మీ రుణ ఖాతా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలు మరియు మార్గదర్శకాల ప్రకారం 08.10.2024న నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్లు చేసినప్పటికీ గడువు మీరిన రుణములు మరియు దానిపై వడ్డీతో కలుపుకొని చెల్లించుటలో మీరు విఫలమైనారు.
(4) పై పేరా 1లో తెలిపిన వివిధ సెక్యూరిటీల ద్వారా తగువిధముగా సెక్యూర్ చేయబడిన రుణ సదుపాయాలకు సంబంధించి మీ రుణ భాధ్యతలను తీర్చుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పై పేరా 1లో తెలిపిన విధముగా బ్యాంక్‌కు రావలిసిన బకాయి మొత్తం రూ. 17,44,387/- (రూపాయలు పదిహేడు లక్షల నలభై నాలుగు వేల మూడు వందల ఎనభై ఏడు మాత్రమే) + 09.10.2024 నుండి వడ్డీ + ఇతర ఛార్జీలు ఏదైన ఉంటే రికవరీ క్రింద తీసివేయబడును, మీ రుణ బాధ్యతలను విడిపించుకోవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ మేము మీకు ఈ నోటీసు జారీ చేయడమైనది. తదుపరిగా మేము ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా చెల్లింపు తేది వరకు అయ్యే వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను మేము వినియోగించుకొనగలమని గమనించగలరు.
(5) పూర్తి చెల్లింపు వరకు ఒక్కొక్క రుణ సదుపాయం కొరకు పై పేరా 1లో తెలిపిన రేట్ల వంతున వడ్డీ లెక్కించబడునని గమనించగలరు.
(6) సదరు చట్టములోని సబ్ సెక్షన్ 13 ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) రూపములో పై పేరా 1లో రిఫర్ చెసిన సెక్యూర్డ్ ఆస్తులలో ఏదేనిని బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు. సదరు చట్టములోని సెక్షన్ 13(13)లో తెలిపిన పై నిబంధనలను అనుసరించుటలో విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుందని మేము తెలియజేస్తున్నాము.
(7) మేము తదుపరిగా మీకు తెలియజేయునదీ ఏమనగా సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారం బహిరంగ వేలం/కొటేషన్లు/టెండరు కోరుట/ప్రైవేట్ ఒప్పందం కొరకు ప్రకటన ప్రచురణ తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే చెల్లించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును. పైన తెలిపిన విధముగా నోటీసు ప్రచురణ తరువాత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కు మీకు లభించదని గమనించగలరు.
(8) ఈ డిమాండ్ నోటీసు నిస్పక్షపాతముగా జారీ చేయడమైనది మరియు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడం, మీ నుండి మాకు రావాల్సిన రుణ బకాయిలు వసూలు కొరకు మాకు ఉన్న ఇతర హక్కులు లేదా నివారణలకు భంగం కలిగించదు మరియు వాటిని వదులుకున్నట్లుగా భావించరాదు

కుదిపేస్తున్న ధరల దాడి.. ద్రవ్యోల్బణం !

సంపాదకీయం

దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులను నివారించడంలో పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. రూపాయి మారకం విలువ నానాటికి దిగజారుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం 84 రూపాయలు దాటింది. ధరలు స్వారీ చేస్తున్నాయి. ప్రధానంగా బియ్యం,ఉప్పు,పప్పుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా అజమాయిషీ చేయడంలేదు. ధరలను కంట్రోల్ చేయడం తమ పని కాదన్న రీతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ధరలను అదుపు చేసే యంత్రాంగం లేకుండా పోయింది. పాలకులకు ఇది పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మోడీ పాలనలో గత పదేళ్లుగా అన్నిరకాల వస్తువుల ధరలు, మందుల ధరలు దాడి చేస్తున్నా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ గురించి సమీక్షించకుండా నిరంకుశం గా వ్యవహరిస్తున్నారు. దీనికితోడు నిత్యావసర ధరలతో పాటు, నిత్యం వాడే మందుల ధరలు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ఇవన్నీ వాటంతట అవే పెరుగుతున్నాయని అనుకోవడానికి లేదు. అయినా నియంత్రించే వ్యవస్థ లేకుండా పోయింది. వ్యాపారులపై అజమాయిషీ లేకపోవడంతో ధరలతో దాడి చేస్తున్నారు. పేదవాడు మరింత పేదవాడుగా, ధనవంతులు మరింత ధనవంతులగా మారుతున్నారు. పేదరిక నిర్మూలన గురించి మాట్లాడుతున్న మోడీ సర్కార్ ఈ పరిస్థితులను సమీక్షించడం లేదు. ఎక్కడ పేదరికం పోయిందో చెప్పడం లేదు. పేదరికం పోతే పేదలకు ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు చేస్తున్నారో చెప్పడం లేదు. వ్యవసాయోత్పత్తులను పెంచి, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం ద్వారా దేశంలోని పేదలకు అన్నం పెట్టాలన్న ప్రణాళికలకు అడుగులు పడడం లేదు. సహజంగానే వ్యవసాయిక దేశమైన భారత్‌లో ఉన్న నేలలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. సహజవనరులు కూడా ఉన్నాయి. పరిమితంగా ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం వంటి విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాటించట్లేదు. పథకాల పేరుతో పంచడం తప్ప, ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించడం లేదు.

నీటి వనరులను సద్వినయోగం చేసే దిశగా సాగడం లేదు.

వ్యవసాయోత్పత్తులు పెరుగుతున్నా వాటిని ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. అలాగే వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించి..వేదేశీ మారక ద్రవ్యం సంపాదించేలా ప్రణాళికలు లేకుండా పోయాయి. వ్యవసాయ అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి కుంటుపడటమే ధరలు నానాటికీ పెరగడానికి కారణంగా చూడాలి. ఇబ్బడిముబ్బడిగా ఉచిత పథకాలు, డబ్బుల పందేరంతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అన్నింటికీ ప్రభుత్వాలపై ఆధారపడేలా చేస్తున్నారు. పేదరికానికి మూలం ప్రభుత్వ విధానాలే అన్నది గుర్తించడం లేదు. ప్రజలను దేశ ఉత్పత్తిలో భాగస్వాములుగా చేయడం అన్నది పక్కన పెట్టేశారు. ప్రజలను చైతన్యవంతులుగా, విజ్ఞానవంతులుగా, ఆలోచనా పరులుగా, అవగాహనాపరులుగా చేస్తే తమకు ముప్పు అన్న ఆలోచనలో రాజకీయ పార్టీల నేతలు, పాలకులు ఉన్నారు. భారతదేశంలో ఆర్థిక, సామాజిక, రంగాల అభివృద్ధి జరుగుతుందని అనుకుంటున్నా అది ఎంతన్నది ...మన ఆర్థికాభివృద్ధిని లెక్కలేసుకుంటే కొంతేనని తేలుతుంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ నానాటికీ దిగజారి చివరకు ఎటుదారితీస్తుందోఅన్న భయం కలుగుతోంది. దారిద్య సూచికలో భారతదేశం 107వ స్థానానికి పడిపోయింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశ స్థితిని దారిద్యం వైపు, దివాళాకోరుతనం వైపు చూడడానికి ఒక అవకాశం కలిగింది. ఈ విధంగా భారతదేశం దిగజారిపోవడానికి కారణం పాలకవర్గం తీసుకుంటున్న తిరోగమన చర్యలే అని చెప్పక తప్పదు. కార్పొరేట్ శక్తులు, బ్యాంకులకు డబ్బులు ఎగవేసిన వాళ్ళు, అవినీతి అధికారులు, దోపిడీని కొనసాగిస్తున్న రాజకీయ నాయకులే అత్యధికం. భారతదేశం ఎందుకు ఆర్థికంగా సంక్షోభంలో వుందని పరిశీలిస్తే పాలకుల తిరోగమన విధానాలు కారణంగా చెప్పుకోవాలి. వ్యవసాయ పశుగుణాభివృద్ధి ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాలను ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు ఊతంగా ఉండే వ్యవసాయ రంగాన్ని,పాడి పరిశ్రమను శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయడం లేదు. రైతులను, రైతు కూలీలను నిరంతరం సంక్షోభంలో ముంచుతున్నారు. దేశంలో వ్యవసాయ భూమి విస్తరించట్లేదు. పేద ప్రజలకు భూములు ఇవ్వడంలేదు. పాలకవర్గాలు వీటన్నింటినీ విస్మరించడం వల్లే ఈ రోజున పేదరికం పెరిగిపోతోంది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే వివిధ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి. వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తి సాధించడం, ఆహార వస్తువుల ధరలస్థిరీకరణ సాధించడం, పేద ప్రజలకు ఆహార భద్రత కలిగించడం, వ్యవసాయదారులు, వినియోగదారుల ప్రయోజనాల మధ్య సమతూకం సాధించడం వంటివి ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా సంస్కరణలు వృద్ధిరేటును పెంచినప్పటికి నిరుద్యోగ నిర్మూలనకు పెద్దగా తోడ్పడలేదు. ముఖ్యంగా సంఘటిత రంగంలో ఉపాధి తగ్గిపోతున్నది. రెగ్యులర్ ఎంప్లాయీస్ తగ్గుతూ క్యాజువల్ లేబర్ పెరుగుతున్నారు. క్యాజువల్ లేబర్‌ను, ప్రభుత్వ ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చకపోవడం వలన వారు అభద్రతలో వున్నారు.సమగ్రాభివృద్ధి చెందాలి అంటే పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే సాధ్యమని గుర్తించి ముందుకు సాగాలి. వ్యవసాయఅభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విప్లవాత్మక చర్యలకు పూను కోవాలి. అలాగే పాడి రంగాన్ని, కోళ్ల పరిశ్రమల అభివృద్ధి తదితర రంగాలను ప్రోత్సహించాల్సి ఉంది. దేశంలో ఉత్పత్తి రంగాల్లో మాంద్యం పెరిగింది.పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా పడకేసింది. పెట్టుబడులు లేవు, పరిశ్రమలు లేవు, ఉపాధి కల్పన లేదు. మరోవైపు పెద్దఎత్తున ఉద్యోగాలు పోయాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేసిన పాపాన పోలేదు. విద్యాధికులైన యువతకు సంపాదనా మార్గాలను పూర్తిగా మూసేశారు. మరీ ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాల ఆర్థికస్థితిని చావుదెబ్బ తీశారు. వాళ్ల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగితే తప్ప మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోలేం.

మోడీ పదేళ్ల పాలనలో ఆర్థికాభివృద్ధి డొల్ల

ఏడుశాతం అభివృద్ధి పేరుతో గొప్పలు
90శాతం మందికి దక్కని ఆర్థికప్రయోజనాలు
ప్రభుత్వ గణాంకాలకు అందనంతగా ధరల పెరుగుదల

న్యూఢిల్లీ, నినాదం:

ఆర్థికాభివృద్ధిలో భారతదేశం ఏడు శాతం వృద్ధితో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటున్నా ..90 శాతం మంది ప్రజలకు దీని ప్రయోజనాలు అందడం లేదన్నది కఠోర వాస్తవం. ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన ధరల పెరుగుదల ప్రభుత్వ గణాంకాలకు అందనంతగా ఉందన్నది మరో వాస్తవం. భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని వివిధ ప్రభుత్వ శాఖలు ఇటీవల విడుదల చేసిన వివిధ గణాంకాలు విదితం జేస్తున్నాయి. రూపాయి విలువ క్షీణించడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, విపరీతమైన విదేశీ రుణాలు, విదేశీ వాణిజ్యలోటు వంటివి మన ఆర్థిక వ్యవస్థ దుస్థితిని వెల్లడిరచడమే కాదు.. క్షీణతను సూచిస్తున్నాయి. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి అత్యధికంగా నష్టపోయింది. డాలర్ విలువ రూ.84.07 పైసలు. ఆ మారకపు విలువను కొనసాగించేందుకు రిజర్వ్ బ్యాంక్ తన నిల్వల నుంచి పెద్ద మొత్తంలో డాలర్లను విడుదల చేస్తోంది. ఇది విదేశీ మారక నిల్వలను కూడా తగ్గిస్తుంది. మోడీ ప్రభుత్వం 2014 మేలో అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్ మారకం విలువ రూ.59.44 పైసలు కాగా పదేళ్లలో దాదాపు రూ.25 పడిపోయి రూ.84కి దిగజారింది. విదేశీ వాణిజ్య లోటు కూడా పెరుగుతోంది. ఆగస్టులో వాణిజ్య లోటు 2,970 డాలర్లకు పెరిగింది. గతేడాది ఆగస్టులో ఇది 2,421 కోట్లు. భారతదేశ ఎగుమతులు చాలా బలహీన స్థితిలో ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజల కొనుగోలు శక్తిని కూడా తగ్గిస్తుంది. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వంపై విదేశీ పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారు. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి ఉపసంహరించు కుంటున్నారు. విదేశీ మదుపరులు ఈ నెలలో ఇప్పటివరకు రూ.85,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో, భారతీయ కంపెనీల ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారులు దూరమవుతున్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు చైనా ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించడం భారత మార్కెట్‌ను కూడా తాకింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం కారణంగా 2008లో భారతీయ స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించబడ్డాయి. అప్పట్లో అది పెద్ద ప్రభావం చూపింది. రూపాయి విలువ క్షీణతకు అది కూడా కారణమైంది. సెప్టెంబర్‌లో వస్తు, సేవల పన్ను వసూళ్లే ఇందుకు నిదర్శనం. 40 నెలల్లో అత్యల్ప వృద్ధి రేటు (') 6.5 శాతం నమోదైంది. ప్రస్తుత ద్రవ్యోల్బణం రేటుతో పోలిస్తే సెప్టెంబర్‌లో జిఎస్‌టి ఆదాయం పెద్దగా పెరగలేదు. బొగ్గు, విద్యుత్, ముడి చమురు ప్రాసెసింగ్, మైనింగ్ వంటి ఎనిమిది కీలక రంగాల్లో ఉత్పత్తిపై ఆధారపడిన పారిశ్రామికోత్పత్తి సూచీ ఆగస్టులో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది.

గత ఏడాదితో పోలిస్తే

సెప్టెంబర్‌లో కార్ల విక్రయాలు 19 శాతం తగ్గాయి. సేవల రంగ సూచీ కూడా 10 నెలల కనిష్టానికి చేరింది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో గృహ రుణాల పంపిణీ తొమ్మిది శాతం పడిపోయింది. బలమైన మరియు చలనశీలమైన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ఇటువంటి అంశాలు క్షీణిస్తున్నాయి. పేలవమైన ఆర్థిక విధానాల ఫలితంగా మధ్య తరగతి, దిగువ తరగతులవారి ఆదాయం తగ్గింది. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కొనుగోలు శక్తి లేకపోవడం. కొనుగోలు శక్తి కోవిడ్ పూర్వ స్థాయికి చేరుకోలేదని చాలా సూచికలు చూపిస్తున్నాయి. కొనుగోలు శక్తిని పెంచుకోవాలంటే దిగువన ఉన్న 50 శాతం మంది చేతిలో ఎక్కువ డబ్బు రావాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఇతర సంక్షేమ పథకాల కేటాయింపులు పెంచడం లేదు. దానికి బదులుగా, కార్పొరేట్ లకు పన్ను మినహాయింపులతో సహా భారీ సబ్సిడీలు ఇస్తోంది. మాంద్యం నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పెరుగుతున్న నిరుద్యోగం, వేతన పెరుగుదల లేకపోవడం ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింపజేసింది. ఏడు శాతం వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ స్తబ్దుగా ఉందనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. .

25నుంచి పార్లమెంట్ సమావేశాలు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

న్యూఢిల్లీ, నినాదం: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వివరాలు వెల్లడిరచారు. ఈ సెషన్‌లో భాగంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. సంవిధాన్ సదన్ (పార్లమెంట్ పాత భవనం) సెంట్రల్ హాల్ ఇందుకు వేదికకానుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, రaార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ తర్వాతే ఈ సెషన్ ప్రారంభంకానుంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. గత సెషన్‌లోనే కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది.

కూలిపోతున్న మిగ్.29 ఫైటర్‌జెట్ వీడియో వైరల్

న్యూఢిల్లీ, నినాదం:

భారత వాయుసేనకు చెందిన మిగ్-29 ఫైటర్‌జెట్ సోమవారం ఆగ్రా సమీపంలో కూలిపోయిన విషయం తెలిసిందే. సాధారణ శిక్షణలో భాగంగా పంజాబ్‌లోని అదంపూర్ నుంచి యూపీలోని ఆగ్రాకు ప్రయాణిస్తున్న ఈ యుద్ధవిమానం సాంకేతిక సమస్య కారణంగా కూలిపోయింది. పారాచూట్ సాయంతో పైలట్ సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఫైటర్ జెట్ కూలిన వెంటనే భారీగా మంటలు చెలరేగాయి. ఘటనపై విచారణకు ఆదేశించినట్టు అధికారులు వెల్లడిరచారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగలేదు. అయితే, యుద్ధ విమానం కూలిపోతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ విమానం భూమిని చేరడానికి ముందు వేగంగా కిందకు పడిపోతున్నట్లు వీడియోలో కనిపించింది. అంతేకాదు.. పారాచూట్ సాయంతో పైలట్ బయటకు రావడం కూడా కనిపిస్తోంది.

చలి వణికిస్తోంది

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

వానాకాలం ముగిసిన వెంటనే అటవీ గ్రామాలను చలి వణికిస్తోంది. నిన్న మొన్నటి వరకు కురిసిన భారీ వర్షాలకు చలి తీవ్రత మరింత పెరిగింది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పుల వల్ల రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతుండటంతో చలి తీవ్రత పెరుగుతోంది. పగలు మాత్రం ఉష్ణోగ్రతలు పెరిగి ఎండలు భగభగ మండుతున్నా.. సాయంత్రం వరకు చలి మొదలవుతోంది. తెల్లవారు జాము నుంచే గ్రామాలను పొగమంచు కమ్మేస్తోంది. చల్లని ఈదురు గాలులు వీస్తుండటంతో అటవీగ్రామాల ప్రజలు సూర్యోదయం వరకు ఇంటి నుంచి బయటకు రాలేకపోతున్నారు. నవంబర్ మొదటి వారంలోనే ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరుగడంతో ముందు ముందు మరింత చలి పెరిగే అవకాశం లేకపోలేదు. రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రతకు పిల్లలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

రైతులు, కూలీల ఇబ్బందులు..!

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అటవీ గ్రామాల్లో వరి, పత్తి పంటలను అటవీ జంతువుల నుంచి కాపాడుకునేందుకు రాత్రి వేళల్లో కాపలా కాస్తున్న రైతులు, కూలీలు చలికి ఇబ్బందులు పడుతున్నారు. పంట చేల వద్ద కాపలా కాస్తున్న రైతులు. కూలీలు రాత్రంతా చలికి వణికిపోతున్నారు. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది. దాంతో అటవీ గ్రామాల ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు.

సీజన్ వ్యాధులు ప్రబలే కాలం..!

చలికాలంలో పెరుగుతున్న చలి తీవ్రతకు వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. తెల్లవారు జామున గ్రామాలను మంచు దుప్పటి కమ్మేయడంతో పాటు క్రమ క్రమంగా రాత్రి వేళల్లో చల్లటి గాలులు వీస్తుండడంతో వణికి పోతున్నారు. వాతావరణంలో మార్పుల వల్ల చిన్న పిల్లలతో పాటు, వృద్ధులలో వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని చెబుతున్నారు. కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తూ ఆహార అలవాట్లలో మార్పులు చేసుకుంటే చలి కాలంలో కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య సలహాలు, సూచనలు తీసుకుంటే వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు.

అటవీ గ్రామాల్లో చలిమంటలు..!

అటవీ గ్రామాల్లో చలి తీవ్రతను తట్టుకునేందుకు గిరిజనులు చలిమంటలు వేసుకుంటున్నారు. తెల్లవారు జామున, సాయంత్రం పూట పెద్దపెద్ద మొట్లను అంటించి చలి కాగుతుంటారు. అయితే ఈ చలిమంటలు వేసుకోవడం ద్వారా అనేక ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. చలి మంట వద్ద ఎక్కువ సేపు కూర్చుంటే ఒక్కోసారి కళ్లు గిర్రున తిరిగి కింద పడిపోతారు. చాలా మంది లోబిపికి గురవుతారు. చలిమంటల దగ్గర దుప్పట్లు కప్పుకుని ఉంటారు. దీంతో ఏర్పడకుండానే మంటలకు దుప్పట్లు అంటుకున్న సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో చలిమంటలు వేసుకునే చోట జాగ్రత్తలు పాటించాలి.

అస్తమా పేషేంట్లకు కష్టకాలమే..!

చలికాలం వచ్చిందటే చాలు అస్తమా పేషెంట్లకు కష్టాలు మొదలైనట్లే..ఊపిరితిత్తుల్లో శ్వాసకోశ నాళాలు కుచించుకుపోయి గాలి సరిగ్గా అందదు. దీంతో శ్వాస తీసుకోవడం, వదలడం ఇబ్బందికరంగా ఉంటుంది. ఆయాసం, దగ్గు అధికంగా వస్తుంది, పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు కాలుష్యంలో ఉండే పుప్పొడి రేణువుల వల్ల వ్యాధి వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

ఆస్తమాలో కన్పించే లక్షణాలు..!

ఆస్తమా అధికశాతం వంశపారంపర్యంగా సంక్రమిస్తుంది. ఛాతి పట్టేసినట్లు ఉండటం, ఆయాసం, దగ్గు శ్వాస సక్రమంగా తీసుకోక పోవడం ఈ వ్యాధి లక్షణాలు. కాలుష్యం వల్ల కూడా అస్తమా సంక్రమించే అవకాశం ఉంది. చిన్నపెద్ద తేడా లేకుండా ఎవరికైనా వస్తుంది. ఈ వ్యాధితో పెద్దగా ఇబ్బంది లేకపోయినా చలికాలం ముగిసే వరకు ఇబ్బందులు తప్పవు.

చలికాలంలో జాగ్రత్తలు తప్పని సరి..!

★ చలికాలంలో ఎండ వచ్చే వరకు చిన్న పిల్లలు, వృద్ధులు, ఆస్తమా వ్యాధిగ్రస్తులు బయటకి రాకూడదు.
★ ఉన్ని దుస్తులతో పాటు శరీరానికి వెచ్చదనాన్ని ఇచ్చే బట్టలు వేసుకోవాలి.
★ తలకు మఫ్‌లర్, మంకీక్యాప్ ధరించాలి.
★ మంచు కురిసే వేళలో బయట తిరగరాదు.
★ ఇండ్లలో సాధ్యమైనంతవరకు ఏసీలను వాడరాదు. ఫ్యాన్ గాలి తగ్గించుకోవాలి.
★ సాయంత్రం, రాత్రి వేళల్లో బైక్ వాహనాలను నడపక పోవడం మంచిది. వాహనదారులు రాత్రివేళల్లో తమ వాహనాన్ని ఇంట్లోనే పార్కింగ్ చేసుకోవాలి. పెట్రోల్ ఆఫ్ చేయాలి.

రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..!

చలికాలంలో రోగులు ప్రత్యేకంగా జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యం సహకరిస్తుంది. ముఖంగా ఈ కాలంలో పొగ తాగకూడదు, పొగతాగే వారి పక్కన ఉండకూడదు. చలి గాలుల్లో ప్రయాణించాల్సి వస్తే ఉన్ని దుస్తులు వేసుకుని మంకీ క్యాప్ ధరించాలి. దుమ్ము ధూళి వచ్చే ప్రాంతాలలో తిరగకూడదు. తల స్నానం చేయవద్దు. జలుబు, దగ్గు వచ్చిన వెంటనే వైద్యుల సూచన మేరకే మందులు తీసుకోవాలి. ఇన్‌హిల్లర్స్‌ను దగ్గర ఉంచుకోవాలి. ఆస్తమాను కొలిచే సాధనం స్పీరోమీటర్ తో ప్రతి ఆరు నెలలకు ఒకసారి పరీక్ష చేయించుకుంటే మంచిది.

జాగ్రత్తలు పాటిస్తే కొంత ఉపశమనం..!

- డాక్టర్ పొరిక శ్రీకాంత్ నాయక్ ఎంఎస్ జనరల్ సర్జన్ జయశంకర్ భూపాలపల్లి

చలికాలంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తేనే ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆస్తమా వ్యాధితో బాధపడుతున్నవారు చిన్నపిల్లలు, వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ కాలంలో జలుబు, దగ్గు శ్వాసకోశ వ్యాధులు అధికంగా రావడానికి అవకాశం ఉంది. ఖచ్చితంగా వైద్యుని సలహాలు పాటించాలి. ఏసీలు, ఫ్యాన్ల వాడకం చల్లని పానీయాలు తగ్గించాలి. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేస్తే ప్రాణాలకే ముప్పు ఉంటుంది.

ఐదేళ్ల విధ్వంసం నుంచి గట్టెక్కే ప్రయత్నం

- విదేశీ పెట్టుడులు..పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యం
- ఒక్కో మెట్టు ఎక్కేలా ముందుకు సాగుతున్న బాబు
- ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :
విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ..ఒక ఎత్తయితే, గత ఐదేళ్ల జగన్ పాలనలో నష్టపోయింది కూడా అంతకు మించి అన్నట్లుగా ఉంది. ఒక్కో వ్యవస్థను పట్టాలకు ఎక్కించే ప్రయత్నాల్లో కూటమి ప్రభుత్వం ఉంది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టింది. సున్నాతో పరిపాలన ప్రారంభించి కూడా సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో భాగస్వామ్య సదస్సుల్లో లక్షల కోట్ల విలువైన ఒప్పందాలతో ఐదేళ్ల క్రితంవరకు ఆంధ్రప్రదేశ్ ఒక వెలుగు వెలిగింది. పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్రం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దేశంలో మూడో స్థానంలో ఉండగా, ఐదేళ్ల జగన్ పాలనలో అట్టడుగుకు దిగజారింది. జగన్ దావోస్ పర్యటన కూడా వినోదాలకే తప్ప రాష్ట్రాభివృద్ధికి దోహదపడలేదు. పెట్టుబడులు రాబట్టేందుకు చేసింది శూన్యం. దావోస్ టూర్ ఖర్చులకు సరిపడా ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా తేని ముఖ్యమంత్రిగా జగన్‌దే రికార్డు. గత ఐదేళ్లలో విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు వచ్చిన పెట్టుబడులెన్ని, నెలకొల్పిన పరిశ్రమలెన్ని, కల్పించిన ఉద్యోగాలెన్ని? వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ ఏమైంది? స్కీమ్‌లకు తన పేరు, తండ్రి పేరు పెట్టుకోడంలో ఉన్న శ్రద్ధ, తపన, వాటిని ఫలవంతం చేయడంలో లేకపోవడం కారణంగా ఎపి ఆర్థిక స్థితి అంతకంతకూ దిగజారింది. బడుగు బలహీన వర్గాల పారిశ్రామికవేత్తలను ఎదగనీయకుండా పాలనసాగింది. స్వయం ఉపాధిని పూర్తిగా అటకెక్కించారు. టిడిపి హయాంలో ఇచ్చిన రుణాల బలవంతపు వసూళ్లపైనే జగన్ ప్రభుత్వం దృష్టి సారించింది. చంద్రబాబు హయాంలో పారిశ్రామిక, సేవా రంగాలు జెట్ స్పీడ్‌తో పరుగులు తీస్తే, జగన్ రెడ్డి వచ్చాక తిరోగమన దిశగా సాగాయని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. టిడిపి హయాంలో ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్లను గుర్తించి వాటిపైనే పూర్తిగా దృష్టిపెట్టి జిఎస్‌డిపి పెంపునకు కృషి చేసింది. దానివల్లే వరుసగా నాలుగేళ్లు డబుల్ డిజిట్ గ్రోత్ సాధ్యమైంది. కానీ జగన్ పాలనలో ఆయా గ్రోత్ ఇంజన్లన్నీ రివర్స్ చేసి, నెగటివ్ ట్రెండ్ తెచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీల జీవన ప్రమాణాలు పూర్తిగా దిగజారాయి. మైనస్ గ్రోత్, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, సున్నా పెట్టుబడులతో బడుగుల సంక్షేమం సంక్షోభంలో చిక్కుకుంది. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం 13వ స్థానానికి పడిపోయింది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి భయానక వాతావరణం నెలకొనడం, ప్రతి పనిలో నీకది నాకిది అనే ఫార్ములాకు భయపడి పారిశ్రామికవేత్తలు పారిపోయారని పయ్యావుల అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డిఐ రూ.13,500 కోట్ల పెట్టుబడితో 18వేల మందికి ఉద్యోగాల కల్పనతో అనంతపురంలో కియా కార్ల తయారీ పరిశ్రమను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నెలకొల్పితే వైసీపీ ఎంపీ, మంత్రుల బెదిరింపుల కారణంగా కియా ఆగ్జిలరీ యూనిట్లు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. కర్నూలులో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లను తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తే వాళ్ళను వైసీపీ నాయకులు తుపాకులతో బెదిరించి సోలార్ ప్యానళ్లను ధ్వంసం చేశారు. అమరావతిలో 139 సంస్థలకు భూములు కేటాయిస్తే రాజధాని పనులు ఆపేసి ఆయా సంస్థలు రాకుండా అడ్డుకొన్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యలతో పరిశ్రమలు రాష్ట్రం నుండి వెళ్లి పోగా, కొత్తగా రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు రావాలంటేనే వణికి పోయాన్నారు. అందుకే మళ్లీ అందరిలో నమ్మకం కలిగించి ముందుకు సాగుతున్నామని మంత్రి కేశవ్ అన్నారు. వైసిపి పాలనలో ఒక్క సమ్మిట్ నిర్వహించకపోగా టిడిపి ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులను వెళ్లగొట్టి 32 లక్షల మంది యువతకు ఉద్యోగాలు రాకుండా చేసిన ఘనత జగన్ రెడ్డిదన్నారు. ఆంధ్రప్రదేశ్ వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు పాలనలో చూపిన సమర్ధత, నిరంతర శ్రమ, సరళీకృత విధానాలు, పలు సంస్కరణలు సులభతర వాణిజ్యంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి దోహదపడ్డాయి. రాష్ట్రంలో వనరులు, పరిశ్రమల ఏర్పాటులో కల్పించే సౌలభ్యాలను, ప్రోత్సాహకాలను, నాయకుడి చిత్తశుద్ధి, సమర్ధతలను బట్టి పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు సుముఖత చూపిస్తారు. పెట్టుబడుల సాధనకు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అన్ని విధాలా కృషి జరిగింది. ఎవరు ఏమన్నా రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలంటే బయటి నుంచి పెట్టుబడులు రావాలి. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని పెట్టుబడిదారులు భావించాలి. అందుకే కూటమి నేత చంద్రబాబునాయుడు అలుపెరగకుండా పనిచేస్తున్నారని, మళ్లీ విశ్వాసం కల్పించేలా పెట్టుబడులను ఆకర్షించడం జరుగుతోందని ఆర్థికమంత్రి అన్నారు.

దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణే తమ విధానం

- డీజీపీ ద్వారకా తిరుమలరావు

అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :
దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణే తమ విధానం అని డీజీపీ ద్వారకా తిరుమల రావు స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని.. అప్పట్లో జరిగిన తప్పులను సరిదిద్దడంపై దృష్టిపెట్టామని తెలిపారు. అనంతపురంలో మంగళవారం నిర్వహించిన ప్రొబిషన్ డీఎస్పీ పాసింగ్ పరేడ్‌లో హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి డీజీపీ పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డీఎస్పీల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీలకు పలు సూచనలు చేశారు.శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లలో పనిచేయమని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై కామెంట్ చేయనని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగ్గా విధులు నిర్వహించలేదని తెలిపారు. ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పటికీ బాధ్యతగా వ్యవహరించలేదని పేర్కొన్నారు. కేసు పెట్టకుండా భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ నిందితులను అరెస్టు చేయలేదని చెప్పారు. ఈ ఘటనపై మూడేళ్ల తర్వాత చర్యలు తీసుకోవడమేంటని ప్రశ్నించడం సరికాదని అన్నారు. తప్పు జరిగితే 30 ఏళ్ల తర్వాత అయినా చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపీఎస్‌కు శిక్ష విధించారని తెలిపారు. న్యాయం చేసేందుకే చట్టాలు, కోర్టులు ఉన్నాయని పేర్కొన్నారు. ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో వినియోగించలేదని ఏపీ డీజీపీ తెలిపారు. మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండేలా పోలీసు వ్యవస్థలో చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఐజీ సంజయ్‌పై వచ్చిన ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని అన్నారు. ఆయనపై విచారణ నివేదిక జీఏడీకి వెళ్లిన తర్వాత తమకు వస్తుందని తెలిపారు.

పవన్ మాటలతో మరింత బాధ్యత పనిచేస్తా

- ఆయన వ్యాఖ్యల్లో ఎటువంటి తప్పూ లేదు
- ఆయన అలా ఎందుకు మాట్లాడరో నాకు తెలుసు
- ఏపీ హెూంమంత్రి అనిత

అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :
డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల్లో ఎటువంటి తప్పు లేదని హెూంమంత్రి అనిత అన్నారు. మంగళవారం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు అధికారులతో ఏపీ హెూంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఏ కేసు విషయంలో అంత ఆగ్రహంతో మాట్లాడారో తెలుసని.. త్వరలోనే దాని గురించి ఆయనతో మాట్లాడతానని చెప్పుకొచ్చారు. పవన్ కల్యాణ్ మాటలను బాధ్యతగా తీసుకొని కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, గంజాయి వంటి అంశాలను ఏ మాత్రం ఉపేక్షించేది లేదని అనిత స్పష్టం చేశారు. నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించామని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాలో జరిగిన గ్యాంగ్ రేప్ బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై గతంలోనే చర్యలు తీసుకుని ఉంటే ఇప్పుడు ఇలాంటివి జరిగేవి కావని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న నేరాల విషయంలో అందరికీ ఆందోళన ఉందని అన్నారు. ఈవిషయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాత్రం బయటపడ్డారని.. తాము బయటపడలేదని చెప్పుకొచ్చారు. లా అండ్ ఆర్డర్ పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని అనిత తెలిపారు. శిక్షలు తక్షణమే అమలు చేయడానికి ప్రత్యేక కోర్టులు కావాలని.. దీన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్‌ను సన్మానించిన గౌడ సంఘం

వనపర్తి ప్రతినిధి నవంబర్ 05 (నినాదం న్యూస్)
వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాసులును వనపర్తి జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వనపర్తి గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర కన్వీనర్ సురేష్ గౌడ్, గౌడ సంఘం జిల్లా కన్వీనర్ పి కృపానందం గౌడ్, సుగురు గ్రామ మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు నూతన ఎక్సైజ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో వారిని ఘనంగా పూల బొకే అందించి సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల గౌడ సంఘం గోపాల్పేట వనపర్తి పెద్దమందడి రేవల్లి తదితర మండల సంఘం అధ్యక్షులు గౌడ సంఘం నాయకులు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అక్కల రామస్వామి గౌడ్, సభ్యులు డి బాలపేరు గౌడ్, బి శంకర్ గౌడ్, కే రాజ్ గౌడ్, ఏ నరేష్ గౌడ్, నాగరాజ్ గౌడ్, శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతకు హైకోర్టు షాక్

అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :
ఆంధ్రజ్యోతి విలేఖరి హత్య కేసులో వైసీపీ నేతకు హైకోర్టు షాకిచ్చింది. ఈ హత్య కేసులో వైసీపీ తుని మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. మంగళవారం బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు వచ్చింది. అయితే వైసీపీ మాజీ ఎమ్మెల్యే ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. కాగా... 2020లో ఆంధ్రజ్యోతి తుని రూరల్ విలేఖరి కె. సత్యనారాయణ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ హత్యలో మాజీ ఎమ్మెల్యే దాడిసెట్టి రాజా ప్రమేయం ఉందని అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేపై కేసు లేకుండా చేశారు పోలీసులు. దీనిపై న్యాయవాది అయిన సత్యనారాయణ సోదరుడు.. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే రాజా ప్రమేయం ఉందని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో రాజా పిటిషన్ వేశారు. కె. సత్యనారాయణ... తుని నియోజకవర్గం తొండంగి మండలంలో ఆంధ్రజ్యోతి విలేఖరిగా పనిచేశారు.

ఈ క్రమంలో 2020లో సత్యనారాయణను కొందరు వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. విధులు ముగించుకుని రాత్రి సమయంలో ఎస్. అన్నవరంలోని ఇంటికి బైక్‌పై వెళ్తుండగా.. లక్ష్మీదేవి చెరువుగట్టుపై కొందరు వ్యక్తులు అడ్డగించి దాడి చేశారు. తమతో తెచ్చిన కత్తులతో సత్యనారాయణపై విచక్షణా రహితంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడిక్కడకే మృతి చెందాడు. అయితే సత్యనారాయణ హత్యకు వైసీపీ నేత దాడిశెట్టి రాజానే కారణమని కుటుంబీకులు ఆరోపించారు. దీంతో దాడిశెట్టి రాజా సహా ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మాజీ మంత్రి సత్యనారాయణ కన్నుమూత

- వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సత్యనారాయణ

అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :
కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ మంత్రి రెడ్డి సత్య నారాయణ (99) మంగళవారం ఉదయం అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం పెదగోగాడలోని నివాసంలో కన్నుమూశారు. మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తొలిసారిగా 1983 ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతల్లో ఆయన ఒకరు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ సమయంలో ఆయనకు టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున నాలుగుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో వరుసగా పోటీ చేసి గెలుపొందారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో కేబినెట్‌లో పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రిగా సేవలందించారు. టీటీడీ బోర్డు సభ్యుడిగా, అసెంబ్లీలో అంచనాల కమిటీ చైర్మన్‌గా వివిధ హెూదాల్లో పని చేశారు.

ఆక్రమించుకున్న భూములపై విచారణకు సీఎం పవన్ ఆదేశం

అమరావతి, నవంబర్ 05(నినాదం న్యూస్)
ఏపీలోని పల్నాడు జిల్లాలో వైఎస్ జగన్ కుటుంబీకులు సరస్వతి సిమెంట్ కంపెనీ పేరుతో ఆక్రమించుకున్న భూములపై విచారణ చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. మాచవరం, వేమవరం,చెన్నాయపాలెంలో మంగళవారం సరస్వతి భూములను పరిశీలించారు. దాదాపు అరగంట పాటు భూములు పరిశీలించిన అనంతరం ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడారు. సరస్వతి కంపెనీకి భూములు ఇవ్వబోమన్న వారిపై పెట్రోలు బాంబులు వేసి భయపెట్టి భూములు లాక్కున్నారని ఆరోపించారు. అటవీ భూములను ఆక్రమించుకున్నారని, దళితుల భూములను ఇష్టారాజ్యంగా లాక్కున్నారని పేర్కొన్నారు, చెరువులు, కుంటలను సైతం రెవెన్యూ భూములుగా చిత్రీకరించి వాటిని స్వాధీనం చేసుకున్నారని విమర్శించారు. రైతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి కొనుగోలు చేసిన భూములకు ఇంతవరకు పరిహారం ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. సిమెంట్ కంపెనీకి పర్యావరణ అనుమతులు కూడా లేవని ,30 సంవత్సరాలు లీజును సీఎం జగన్ అయ్యాక 50 సంవత్సరాలకు మార్చుకున్నారని దుయ్యబట్టారు. కట్టని సిమెంట్ కంపెనీకి 198 కోట్ల లీటర్ల కృష్ణ జలాలు మళ్లింపు కోసం రాసుకున్నారని ఆరోపించారు. సిమెంట్ కంపెనీని ఎందుకు చేపట్టలేదని, పరిహారం ఎందుకు అందించలేదు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావును వేధించి చంపారని విమర్శించారు.

MANAPPURAM HOME FINANCE LTD. మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తికొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఎంఎహెచ్ఎఫ్ఐఎల్")** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ **చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు *(యాక్ట్)లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపరాదనియు ఒక వేళ జరిపినట్లయితే వాటి సంబంధిత ఆస్తుల కొరకు దిగువ తెలిపిన విధంగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

క్ర. సం.	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్	ఆస్తి వ్యక్తీకరించిన తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరణ	డిమాండ్ పంపిన నోటీసు తేదీ & రావలసిన బకాయి మొత్తం	అసలైన స్వాధీనత తేది
1	నాసాని అవంతిక & నాసాని సూర్యకిరణ్/ MLAP0072003643/ వరంగల్	పి.పి.హెచ్.నెం. 1-11/1, పులుకుర్తి గ్రామము, దామెర మండలం, హన్మకొండ జిల్లా, హనుమాన్ టెంపుల్, వరంగల్, తెలంగాణ, పిన్: 506342.	24.07.2023 & రూ. 7,15,023/-	04.11.2024

తేది: 06-నవంబర్-2024 | ప్రదేశం: వరంగల్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
లీగల్ & సపోర్ట్ టీమ్, 2వ అంతస్తు, డోర్ నెం. 31, పాత నెం. 14, సౌత్ మాడ స్ట్రీట్, మైలాపోర్, చెన్నై- 600004

డిమాండ్ నోటీస్

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద)
దిగువ తెలిపిన రుణగ్రహీతలు అయిన మీ అందరికీ తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీ పై బ్యాంక్ వారు ప్రొసీడింగ్స్ చేపట్టినారు మరియు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదిన తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసులు మీకు పంపగా, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. మీ అందరినీ కోరదమేమనగా నోటీసును తీసుకుని, ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా దిగువ తెలిపిన రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ, విఫలమైనచో బకాయి మరియు వడ్డీ & వ్యయాలతో రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయుట ద్వారా చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద హక్కులను వినియోగించుకొనుట ద్వారా మీ అందరిపై బ్యాంక్ వారు ముందుకుసాగెదరు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలను అనుసరించి మీ భాషాలను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. బ్యాంక్‌కు లభించే ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీ అందరికీ ఈ నోటీస్ జారీ చేయబడినదని తెలియజేయునది మరియు ఎవరు లేదు. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు సదరు రుణమును తిరిగి చెల్లించుట కొరకు సెక్యూరిటీగా మీ అందరూ రుణ పత్రములను అమలు చేసినారు మరియు దిగువ తెలిపిన ఆస్తి యొక్క బిలిటీ డీడ్స్‌ను డిపాజిట్ చేయుట ద్వారా చట్టబద్ధ తనఖా కూడా కల్పించినారు. సెక్యూరిటైజేషన్ యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ అస్తుల అమ్మకం లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేదిలోగా ఏదేని సమయాన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయి మొత్తం మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో, సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం లేదా బదిలీ కొరకు ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోనబడవని గమనించగలరు.

SINo:1:Ref No. 03/SARFAESI/13(2)/DEC/2023-24 Date: 01-10-2024
1) శ్రీమతి గుంటుపల్లి పవన్ నందన్ (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ శేషా చలపతి రావు, నివాసం: డి.నెం.283/2 ఆర్‌టి, 1వ అంతస్తు, విజయనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ- 500072. మరియు శ్రీ గుంటుపల్లి పవన్ నందన్ (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ శేషా చలపతి రావు, కేరాఫ్ క్వాంటిల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.74, అమర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, కాపరి హిల్స్, హుడాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081 2) శ్రీమతి గుంటుపల్లి వేదవతి (సహ-దరఖాస్తుదారు), భర్త పవన్ నందన్, నివాసం: డి.నెం.283/2 ఆర్‌టి, 1వ అంతస్తు, విజయనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500072. ఆస్తి చిరునామా: శ్రీ గుంటుపల్లి పవన్ నందన్ (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ శేషా చలపతి రావు, కేరాఫ్ శుభం జ్యువెల్స్, ప్లాట్ నం.201, పువ్వులగూడ గ్రామం & జిపి, రాజేంద్రనగర్ మండలం, హైదరాబాద్, తెలంగాణ-500089. లోన్ నంబర్: పిహెచ్‌ఆర్500080023910 5 ఎన్‌పిఎ తేదీ: 12-05-2021, డిమాండ్ నోటీసు తేదీ: 01-10-2024. బకాయి మొత్తం: 11-09-2024 నాటికి చెల్లించాల్సిన మొత్తం రూ.40,18,193.00 (రూపాయలు నలభై లక్షల రూపాయలు పద్దెనిమిది వేల నూట తొంభై మూడు మాత్రమే) ఈ మొత్తం 11-09-2024 వరకు వడ్డీతో కలుపుకొని మరియు 12-09-2024 నుండి చెల్లింపు తేదీ వరకు ఒప్పంద వడ్డీ రేటు వంతున తదుపరి వడ్డీ.
స్థిరాస్తి షెడ్యూల్: రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, పువ్వులగూడ గ్రామం & జిపి పట్ట ఉన్న సర్వే నెం. 96, 97, 98, 99, 100, 101 & 102లలోని 300 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.89లో 36.5 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో 75 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతో పాటు మరియు 1450 చ.అ.ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) విస్తీర్ణముతో నిర్మించబడిన శుభం జ్యువెల్‌లోని 2వ అంతస్తులో పూర్తి అయిన ప్లాట్ నెం.201 యావదాస్తి. సరిహద్దులు: ప్లాట్స్ సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.110, తూర్పు: ప్లాట్ నెం.90, పడమర: ప్లాట్ నెం.88. ప్లాట్ సరిహద్దులు: (తన

మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

- 2 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్

ఖమ్మం, నవంబర్05(నినాదం న్యూస్):

జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రాష్ట్ర గనుల శాఖ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం చేపట్టిన చర్యల వివరాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, సన్న రకం ధాన్యం క్రింద ఏ ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశం రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు వడ్లు, సన్న వడ్లకు తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు క్షేత్రస్థాయి సిబ్బంది శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ అఫిడవిట్ తీసుకొని ధాన్యం అలాట్మెంట్ చేయాలని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ఎక్కడ తాలు పేరుతో కోతలు పెట్టవద్దని అన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ తెలంగాణ రైతులకు మాత్రమే అందాలని అన్నారు. ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతం ఆంధ్రప్రదేశ్ నుంచి ఎటువంటి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం పట్ల సానుకూలత వచ్చే విధంగా అధికారులు పని చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం, రైతులకు సకాలంలో

చెల్లింపులు, సన్న రకం ధాన్యానికి బోనస్ వెంట వెంటనే అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల పరిధిలో వీలైనంతవరకు రైతుకు అనుకూలంగా ఉంటూ కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించాలని, రైతుల కోసమే మనం ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల (1.3 లక్షల సన్న రకం, 70 వేల దొడ్డు రకం) ధాన్యం కొనుగోలు అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని, గతంలో ఖమ్మం జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో డీసీఎంఎస్ ద్వారా 27, డిఆర్డీఏ ద్వారా 138, పిఏసీఎస్ ద్వారా 158 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు మొదలగు మౌళిక వసతులు కల్పించామని అన్నారు. మన జిల్లా సరిహద్దు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నందున 14 చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేశామని, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు 24 గంటలపాటు షిఫ్టులలో చెక్ పోస్ట్ వద్ద ఉండేలా చర్యలుతీసుకున్నామని అన్నారు. అవసరమైన పక్షంలో మరిన్ని చెక్ పోస్ట్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, లోకల్ రైతు, ధాన్యం దిగుబడి వివరాలను సర్టిఫై చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ప్రైవేటు గోదాములలో అందుబాటులో ఉన్న స్థలం గుర్తించామని అన్నారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి బియ్యం అప్పగించిన వెంటనే బ్యాంకు గ్యారంటీలు విడుదల చేస్తామని సమాచారం అందించామని, బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు జిల్లాలో మిల్లర్లు అంగీకరించారని తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి జి. గంగాధర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా సిసిఐ పత్తిని కనుగోలు చేయాలి

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

కారేపల్లి నవంబర్ 5 నినాదం న్యూస్

సింగరేణి మండలం అప్పయ్యగూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల శ్రీ లక్ష్మీ ప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్ నందు సోమవారం సిసిఐ కేంద్రాన్ని ప్రారంభించగా ఈ సిసిఐ కేంద్రంలో ప్రారంభించిన మరుక్షణమే రైతుల నుంచి పత్తి కనుగోలను అధిక తేమ శాతం పేరిట సిసిఐ నిలిపివేసిందని, తేమ శాతం పేరిట సిసిఐ కనుగోలను నిలిపి వేయడాన్ని సిసిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు మధు, వై ప్రకాష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేల సమక్షంలో సీసీఐ పత్తి కనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మరుక్షణమే అధిక తేమశాతం పేరిట పత్తి కనుగోలను నిలిపివేయడం అత్యంత దారుణమని,సిసిఐ కనుగోలుదారులకు సంప్రదించగా ఈనెల పదో తారీకు వరకు సిసిఐ కనుగోలు కేంద్రాలలో పత్తి కనుగొలను నిలిపివేస్తున్నట్లు తెలుపగా అట్టి ఆదేశాలకు సంబంధించి ఉత్తర్వులను జిల్లా కలెక్టర్లను అడగగా అలాంటి వేమీలేవని కొనుగోలు చేయాల్సిందేనని తెలిపారు. అలాగే తేమశాతాలతో సంబంధం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా మంత్రులు అంటుంటే అధికారులు మాత్రం వారికి ఏమి పట్టనట్టుగా తమ ఇష్టానుసారంగా తేమశాతం పేరిట ప్రైవేటు వ్యాపారులతో కుమ్మక్కై నామ మాత్రపు ప్రారంభోత్సవాలతో రైతులకు టోపీ పెడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కనుగోలుదారులు కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని, రైతు సంఘాలతో ఆందోళన చేయడానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అఖిలపక్షం ఏర్పాటు చేసి ప్రజా రైతు ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు నరసింహారావు, చిరంజీవి ,చింత రజిత ,వేణు ,మస్తాన్, రైతులు రమేష్ , మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

- చేవెళ్ల ఎంపీడీవో హిమా బిందు

చేవెళ్ల నవంబర్ 05(నినాదంన్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని చేవెళ్ల ఎంపీడీవో హిమ బిందు అన్నారు. చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి సమగ్ర సర్వే కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి 30వ తేది వరకు పూర్తిచేయనున్నట్లు తెలిపారు. సమగ్ర సర్వేకు సంబంధించిన శిక్షణను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు ఇచ్చినట్టు తెలిపారు. సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల తదితర అంశాలకు సంబంధించి సంపూర్ణ వివరాలు సేకరిస్తామన్నారు. ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, విఏఓ లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సీఆర్పీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. సుమారు 76 రకాల అంశాలకు సంబంధించిన వివరాలను సేకరించి, నిర్దేశించిన కోడ్ ల పద్ధతి ద్వారా పత్రాలలో నమోదు చేస్తారని తెలిపారు. 6 తేదీ నుండి ఎన్యుమనేటర్లకు కేటాయించిన గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తారని తెలిపారు. సేకరించిన వివరాలను నుండి డేటా ఎంట్రీ చేస్తాం అన్నారు. వచ్చిన పూర్తి సమాచారాన్ని డేటా ఎంట్రీ పూర్తి అయిన తర్వాత 30వ తేదీ లోపు సబ్మిట్ చేయనున్నట్టు తెలిపారు. ప్రజలు సమగ్ర సర్వే సిబ్బందికి తమ కుటుంబ పూర్తి వివరాలను అందజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మహేశ్వరం, నవంబర్ 5 (నినాదం న్యూస్)

సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పులి మామిడి గ్రామం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9,10వ తరగతి విద్యార్థుల ప్రిన్సిపాల్, ఇన్స్ స్పెక్టర్ కే. సీతారాం ఆధ్వర్యంలో సైబర్ నేరాల, మదక ద్రవ్యాలు, బాల్యవివాహాలు, ప్రొడక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫన్స్ (పీఓసిఎస్ఓ) డయల్ 100, అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. సైబర్ నేరాల పై విద్యార్థులు పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్త ఉండాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు సైబర్ నేరాలతో మోసపోకుండా ఉండడానికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పి. సైదులు, సిబ్బంది ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

నూతన కమిషనర్‌కు కొలను గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (నినాదం న్యూస్)

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ సాబేర్ అలిని వారి కార్యాలయంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిషనర్‌ను కలిసిన వారిలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,వెంగయ్య చౌదరీ,నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్ ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలి : యూటీఎఫ్

ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 11వ మండల మహ సభలు

ఏన్కూర్ నవంబర్ 05 నినాదం న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఒక డీఏ నిర్ణయాన్ని పునః సమీక్షించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు బానోతు రాందాస్‌లు డిమాండ్ చేశారు. ఏన్కూర్ స్థానిక మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో మండల మహాసభలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. విద్యా కమిషన్ ద్వారా విద్యారంగంలో మార్పులు తీసుకురావాలన్నారు. ఈ- కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి డియస్. నాగేశ్వర రావు మాట్లాడుతూ కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్,పిఈటీ పోస్టులు అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిఆర్టీలకు ప్రతినెల వేతనాలు చెల్లించాలని.సిఆర్టీల, కేజీబీవీల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏన్కూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బాణోతు రాంచంద్, ప్రధాన కార్య దర్శిగా మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా వి.శ్రీదేవి, జె. పుల్లయ్య ,కోశాధికారిగా బి.నర్సి ంహరావు ఎన్నికైనారు.కార్యక్రమంలో లక్ష్మీ కుమారి, సుధాకర్ రావు, రాఘవరావు, శంకర్ రావు, శ్యాంకుమార్, యం.నాగేశ్వరరావు, రాధ కృష్ణా, శ్యామల, వెంకటరమణమ్మ, బాస్కర్, హతిరామ్, రాజేశ్వరి,గోపి, సునీత, నరసింహా రావు, సింగ్యా, జె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టిపిటిఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం

ఆళ్లపల్లి నవంబర్ 5 నినాదం న్యూస్

మండల కేంద్రంలోని మంగళవారం టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం తదనంతరం టిపిటిఎఫ్ మండల శాఖ నూతన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బానోత్ భోజ్య, ఈసం ముత్తయ్య, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు.

మైసమ్మ శివాలయం హుండీ లెక్కింపు

మహేశ్వరం, నవంబర్ 5 (నినాదం న్యూస్)

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ మైసమ్మ ఆలయం శివాలయం రామాలయం దేవస్థానం హుండీ లెక్కింపు ఆదాయం రూ.8 లక్షల 94 వేల 822 లు మంగళవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ టి. శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ లక్ష్మి శిరోళి, ఈ.వో స్నేహలత, రామావత్ పంతు భాస్కర్,వి.వరుణ్, ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, సిబ్బందలు పి. కృష్ణ బి. చంద్రయ్య, జి. రాములు, జూనియర్ అసిస్టెంట్ బి. శ్రీనివాస్, సీనియర్ వి. ఆనంద్, జే. సంతోష్ కుమార్ శర్మ, ఎస్. శ్రీనివాసులు, విజయ్, పత్యా నాయక్, వెంకటేష్, రవీందర్, చారి, హర్షవర్ధన్, గోపాల్, హనుమంతు, ఆలయ సిబ్బంది, కెనరా బ్యాంకు సిబ్బంది లక్ష్మి నారాయణ, పోలీస్ సిబ్బందులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ

పినపాక (అక్టోబర్ 5) నినాదం న్యూస్

పినపాక మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన సుందరయ్య నగర్ వలస గొత్తికోయ యువతకు, బిసి బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడుచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను అలవరుచుకుని ముందుకు సాగాలన్నారు. గిరిజనులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గిరిజన యువత క్రీడల్లో రాణించేలా, ఉద్యోగాలు సాధించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు సమర్థవంతమైన సేవలు అందాలి

- గర్భిణుల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్‌పై దృష్టి సారించాలి - అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ఖమ్మం, నవంబర్ 05(నినాదం న్యూస్)

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్థవంతమైన సేవలు అందాలని, ఆ దిశగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 26 పి.హెచ్.సి. లు, 4 అర్బన్ పి.హెచ్.సి. లలో అందుబాటులో ఉన్న మందుల వివరాలతో బోర్డులను రేపటి వరకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో వైద్య శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ జిల్లా యంత్రాంగం చేపట్టిందని, ఎక్కడ చిన్న పొరపాటు, తప్పు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ సంబంధించి జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ చేసి రిజిస్ట్రేషన్, రెన్యువల్స్, అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి, నవంబర్ చివరి నాటికి నివేదిక సమర్పించాలని అన్నారు. పి.సి.పి.ఎన్.డి.టి కింద స్కానింగ్ సెంటర్ల తనిఖీలు వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.లో బయో మెట్రిక్ అటెండెన్స్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు చేయాలని, పి.హెచ్.సి. వారీగా సిబ్బంది హాజరు వివరాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఫీల్డ్ స్థాయిలో వెళ్ళే సిబ్బంది లైవ్ లోకేషన్ తీసుకోవాలని అన్నారు.

టీబీ కేసుల గుర్తింపు, వారికి అవసరమైన చికిత్స అందించడం, మొదలగు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ చేయించి వారికి టీకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ఫస్ట్ టైం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ తక్కువగా ఉన్న పి.హెచ్.సి. కేంద్రాల పరిధి పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనీమియా కేసులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని అదనపు కలెక్టర్ సూచించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల ప్లానింగ్ పక్కగా జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ మహిళలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందాలని, అనీమియా ఉన్న మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మొదటి కాన్పు జరిగే మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని, వారిచే సబ్ సెంటర్ల పరిధిలో అవసరమైన వ్యాయామం, యోగా చేయించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డిసెంబర్ నుంచి మార్చి వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి హెల్త్ ప్రోఫైల్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పిల్లలకు సంబంధించి కనీస వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో పిల్లలకు కనీస వైద్య పరీక్ష నిర్వహించాలని, సమస్యాత్మకంగా ఉన్న పిల్లలకు వైద్యుల ఆధ్వర్యంలో జనరల్ ఆస్పత్రి లో అవసరమైన పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచిం చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా టిబి అధికారి డా. వి. సుబ్బారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, వైద్య ఆరోగ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని కాపాడండి

- శ్రీరామ మహాయాత్రను జయప్రదం చేయండి

మణుగూరు నవంబర్ 5(నినాదం న్యూస్) :

ధర్మో రక్షిత రక్షితః ధర్మాన్ని రక్షించండి మిమ్ములను సనాతన ధర్మం కాపాడుతుంది. శ్రీరామ మహా రథయాత్రను మంగళవారం మణుగూరు సాయిబాబా ఆలయంలో ప్రతిష్టింపజేశారు. అయోధ్యలో బాల రాముడి ఆలయంలో మహాయాత్ర ఘనతను ప్రతిష్టింపజేస్తారు. యాత్ర సందర్భంగా జగద్గురు ఆది శంకర భగత్ పరంపర మూల ప్రత్యామ్నాయ పీఠాధిపతులు కంచి రామకోటి పీఠాధిపతులు , పీఠాధిశ్వరుడు శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారిచే పంపబడుతున్న శ్రీరామ మహాయాత్రనులోని అయోధ్య నగరంలోని బాల రాముని ఆలయంలో మహా ప్రతిష్ట యాత్రను పంపబడుతుంది. దీనిలో భాగంగా మణుగూరు మండల పరిధిలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో మహాయాత్రకు మంగళ నీరజాల తో స్వాగతం పలికారు. సీతారామ స్వామి వారి పరిపూర్ణ అనుగ్రహాన్ని పొందుకున్నారు. బాల రాముని యాత్రలను భక్తులు మహా పవిత్రంగా సేవించి అయోధ్య నగరంలో బాల రాముడు సేవలో పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము. ఇందుకు కావలసిన కఠోర దీక్ష ప్రయత్న కార్య దీక్ష ప్రతిష్ట కార్యము ద్వారా బాలరాముడు ఆశీస్సులు పొందగలరని ఈ యాత్ర కన్వీనర్ ఇస్సా వజ్రాల శేషగిరి శర్మ పవన్ కుమార్ శర్మ పిలుపునిచ్చారు.

2050- విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం

- యుద్ధప్రాతిపదికన వరంగల్ ఎయిర్ పోర్ట్ పనులు
- వరంగల్ అభివృద్ధిపై విస్తృత స్థాయి సమావేశం

వరంగల్ ప్రతినిధి నవంబర్ 05 (నినాదం న్యూస్): గొప్ప చారిత్రిక నేపథ్యం ఉన్న వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వర లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు, వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంగళవారం హైదరాబాద్ లోని ఎమ్ సి హెచ్ ఆర్ డీ లో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమా లపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్, వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్ పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయం తో వరంగల్ నగర అభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని అన్నారు.అభివృద్ధి పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణ ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశ ల్లో చేపట్టాలని మొదటి దశ లో 20 కిలో మీటర్లు, రెండవ దశ లో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలో మీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.హైదరాబాద్ మినహా రాష్ట్రం లో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని, వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించి ఏడాది లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువు లో పేరుకుపోయిన పూడికను తీయాలని, ఇందుకు సంబంధించిన పనులను రేపటినుంచే మొదలు పెట్టాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండ చెరువును ఖాళీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు.మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె నాగరాజు, నాయిని రాజేందర్, సిఎం ప్రత్యేక కార్యదర్శి బి అజిత్ రెడ్డి, ఎం ఎ యూ డి ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, రోడ్లు, భవనాల కార్యదర్శి హరిచందన, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్యశారద, పి ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖ్డే, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి, నవంబర్ 5 (నినాదం న్యూస్): రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని మాల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి అన్నారు.మండల పరిధిలోని విష్ణు సాయి కాటన్ మిల్లు లో మంగళవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తక్కువ తేమ శాతం ఉన్న పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి నట్లయితే ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు.గ్రామాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీను, ఎ ఎం సి.కార్యదర్శి వేణు కుమార్, కొనుగోలు కేంద్ర ఇన్చార్జి కోటేశ్వరరావు, డైరక్టర్ ఎండి. ముషవర్,నాను నాయక్,మిల్లు యజమానులు వరికుప్పల వెంకట్రాములు, ఏ.ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులలో రాణించాలి : డిఐ ఈఓ భాను నాయక్

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 5 (నినాదం న్యూస్): ఇంటర్ కళాశాలల విద్యార్థులు చదువులో రాణించాలని, జిల్లా ఇంటర్ కళాశాలల విద్యాధికారి భాను నాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రేర్ లో పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో, ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు స్టడీ ఓవర్లు పెంచాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని, దీనికి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు.విద్యార్థులు 75 హాజరు శాతం ఉండాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలని,చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సాహస శిబిరాలతో విద్యార్థులలో నైపుణ్యత పెంపొందుతాయి : ప్రిన్సిపల్ వి. వెంకటేశులు

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 5 (నినాదం న్యూస్) : జాతీయ సాహస శిబిరాల వలన విద్యార్థులలో నైపుణ్యత నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేషులు అన్నారు. హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాల లో జరిగిన జాతీయ సాహస శిక్షణ శిబిరం లో పాల్గొన్న కళాశాల బిటి జెడ్ సి విద్యార్థి దికొండ నాగరాజును మంగళవారం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహస శిక్షణ శిబిరంలో విద్యార్థులు రివర్ క్రాసింగ్, ట్రెక్కింగ్, రాక్ క్లైబింగ్ లలో శిక్షణ తీసుకోవడం ద్వారా విపత్తు పరిస్థితిలో ప్రజలను కాపాడుటలో తమ వంతు పాత్ర పోషిస్తారని తెలిపారు. విద్యార్థి ప్రతిభను గుర్తించిన ప్రోగ్రాం ఆఫీసర్లు మధు సుదన్, సృజనను అభినందించారు.

23వ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం

కోదాడ (అనంతగిరి), నవంబర్ 5(నినాదం న్యూస్): తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. మంగళవారం అన్నదాన కార్యక్రమంలో దాతలుగా అనంతగిరి మండలం వెంకట్రాపురం గ్రామస్తులు ఐయితనబోయిన వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి వారి కుటుంబ సభ్యులు కొండపల్లి లక్ష్మీదేవి జ్ఞాపకార్థం, కొండపల్లి శ్రీ వాత్సవ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, గాదం శ్రీను, ఎర్రసాని మన్మధ కుమార్, వడ్డేపూడి వీరబాబు, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్, 400 మంది అయ్యప్పలు పాల్గొన్నారు.

పంట పొలాలకు వెళుతున్న రైతులపై దూసుకు వెళ్లిన కారు

-ఒక మహిళ మృతి, నలుగురికి తీవ్ర గాయాలు

కోదాడ (మునగాల),నవంబర్ 5 (నినాదం న్యూస్): ఉదయాన్నే తమ పంట పొలాల వద్దకు వెళుతున్న రైతులపై కి కారు దూసుకురావడంతో ఒక మహిళ రైతు మృతి చెందగా నలుగురి రైతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మునగాల మండలం మాధవరం గ్రామ శివారులో గల 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామం నుండి ఉదయనే తమ పంట పొలాల వద్దకు గ్రామానికి చెందిన నల్గొండ పిచ్చమ్మ కుమారుడు నవీన్, ఎల్లావుల వెంకన్న, ఎల్లావుల మధు, మన్యం లింగయ్య వెళుతున్నారు. మొదట ద్విచక్ర వాహనంపై వెళుతున్న నవీన్ ,పిచ్చమ్మ ను హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళుతున్న కారు వెనుక వైపు నుండి కొట్టింది. కారు ఒక్కసారిగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న పిచ్చమ్మ ఎగిరిపడి రహదారి పక్కనే ఉన్న చెట్టుకు తగిలి తీవ్ర గాయాలతో మృతి చెందింది. కాగా నవీన్ కు తీవ్ర గాయాలయ్యాయి.

పట్టణ పీహెచ్‌సీలను సందర్శించి ఆశా డే కార్యక్రమాల రివ్యూ

వరంగల్ ప్రతినిధి నవంబర్ 05 (నినాదం న్యూస్): గ్రేటర్ వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంగం లలో పర్యటించి ఆశా డే కార్యక్రమమును రివ్యూ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రభుత్వం సూచించిన నిర్దేశాలకు అనుగుణంగా ఆశా కార్యకర్తల నుండి వైద్యాధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించి ,జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని సూచించినారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మమును పాటించి సమయభావనతో పని చేయాలని తెలిపినారు. సాధారణంగా ప్రజలు మన సేవలపై ఆధారపడి ఉంటారు కాబట్టి వారిని నిర్లక్ష్యం చేయకుండా సేవలందిస్తూ, ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, వారిని ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, మానసికపరంగా ఎలాంటి సమస్య లేకుండా కృషి చేయాలని తెలిపినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, మాత శిశు సంరక్షణ సేవలందించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఎక్కువగా ఉందని, మనమంత సేవలందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు రమ్య, వంశీకృష్ణ, పల్లె దవాఖాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డి పి హెచ్ ఎన్ ఓ జ్ఞాన సుందరి, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేతకాని కులానికి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మంగపేట, నవంబర్ 05 (నినాదం న్యూస్) : నేతకాని కులానికి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కావేరి చిన్నికృష్ణ, నేతకాని కుల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య డిమాండ చేశారు. మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర నేతకాని సంఘం జిల్లా నాయకులు దీకొండ నరసింహారావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కావేరి చిన్నికృష్ణ, నేతకాని సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణలో భాగంగా నేతకాని కులాన్ని కేటగిరి ఏలో చేర్చాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తూ పోడు కొట్టుకున్న నేతకాని కులానికి చెందినా వారి భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్న వారందరికీ వర్గీకరణలో భాగంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు రిజర్వేషన్లతో కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు గోదావరి నదికి ఇరువైపులా నేతకానిలు జీవిస్తూ అటవీ ఉత్పత్తులపై ఆధారపడుతూ చీపుర్లు కోయడం , ఇప్ప పువ్వు సేకరణ తదితర ఉత్పత్తుల పైన ఆధారపడి జీవిస్తున్నామని, ఆర్థికంగా ఎస్సీ కులాలలోని అన్ని కులాల కన్నా చాలా వెనుకబడి ఉండి, అభివృద్ధికి, రాజకీయంగా ఆమడ దూరంలో ఉన్నామని అన్నారు. జనాభా లెక్కలు చేసి నేతకానిల అభివృద్ధి, రిజర్వేషన్లతో పాటు నేతకాని కులాన్ని కేటగిరి ఏ లోకి చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు దీకొండ నరసింహారావు, మావూరి వెంకటయ్య, సునారి నాగేంద్రబాబు, సమ్మయ్య, సందీప్, దుర్గం యాదగిరి, జాడి ప్రసాద్, రామటెంకి నాగరాజు, గాంధర్ల నరసింహారావు, రామటెంకి నరసింహారావు, గోగు నాగేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

కోదాడ(నడిగూడెం), నవంబర్ 5 (నినాదం న్యూస్): ఐకెపి కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్న నేటికీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్ లో నిర్వహించిన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ... ఐకెపి కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమై 20 రోజులు అవుతున్న ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కాంటావేసివెంటనే లిఫ్ట్ చేయడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కోసిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకువచ్చి రోజులు కడుస్తున్న ప్రభుత్వంమిల్లులు కేటాయింపు చేయకపోవడంతో ధాన్యం కాంటాలు కావడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి మద్దతు ధరకుకొనుగోలు చేయాలని కోరారు. ఐకెపి కేంద్రాలలో బస్తాల కొరత లేకుండా చూడాలన్నారు. అకాల వర్షాల నుండి రైతులు పండించిన పంట ఐకెపి కేంద్రాలలో కొట్టుకుపోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా ఐకెపి కేంద్రాలకు వచ్చిన అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టి పెళ్లి సైదులు,కోట గోపి,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వై. వీరాంజనేయులు,లతీఫ్ బాబు, షేక్ సైదా హుస్సేన్, షేక్ మస్తాన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే వంగవీటి పై ఆరోపణలు

కోదాడ, నవంబర్ 5 (నినాదం న్యూస్): కొందరు స్వార్థ రాజకీయ నాయకులు పెట్టే ప్రలోభాలకు లొంగి, దళితుల పక్షపాతి అయిన వంగవీటి రామారావు పైన కొంతమంది తప్పుడు ప్రచారాలు చేస్తూ ఆయన మాటలను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని కొమరబండ దళిత సంఘం నాయకులు పేర్కొన్నారు. మాదిగ జాతిని కించపరచాడు అనే నెపంతో కోదాడ నడిబొడ్డున ఆయన చిత్రపటాన్ని కాల్చి దహనం చేస్తూ అవమానపరచడానికి నిరసనగా కొమరబండ దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రంగా థియేటర్ చౌరస్తాలో రామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ.. కొమరబండ గ్రామానికి వంగవీటి రామారావు చేసిన కృషి అమోఘమని అన్నారు. ఆయన ఎంపీపీగా చేసిన కాలంలోనే కొమరబండ గ్రామంలో ప్రతి మూలన సిసి రోడ్లను నిర్మించి గ్రామంలో నీటి కొరతను తీర్చడానికే రెండు వాటర్ ట్యాంకీలను ఏర్పాటు చేసి గ్రామాన్ని సస్యశ్యామలంగా మండలంలో మొదటి స్థానంలో నిలబెట్టిన ఘనత ఆయనదేనని కొనియాడారు.

జెన్కో భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 05 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ భూ నిర్వాసితులు జెన్కో సి,ఈ ప్రకాష్ ను చేల్పూర్ కేటీపీపీ జెన్కో కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.బొగ్గు తవ్వకాల కోసం భూసేకరణ చేస్తున్న సమయంలో గ్రామస్తులతోని, రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన. ఆనాటి జెన్కో అధికారులు తాడిచర్ల గ్రామంలోని నిరుద్యోగులకు జెన్కోలో మూడు వేల ఉద్యోగాలు కల్పిస్తామని గతంలో హామీ ఇచ్చారని వాటిని నేటి వరకు అమలుపరచలేదని, జీవనోపాధికి ఆధారమైన భూములను కోల్పోయి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని, గ్రామంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు ఆనాడు మా వ్యవసాయ భూములను తీసుకున్న జెన్కో సంస్థ బొగ్గు తవ్వకాల ప్రాంతానికి దగ్గరగా ఉండి డేంజర్ జోన్ లో మా ఇండ్లు ఉన్నందున మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకి తరలించాల్సిందేనని జన్కో సంస్థ గతంలో మేము నివాసముంటున్న ఇళ్లను సర్వే చేసి నెంబర్లు వేసినట్టు తెలిపారు, ఓపెన్ కాస్ట్ ప్రారంభమై ఏడు సంవత్సరాలు గడుస్తున్న మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించలేదు నివాసముంటున్న ఇండ్లు బ్లాస్టింగ్ దాటికి తట్టుకోలేక బీటలు వాడుతున్నాయి ఒకటి రెండు ఇండ్లు నేలమట్టమయ్యాయి ప్లాస్టింగ్ తర్వాత వచ్చే ఎక్కువగా దుర్వాసనను వెదజల్లుతుంది దీనివలన చిన్న పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు వృద్ధులకు శ్వాసకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు వేసవికాలంలో నీటి ఎద్దడికి గురవుతున్నామని తెలిపారు . ఇప్పుడు ఏఎన్ఆర్ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులు శ్రమ దోపిడి గురవుతూ తక్కువ వేతనానికి పని చేస్తున్నారు.వారిని ఆదుకునే విధంగా ఉద్యోగస్తులకు జీవో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని భూనిర్వాసిత కమిటీ సభ్యులు కోరారు

పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయండి

దోర్నకల్ నవంబర్ 05(నినాదం న్యూస్): మరిపెడ మండల జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోటీ పరీక్షలు నవంబర్ 7, 2024 గురువారం రోజున అన్ని పాఠశాలల్లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని జన విజ్ఞాన వేదిక మరిపెడ మండలం అధ్యక్షులు బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి అయినాల నవీన్ తెలియజేశారు. మండల అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ మరిపెడ మండలం నుండి ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ విద్యార్థులు మొత్తంగా 3000 మంది చెకుముకి పరీక్ష రాస్తున్నారని అన్నారు.సీల్డ్ క్వశ్చన్ పేపర్స్ ఇప్పటికే వివిధ పాఠశాలలకు అందజేశామని చెప్పారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా పిల్లలు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటారని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని,సృజనాత్మకతను వెలికి తీయడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ దోహద పడుతుందని అందువల్ల బాధ్యులందరూ చెకుముకి పరీక్షను విజయవంతం చేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

మంగపేట, నవంబర్ 05 (నినాదం న్యూస్) : నాగుల చవితి పర్వదినాన్ని మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండల వ్యాప్తంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నాగుల చవితి సందర్భంగా భక్తులు ఉదయం పవిత్ర స్నానాలు ఆచరించి తమ ఇండ్ల సమీపంలోని పుట్టల వద్దకు చేరుకుని పుట్ట వద్ద శుభ్రం చేసి ముగ్గులు వేసి పసుపు, కుంకుమ, పువ్వులు చల్లి పుట్టను అలంకరించారు. పుట్టలో పాలు పోశారు. బెల్లం, నువ్వులు కలిపిన తీపి ఉండలు ముద్దగా చేసి నాగేంద్రునికి నైవేద్యం సమర్పించారు. తమ కుటుంబానికి ఎటువంటి అపకారం చేయవద్దని నాగేంద్రుడుని వేడుకున్నారు. మంగపేట మండలంలోని వాగొద్దుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మీ నర్సాపురం లోని శ్రీనాగులమ్మ ఆలయానికి నాగుల చవితి సందర్భంగా మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. బాడిశ వారి ఇలవేల్పు అయిన శ్రీనాగులమ్మ అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించి, టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లాపాపలతో చల్లగా చూడాలని, పాడిపంటలు సమృద్ధిగా ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు చేసిన నాగులమ్మ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్, ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ, ఆలయ పూజారి బాడిశ నాగ రమేష్ ల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (నినాదం న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33 వ డివిజన్ రాజీవ్ గృహకల్ప మదర్ తెరిసా నందు ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) ద్వారా సిసి రోడ్డు మంజూరు చేయగా మంగళవారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ల చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, మామిళ్ళపల్లి శ్రీనివాసరావు, వర్మ రాజు, బాలకృష్ణ, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, రామచంద్రనాయక్, గౌస్,పితాని శ్రీనివాసరావు, నర్సింగ్ రావు, నాగభూషణం, కిషోర్, రామనాయుడు, రానా, కొండలు, అంజర్, సుధాకర్, జ్యోతి, రాధా, దేవి, సరిత రెడ్డి, సత్యవతి, రమ, వరలక్ష్మి, చిన్ని, మార్తమ్మ, ఎన్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు .

జిల్లా స్థాయి పరుగుపందెంలో

సత్తాచాటిన బొంరాస్ పేట్ విద్యార్థులు

కొడంగల్ నినాదం

వికారాబాద్ జిల్లా బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పరుగుపందెం పోటీలలో బొంరాస్ పేట్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ తెలిపారు.బాలికలకు నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెం లో 17 ఏళ్ళ వయస్సు గల మస్రత్,బాలురకు నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెం లో 17 ఏళ్ల వయస్సు గల కె.రమేష్ రెండో స్థానంలో విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా విజయం సాధించిన మస్రత్, కె.రమేష్ లను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి మిత్రులు అభినందించారు.

సర్వేలో విశ్వబ్రాహ్మణులుగా నమోదు చేయించుకోవాలి

- మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాషపల్లి రమేష్ చారి

జవహర్ నగర్ నవంబర్ 5 నినాదం న్యూస్
జవహర్ నగర్, రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ సర్వేలో కమ్మరి, వడ్రంగి, శిల్పి, కంచరి, కంసాలిలు తమ కులాన్ని విశ్వబ్రాహ్మణులుగా నమోదు చేయించుకొని బ్రాకెట్లో తమ వృత్తిని పొందుపర్చాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మన విశ్వబ్రాహ్మణుల సంఖ్య ఎంత అనేది స్పష్టంగా తెలుస్తుందని, దానితో మనకు కావాల్సిన హక్కులకై ప్రభుత్వంతో పోరాడ వచ్చని అన్నారు. సమసమాజ నిర్మాతలైన విశ్వకర్మీయులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన బడా వ్యాపారులతో పోటీపడలేక ప్రభుత్వాలతో ఎలాంటి ఆర్థిక తోడ్పాటు అందక రాజకీయంగా గుర్తింపును నోచుకోక తమ వృత్తులను వ్యాపారాలను కోల్పోయి కటిక పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నారనే విషయాన్ని గుర్తుచేశారు. మన సంఖ్య ఎంతనేది ఖచ్చితంగా తెలిస్తే ఆర్థికంగా రాజకీయంగా మన వాటాను ప్రభుత్వంతో కోట్లాడి మనం సాధించుకోవచ్చని పునరుద్గాటించారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండల అధ్యక్షులు మారోజు రమేష్ బాబు చారి, మల్కాజ్గిరి మండల అధ్యక్షులు బంగారు మల్లేశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్ష

కొడంగల్ నినాదం
అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, నవీన ఆదర్శ పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, శ్రీగాయత్రీ పాఠశాల, శ్రీవిద్యటెక్నో పాఠశాల, శ్రీ బాలాజీ కేజి పాఠశాల లో విద్యార్థుల కు ప్రతిభ పరీక్షలు నిర్వహించారు.100 మార్కులకు నిర్వహించిన ఈపరీక్షలో ఆయా పాఠశాలలోనీ తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు ఈపరీక్షలో పాల్గొన్నట్లు అమ్మనాన్న ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇలాంటి ప్రతిభ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థుల సామర్థం,చదువు పై శ్రద్ధ, మనోవికాసం పెరుగుతాయనీ ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి నవంబర్ 5 (నినాదం న్యూస్)
కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. నర్సాపూర్ మండలం ఎర్రకుంట తాండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ సందర్శించి కొనుగోళ్ల తీరును రిజిస్టర్ల ద్వారా పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టి తరలించాలన్నారు. దొడ్డు రకం, సన్నరకం ధాన్యం న్ని పరిశీలించారు. తేమ శాతం వస్తేనే కొనుగోలు చేస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. సన్న రకం దొడ్డు రకం విక్రయాలను వేరువేరుగా చేపట్టాలని నిర్వాహకులకు చెప్పారు.సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూ.లు.బోనస్ ఇస్తున్నట్లు రైతులకు కలెక్టర్ తెలియజేసారు.ట్యాబ్ ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులను కోరారు. కలెక్టరు వెంట నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

చిరస్మరణీయులు కె.ఎం.పాండు

– ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (నినాదం న్యూస్) : చిరస్మరణీయులు కె.ఎం.పాండు ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. చింతల్ ప్రధాన రహదారి పాండు మార్గ్‌లో కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత "కె.ఎం.పాండు" 6వ వర్ధంతి ఆత్మీయులు అభిమానులు పార్టీ ముఖ్య నేతల మధ్య ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ఎం.పాండు విగ్రహానికి వారి తనయుడు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కె.ఎం. పాండు తో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం – విద్యతోనే అసమానతలను తొలగించవచ్చని నమ్మిన గొప్ప నేత దివంగత కె.ఎం.పాండు అని అన్నారు. కుల, మత, ప్రాంతాల కతీతంగా జాతీయ సమైక్యత, దేశ రక్షణ కోసం 1965లోనే జాతీయ రక్షణ నిధికి విరాళాలను అందించిన మహా నేత అని కొనియాడారు. యువ కార్మిక నాయకుడిగా కార్మిక, కర్షక వర్గాల పక్షాన సేవిల్లా నగరంలో జరిగిన మహాసభలకు హాజరై కార్మికుల బాధలను ప్రపంచానికి చాటిన కార్మిక పక్షపాతి అని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్‌లోని ఎంతోమంది నాయకు లకు రాజకీయ ఓనమాలు నేర్పిన రాజకీయ దురందరుడు పాండు అని వివరించారు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (నినాదం న్యూస్)
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి అని నూతన కమిషనర్‌ను టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. మంగళవారం నాడు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నేతలు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన కమిషనర్ ఎస్. హరీష్‌ను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కే సలీమా, నిరంజన్ తదితరులు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ తరపున కమిషనర్‌కు మొమోరాండం సమర్పించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై సుమారు అరగంట సేపు కమిషనర్‌తో చర్చించడం జరిగింది. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య గత నలభై ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నదని, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటి, దక్కన్ సొసైటీ, తెలంగాణ సొసైటీ తదితర సొసైటీలలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులతో పాటు ఏ సొసైటీలో లేని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాల ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ ఏ ఒక్క ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేయడంలేదని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.చిన్న పత్రికలకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయని, ఆ సమస్యలను పరిష్కరించి చిన్న పత్రికలను ఆదుకోవాలని అన్నారు. మీడియా అకాడమి ఛైర్మన్ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణిపై వారు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై కమిషనర్ హరీష్ స్పందిస్తూ, జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నేతలు పేర్కొన్నారు.

మీర్ చౌక్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

మహేశ్వరం నవంబర్ 5 (నినాదం న్యూస్)
మీర్ చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సృష్టిస్తున్న ఎంతటి వారైన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ నగర సిపి సివి ఆనంద్, హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమిషనర్ పీ విశ్వ ప్రసాద్, సౌత్ ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు ఆదేశం మేరకు ట్రాఫిక్ ఏసిపి లక్ష్మణ్ ఆదేశం అనుసారంగా మీర్ చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నయీముద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం మ్యూజియం సాలార్ జాంగ్ రోటరీ వద్ద ట్రాఫిక్ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రైవ్ లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులను సృష్టిస్తున్న దుకాణదారులపై, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలనువిధించారు. రోడ్డుపైనే ఇరువైపుల వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సృష్టిస్తున్నారని అదే విధంగా రెస్టారెంట్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై కూడ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వాహనానికి నెంబరు ప్లేట్ కనబడకపోవడం ద్వారా ఎన్నో నష్టాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు, ఉదేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్లయితే వాహన యజమాని పై మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2 వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని ట్రాఫిక్ ట్రాఫిక్ సిఐ తెలిపారు. వాహనదారులు రోడ్డు ఏకకముందు తమ వాహనానికి ముందు వెనుక నెంబర్ ప్లేట్ సరిగా ఉంచుకొని రోడ్డు ఎక్కాలని ట్రాఫిక్ సిఐ సూచించారు. వాహనదారులకు ఈ ప్రత్యేక డ్రైవ్ లో కౌన్సిలింగ్ తెలుపుతున్నామన్నారు. ఈ డ్రైవ్ సిఐ పలు కేసులను నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు పేరుతో రిజిస్ట్రేషన్లు ఆపడం సరికాదు

- రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (నినాదం న్యూస్)
వక్ఫ్ బోర్డు పేరుతో రిజిస్ట్రేషన్లు ఆపడం సరికాదని, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మంగళవారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ అశోక్, పద్మా నగర్ ఫేస్ –2, గణేష్ నగర్ సంక్షేమ సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా పద్మా నగర్ ఫేస్ –2 లో వక్ఫ్ బోర్డ్ పేరుతో పైసా పైసా కూడా బెట్టి కొంటున్న స్థలాలకు, అపార్ట్మెంట్లకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలుపుదల చేయడం సరికాదని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలన్నారు. వక్ఫ్ బోర్డు సమస్యతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఆర్, డిఐజి లతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునః ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి, గణేష్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు దుర్గారావు, పద్మా నగర్ ఫేస్ –2, గణేష్ నగర్ వాసులు సతీష్ రెడ్డి, సత్యం, ఓబుల్ రెడ్డి, అప్పారావు, రామారావు, సత్యనారాయణ, ప్రసాద్, వెంకట్ రావు, ప్రకాష్, రంగారావు, రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు గురికావద్దు

-తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం

కొడంగల్ నినాదం
యువత సిగరెట్, మద్యం, డ్రగ్స్ వంటి దుర్వ్యసనాలకు లోను కావద్దని తెలంగాణ సాంస్కృతిక సారథి వికారాబాద్ జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం కొడంగల్ మండలం లోని అన్నారం గ్రామంలో ఆటపాటలతో వివరించారు. యువత మత్తుపదార్థాలకు బానిసలుగా మారుతూ, విద్యకు దూరమవుతున్నారనీ, జీవితం కోల్పోతున్నారనీ ఆటపాటల ద్వారా గ్రామంలో యువకులకు వివరించారు.యువత ఉన్నత విద్యలపై దృష్టిపెట్టాలనీ, తమ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాకారులు వెంకట్రాములు, అనుభాయి, అర్చన, శ్రీను, సంజీవ, భిక్షపతి, సంధ్య, స్వర్ణ, లతోపాటు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆన్లైన్ గేమ్ ఆడోద్దన్నందుకు..

- ఇంట్లోంచి వెళ్ళిన యువకుడు

జవహర్ నగర్, నవంబర్ 5: నినాదం న్యూస్.
ఆన్లైన్ గేమ్ ఆడోద్దని తల్లిదండ్రులు మందలించడంతో ఇంట్లోంచి యువకుడు వెళ్ళిపోయాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ గిరిప్రసాద్ నగర్ కాలనీలో రామగిరి శ్రీకాంత్, భార్య, కుమారుడు సుశాంత్‌తో కలిసి నివాసముంటున్నారు. సుశాంత్(16) సికింద్రాబాద్ లోని ఓ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత నాలుగు రోజులుగా ఆన్లైన్ గేమ్ ఆడుతుండటంతో ఆడోద్దని తండ్రి శ్రీకాంత్ సలహా ఇచ్చాడు. దీంతో ఈ నెల 4న ఇంట్లో ఎవరికి చెప్పకుండ బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో సుశాంత్ ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. గతంలోను ఇంటి నుంచి బయటకు వెళ్ళి తిరిగివచ్చాడని తెలిపారు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

8న గుట్టకు సీఎం రేవంత్ రెడ్డి

మహేశ్వరం, నవంబరు 5 (నినాదం న్యూస్)
యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకోనున్నారు. ఈ నెల 8వ ముఖ్యమంత్రి పుట్టినరోజును పుర స్కరించుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక హజల్లో పాల్గొననున్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అద నపు కలెక్టర్(రెవెన్యూ) జి.వీరారెడ్డితో కలిసి ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. కొండకింద హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. 2024 మార్చి 11న కుటుంబసమేతంగా యాదగిరిగుట్టకు క్షేత్రానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. సీఎం హోదాలో రెండోసారి ఆయన గుట్ట క్షేత్ర పర్యటనకు వస్తుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి నవంబర్ 5 (నినాదం న్యూస్)
ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఆశా కార్యకర్తల కార్యక్రమమును రివ్యూ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రభుత్వం సూచించిన నిర్దేశాలకు అనుగుణంగా ఆశా కార్యకర్తల నుండి వైద్యాధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించి, జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని సూచించినారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మమును పాటించి సమయభావనతో పని చేయాలని తెలిపినారు. సాధారణంగా ప్రజలు మన సేవలపై ఆధారపడి ఉంటారు కాబట్టి వారిని నిర్లక్ష్యం చేయకుండా సేవలందిస్తూ ,ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, వారిని ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, మానసికపరంగా ఎలాంటి సమస్య లేకుండా కృషి చేయాలని అన్నారు. అనంతరం ఆశా కార్యకారులతో ఫోటో జిల్లా కలెక్టర్ సెక్షన్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ సెల్లార్లకు అడ్డ కాప్రా

కాప్రా నవంబర్ 5 నినాదం న్యూస్
కాప్ర జిహెచ్ఎంసి పరిధిలోని కందిగూడా చౌరస్తాలో అక్రమ సెల్లార్లు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు చూసి చూడనట్లుగా వేవ్యరించడంతో భూములకు మరింత ప్రమాదం అంచులో నెలకొల్పబడ్డాయి. అక్రమ నిర్మాణాలు అక్రమ సెల్లార్లు జరుగుతున్న కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికే అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గండి పడుతుంది మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ సెల్లార్లను ప్రోత్సహించవద్దని ఇప్పటికే మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదేశాలను ధిక్కరిస్తున్నారు. ఇప్పటికే వర్షాలు పడితే చాలు నీరు నిల్వ ఉండి కాలనీలన్ని నీట మునుగుతున్నాయి హైదరాబాద్ నగరంలో చినుకు పడితే కాలనీలన్నీ చెరువులుగా తలపిస్తున్నాయి. మరోవైపు అక్రమ సెల్లార్ల వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయము రాకుండా గండి కొడుతున్నారు. కాప్రా డివిజన్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ మల్లాపూర్ డివిజన్ చర్లపల్లి డివిజన్ అధికారులు ప్రోత్సహించడం వల్లే అక్రమ నిర్మాణాలు అక్రమ సెల్లార్లు పెంట్ హౌస్‌లు విచ్చలవిడిగా నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తు న్నారు. మరోవైపు అక్రమ నిర్మాణదారులు బిల్డర్లు రోడ్డుకు స్థలం విడిచి పెట్టాల్సింది పోయి రోడ్లను కూడా ఆక్రమిస్తున్నారు. హైడ్రా ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలు సెల్లార్లపై తగు చర్యలు తీసుకొని ఎలాంటి విపత్తులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం జిహెచ్ఎంసి అధికారులపై ఉందని ప్రజలు కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

-మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల, నవంబర్ 05(నినాదం న్యూస్):
జగిత్యాల పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే ముఖ్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగినదని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి తెలిపారు. ముఖ్యంగా పట్టణ అత్యవసర పనులు అయిన త్రాగు నీరు, పారిశుద్యం, వీధి దీపాలు సమస్యలను వెనువెంటనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమములో 07 వినతులు స్వీకరించడం జరిగినదని, వీటిని సత్వరమే పరిష్కరించుటకు సంబందిత అధికారులకు ఆదేశములు జారీ చేయడం జరిగినదని తెలిపారు. కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, మేనేజర్ సాగర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

-పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న మహిళలు

జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం న్యూస్):కార్తీక మాసంలో దీపావళి తర్వాత వచ్చే చవితి రోజున ఆలయాల్లో ఉన్న పుట్టలో పాలు పోసి నాగ దేవతకు ప్రత్యేక పూజలు చేస్తారు. అందులో భాగంగా పట్టణంలోని శివాలయంలో గల పుట్టలో మంగళవారం పలువురు మహిళలు భక్తులు పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ, నాగుల చవితి రోజు న ఆ నాగమయ్య కు ప్రత్యేక పూజలు చేస్తే సకల దోషాలు పోతాయి అని తెలిపారు. పుట్టలో పాలు కోసి భక్తిశ్రద్ధలతో ఆ నాగమయ్య దేవుడిని పూజిస్తే కోరిన కోరికలు తీరుస్తారని సకల దోషాలు నివారణ అవుతాయని వారు అన్నారు. ఈ నాగుల చవితి రోజు స్వచ్ఛమైన ఆవుపాలను తీసుకొని వచ్చి పుట్టలో పోసి స్వామివారికి అరటిపండు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించు కున్నామని వారు తెలిపారు.

చేతి వృత్తుల వారికి వరం విశ్వకర్మ యోజన

- విజయవంతంగా కొనసాగుతున్న విశ్వకర్మ యోజన పథకం
- రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో జమ్మికుంట
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం న్యూస్) :
దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చేతి, కుల వారికి, కళాకారులకు విశ్వకర్మ యోజన పథకం గొప్పవరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ టెక్నాలజీ సెంటర్ బోనగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ ను మంగళవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. జమ్మికుంట కేంద్రంగా సుమారు 5000 మందికి వివిధ రకాల వృత్తులకు సంబంధించి ట్రైనింగ్ అందించి విశ్వకర్మ యోజన పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న శ్రీ టెక్నాలజీ సెంటర్ నిర్వాహకులు శ్రీధర్ ని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తులు చేసే, చేతివృత్తుల్లో పనిచేసే వెనుకబడిన వర్గాల కోసం బిజెపి మోడీ ప్రభుత్వం పి.ఎం విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. గురు శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లను, చేతులను ఉపయోగించి పనిచేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.చేతి పనులవారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం వారిని దేశీయ గ్లోబల్ మార్కెట్ తో అనుసానిందించడం ఈ పథకం యొక్క మరొక ఉద్దేశమన్నారు. ముఖ్యంగా ఇందులో తొలత 18 సాంప్రదాయ వృత్తుల కు ఈ స్కీం ప్రయోజనాలు అందుతున్నాయని, అందులో వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పనిచేసేవారు, చెప్పులు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపిర్లు, కాళ్లు అల్లేవారు, సాంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు ఉన్నారని తెలిపారు. ఈ వృత్తుల వారికి బేసిక్ అడ్వాన్స్ ఉంటాయని, ట్రైనర్‌లకు రోజువారిరూ .500ఆర్థిక సాయం అందుతుందని, పారిశ్రామిక పనిముట్ల కోసం అవసరమైన వారికి రూ .15000ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత రూపాయలు లక్ష వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5% వడ్డీ వసూలు చేస్తారని వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.కరీంనగర్ పార్లమెంటు విశ్వకర్మ యోజన కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటికాల స్వరూప, తుడి రవిచంద్ర రెడ్డి, బచ్చు శివకుమార్, మోడం రాజు, తదితరులు పాల్గొన్నారు

పట్టభద్రులు అందరికీ 1 రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్

కరీంనగర్,నవంబర్ 5(నినాదం న్యూస్):
హుస్నాబాద్ లో పలు ప్రభుత్వ ప్రయివేట్ విద్య సంస్థలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్ జిల్లాలలోని పట్టభద్రులు అందరితో పాటు ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులకు రూ 1రూపాయికే ప్రమాద భీమా, ఇన్సూరెన్ చేయిస్తామని కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవిందర్ సింగ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రయివేట్ విద్య సంస్థల ఉపాధ్యాయులు, పట్టభద్రులుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, తన రాజకీయ ప్రస్థానాన్ని వారితో పంచుకున్నారు. తాను కరీంనగర్ మేయర్ ఉన్నప్పుడు రూపాయికే నల్లా కనెక్షన్ తో పాటు ఒక్క రూపాయికే అంత్యక్రియలు కార్యక్రమాలు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు.

ప్రైవేటు ఉపాధ్యాయుల తరపున మాట్లాడే గళం అవుతా

- 20 వంవత్సరాలు ట్రస్మా ప్రయివేట్ స్కూల్స్ ఉపాధ్యాయుల కోసమే సేవ చేసిన ప్రయివేట్ స్కూల్స్ కి ఒక గౌరవం వచ్చేలా చేసిన
- యాదగిరి శేఖర్ రావు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి

కరీంనగర్, నవంబర్ 5(నినాదం న్యూస్):
రామడుగు మండల కేంద్రంలోని వెలిచాల , గోపాల్ రావుపేట పలు ప్రయివేట్ విద్య సంస్థలలో ప్రగతి హైస్కూల్ కిడ్స్ స్కూల్ , సరస్వతి హైస్కూల్ , వినర్స్ స్కూల్ ప్రభుత్వ స్కూల్ టీచర్స్, ప్రయివేట్ టీచర్స్ తో ఓటు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతు, మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నన్ను గెలిపించాలని ఆయన అన్నారు , నాకే ఎందుకు ఓటు వేయాలి అనేదానికి ఆయన మాట్లాడుతూ, కరోనా సమయం లో రాష్ట్ర ప్రభుత్వ తో పోరాడి మన మండల ప్రయివేట్ టీచర్స్ కి 25కేజీ సన్నం బియ్యం రాష్ట్ర ప్రభుత్వ నుండి 2000 రూపాయలు కష్ట సమయంలో వచ్చేలా చేసినాను ప్రయివేట్ స్కూల్స్ కి ఒక గౌరవం వచ్చేలా చేసినాను ఒక రైతు చనిపోతే 5 లక్షల భీమా ప్రభుత్వం ఇస్తుంది, ఒక కార్మికుడు ప్రమాదం లో మరణించిన 7 లక్షల ప్రమాద భీమా ఇస్తుంది, కానీ ఒక మంచి సమాజానికి బాటలు వేసే మన ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 10 లక్షల బీమా కోసం, 10 లక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు ఎందుకు చేయకూడదని ఆయన డిమాండ్ చేస్తా అని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరపున మాట్లాడే గళం గా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు. నిరుద్యోగులకు కూడా అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో మరిచి పోతున్నాయని పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వాటిని వచ్చేలా ఒత్తిడి తీసుకొని వస్తానని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పైన వారి ఎమ్మెల్సీ ఉండి పోరాటం చేస్తా ప్రైవేటు ఉద్యోగుల , నిరుద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న తనలాంటివారు పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ముందుండి పోరాటం చేస్తానని అన్నారు. తాను పోటీలో ఉన్నది ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి కాదని, నిజాయితీగా తన వాళ్లకు సేవ చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై పోరాటం చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయం అందరికీ విధితమే అని అన్నారు. తాను ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్నట్లు తనకు అన్ని విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల మద్దతు ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపుల శ్రీనివాస్ , అన్నదానం రాధ కృష్ణ , ఆనంద రెడ్డి , ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ కొత్త సతీష్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి ట్రస్మా నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

జమ్మికుంట, నవంబర్ 5(నినాదం న్యూస్):
కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఎస్సి ,ఎస్టి ,బీసీ ,మ్కెనార్టీ, మహిళా సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం 40% డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచి ,మరింత మంచి పౌష్టికాహారం అందించేందుకు కొత్త డైట్ ను సిద్ధం చేయడంతో ఇందుకు కృతజ్ఞతగా జమ్మికుంట లోని బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు, ప్రభుత్వ వసతి గృహా విద్యార్థులకు ఇటీవల డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచి నందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ల చిత్రపటాలకు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు ఎం.డి ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని మరియు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యార్థులపై చూపిన నిర్లక్ష్యాన్ని గుర్తు చేస్తూ మండిపడ్డారు. టిఆర్ఎస్ అహంకార పాలనకు వ్యతిరేకంగా ఆనాడు విద్యార్థులు, నిరుద్యోగులు ఉద్యమాలను చేశారు...ఆ రోజు చేసిన ఫలితమే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు, రైతులకు, విద్యార్థులకు,నిరుద్యోగులకు అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు... ఇందుకు గాను డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ బల్మూర్ వెంకట్ కి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం, ఎగ్గని శ్రీనివాస్,చిన్నింటి నాగేంద్ర,పోతుల శ్రీనివాస్,చంద్రగిరి శ్రీనివాస్, చిలివేరు రాజమౌళి,గొట్టే ప్రభుదాస్,చెంచల శ్రీనివాస్,సింగిరెడ్డి రంజిత్ రెడ్డి,బిసాడి వంశీ, గడ్డం రమేష్,గుల్లే సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్,ఉప్పుల సాంబశిరెడ్డి,%ఎస% అలీమ్ ,లోకిని అంజి,పనికెల శ్రీకాంత్,కొండ రాజు,జీయాఉల్అలీ,శ్రీను, రాకేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు

-ఇంటింటి సర్వేలో పాల్గొననున్న ఉపాధ్యాయులు
-మండల విద్యాధికారి హేమలత

జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం న్యూస్) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నేటి నుండి నిర్వహించనున్న కుల గణన కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొంటారని మండల విద్యాధికారి హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విధులు నిర్వహించి అనంతరం సర్వేలో పాల్గొనాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి ఆదేశాలతో ఒంటి పూట బడులు నడపనున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు ఈ సర్వేలో పాల్గొంటారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ సర్వే నవంబర్ 30 వ తారీకు ఉంటుందని వారు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా ఉపాధ్యాయులు పాటించాల్సిందే అని ఆమె సూచించారు.

కులగణన దేశంలోనే చారిత్రాత్మకం

జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం న్యూస్) :
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని ఇంగిలే రామారావు కోరారు.

సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి

– వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్, నవంబర్ 5(నినాదం న్యూస్):
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఊరూరా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

దళిత బంధు రెండవ విడత నిధులు మంజూరు చేయండి

జమ్మికుంట,నవంబర్ 5 (నినాదం న్యూస్):
హుజురాబాద్ నియోజకవర్గం లోని దళితులకు రావలసిన దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా రాచపల్లి సాగర్ మాట్లాడుతూ రైతులకు దళిత బంధు రెండో విడత నిధులు రాక షాపుల అద్దెలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని మంత్రి చొరవ తీసుకొని రెండో విడత నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశామని మంత్రితోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగగిరి ప్రీతం లను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు..నియోజవర్గంలో దళితుల అకౌంట్ లో డబ్బులు జమా చేయగా ఫస్ట్ విడుతగా షాపులు పెట్టుకున్నవారికి రూ.5లక్షలు మంజూరు చేయగా మిగిత రెండోవిడుతగా 5,600 కుటుంబాలలో రూ.4లక్ష ల,90వేలు వుండగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల రెండో విడుత అగడం జరిగిందని అన్నారు..ఇప్పటికైన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హుజురాబాద్ నియోజవర్గంలో రెండో విడుత దళిత బంధు రాని లబ్ధిదారులకు మంజూరు చేసి దళితుల ప్రక్షన కాంగ్రెస్ ప్రభుత్వం వుందని కోరినట్లు తెలిపారు.. ఇదే విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు తెలిపారు.....ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, మండల నాయకులు బండారి ప్రశాంత్, రాచపల్లి అశ్విన్, రాసపల్లి గణేష్, సిరికొండ రమేష్, రాచపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు..

కరీంనగర్‌నే రాష్ట్రానికి రెండో రాజధానిని చేయాలి

కరీంనగర్, నవంబర్ 5(నినాదం న్యూస్):
ఒకవేళ ప్రభుత్వం రాష్ట్రానికి రెండో రాజధానిని చేయాలనుకుంటే అది కరీంనగర్ జిల్లానే చేయాలని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డేమాక్రటివ్ ఫ్రాంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.మంగళవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,వరంగల్ జిల్లా ను రాష్ట్రానికి రెండో రాజధాని చేస్తామని చెప్పడం జరిగింది అన్నారు. ఒకవేళ అదే నిజమైతే కరీంనగర్ జిల్లాకే ఆ అర్హత ఉందన్నారు. ఉత్తర తెలంగాణకే కరీంనగర్ కేంద్ర బిందువుగా ఉందన్నారు. మెదక్ ,నిజాంబాద్, అదిలాబాద్, వరంగల్ జిల్లాలు కరీంనగర్ చుట్టూ ఉన్నాయన్నారు.భౌగోళికంగా చూసినప్పటికీ రాష్ట్రానికి రెండో రాజధాని కి కరీంనగర్ జిల్లా నే అనుకూలంగా ఉందన్నారు. వరంగల్ పక్కన ఒక ఖమ్మం మాత్రమే ఉందన్నారు.వరంగల్ ను రెండో రాజధాని చేస్తామనడం సరికాదన్నారు.తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందు కరీంనగర్ రే అన్నారు. ఇక్కడ అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కరీంనగర్ జిల్లాకే అన్యాయం జరిగిందన్నారు. జిల్లా నుండి నాలుగు ఐదు జిల్లాలకు పాలు, నీరు సరఫరా ఇక్కడి నుంచి వెళ్తుందన్నారు. రెండో రాజధాని అంశంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, , మాజీమంత్రి , కరీంనగర్ ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్,ఎంపీ వినోద్ కుమార్, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ లు స్పందించాలనీ, విషయంపై అభిప్రాయాలు చెప్పాలని కోరారు.కరీంనగర్ ప్రజలు కూడా ఆలోచించాలన్నారు. తెలంగాణ వచ్చినంక కరీంనగర్ కు స్మార్ట్ సిటీ మాత్రమే వచ్చింది అన్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు ఒకటి కూడా కరీంనగర్ రాలేదన్నారు.రాజకీయ పార్టీలు, బీసీ, ప్రజ సంఘాలు, నోరు విప్పి మాట్లాడాలి అన్నారు. రెండో రాజధాని అంశంపై ప్రజామిత్ర ప్రోగ్రాం ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ను త్వరలో ఏర్పాటు చేస్తానన్నారు. ఈ మీడియా సమావేశంలో బోయిన్పల్లి చంద్రయ్య, సిగిరి శ్రీధర్, నల్లల శ్రీనివాస్, ఉప్పులేటి లక్ష్మణ్, రవీందర్ యాదవ్, కొమురయ్య, చంద్రశేఖర్, రామ్ రెడ్డి, లు పాల్గొన్నారు.

కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన మైనారిటీ సెల్ చైర్మన్

కరీంనగర్, నవంబర్ 5(నినాదం న్యూస్):
మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడేంట్ కేటీఆర్ మా ప్రియతమ నేత రాహుల్ గాంధీ కి రాసిన బహిరంగ లేఖ లొ చేసిన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నగరంలోని సిటీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నేతల తో కలసి పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది రాహుల్ గాంధీ తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నీ గ

షుగర్‌ని కంట్రోల్ చేసే కూరగాయలు

ప్రస్తుత కాలంలో డయాబెటిస్ అనేది అతి పెద్ద ముప్పుగా మారింది. డయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా చాలామంది ఈ మహమ్మారితో బాధపడుతున్నారు. డయాబెటిస్ వచ్చిన వారి రక్తంలో షుగర్ లెవల్స్ హెచ్చు తగ్గులకు గురవుతాయి. దీంతో శరీర కణాలకు శక్తి అందక అలసటగా అనిపిస్తుంది. డయాబెటిస్ ఒక దీర్ఘకాలిక వ్యాధి. ఒక్కసారి వచ్చిందంటే, జీవితాంతం చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకునే ప్రయత్నాలు చేయాలి.

అయితే జీవన శైలి మార్పులు, చిన్నపాటి ఆహారపు అలవాట్లు పాటిస్తే వ్యాధి సోకే ముప్పు తగ్గు తుందని వైద్యులు సూచిస్తు న్నారు. ముఖ్యంగా డయాబెటిస్ రోగులకు డైట్ అనేది చాలా కీలకం. తీసుకునే ఆహారాన్ని బట్టి షుగర్ లెవల్స్ ఉంటాయి. తినకూడనవి తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతా యి. మధుమేహ వ్యాధికి ప్రధాన కారణం ఏంటో ఇప్పటి వరకు ఖచ్చితంగా తెలియదని డాక్టర్లు తెలిపారు. అయితే.. అనేక అధ్యయ నాలు, నివేదికలు కొన్ని కూరగాయ లు తీసుకోవడం వల్ల డయాబెటిస్ రోగులకు చాలా లాభాలు చేకురూ స్తాయని వెల్లడిం చాయి. తినే ఆహారంలో ఈ కూరగా యలు తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని నివేదికలు తెలిపాయి. ఈ కూరగా యల్లోని పోషకాలు షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తాయి. ఈ కూరగాయలు తక్కువ ధరకే లభిస్తాయి. ఇంతకీ ఆ కూరగా యలు ఏంటి..? వాటిని ఎలా తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.

షుగర్‌ని కంట్రోల్ చేసే కూరగాయలు.. టమాటా..

ఇంట్లో ఏ కూర చేసిన టమాటా ఉండాల్సిందే. టమాట లేకపోతే ఆ కూర వంటడం కుదరదన్న భావనలో చాలా మంది ఉంటారు. అలాంటి టమాట.. షుగర్ పేషంట్లకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. టమాటాల్లో లైకోపిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఈ యాంటీ ఆక్సెడెంట్ రక్తంలోని షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. టమాటాల్లోని విటమిన్ సి వల్ల ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. దీంతో.. డయాబెటిస్‌తో పోరాడే శక్తి మీకు వస్తుంది. టమాటను మీరు సలాడ్స్, కూరలు, జ్యూసుల రూపంలో తీసుకోవచ్చు.

సెలెరీ ఆకులు..

సెలరీ అనేది అపియాసి కుటుంబానికి చెందిన ఆకుకూర. ఇది అచ్చం కొత్తిమీరలా కనిపిస్తుంది. కానీ, కొత్తిమీర మాత్రం కాదు. సెలరీని పోషకాల గని అంటారు. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయ. విటమిన్ కె, సి, పొటాషియం, ఫోలెట్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. సెలెరీ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలోని షుగర్ లెవల్స్‌ని నియంత్రణలో ఉంచుతాయి. సెలెరీలో థైమాల్ అనే మూలకం ఉంది. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడం కీలక పాత్ర పోషిస్తుంది. దీంతో.. డయాబెటిస్ పేషంట్లు దీనిని తీసుకోవడం ఉత్తమం. సెలరీ ఆకుల్ని జ్యూస్‌గా చేసుకుని తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి.

గోరు చిక్కుళ్లు..

మనలో చాలా మంది గోరు చిక్కుళ్లని చాలా ఇష్టంగా తింటారు. గోరు చిక్కుడులో ప్రొటీన్లు చాలా అధికంగా ఉంటాయి. స్వల్పంగా పిండి పదార్థాలు, పీచు పదార్థాలు ఉంటాయి. అంతేకాకుండా అనేక ఖనిజ లవణాల్ని గోరు చిక్కుడు కలిగి ఉంది. దీంతో డయాబెటిస్‌తో బాధపడేవారికి గోరు చిక్కుళ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రక్తంలోని చక్కెర స్థాయిని ఇది అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా గోరు చిక్కుడులో గ్లైకోన్యూట్రియెంట్లు ఉన్నాయి. ఇవి శరీరంలో షుగర్ లెవల్స్‌ని కంట్రోల్‌లో ఉంచుతాయి. అంతేకాకుండా దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. దీంతో.. డయాబెటిస్ పేషంట్లకు గోరు చిక్కుళ్లు సూపర్ ఫుడ్ అని చెప్పొచ్చు.

కూరగాయలు కూడా..

వీటితో పాటు మరికొన్ని కూరగాయల్ని మీ ఆహారంలో చేర్చుకుంటే డయాబెటిస్ ముప్పు తగ్గుతుంది. తోట కూర, బచ్చలి కూర, పాల కూర వంటి ఆకుకూరలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో.. మధుమేహ రోగులు వీటని తినే ఆహారంలో తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆకుకూరలతో పాటు ఆస్పగగస్ (శతావరి), బెండకాయ, మష్రూమ్స్ వంటివి తీసుకున్న ఉత్తమ ఫలితాలు ఉంటాయి. బెండకాయల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. బెండకాయలో ఉండే ఫైబర్.. రక్తంలోని షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తాయని అధ్యయనాలు వెల్లడించాయి.

వీటిని కూడా పాటించాల్సిందే..

మనిషికి నిద్ర ఎంతో కీలకం. ఉదయాన్నే నిద్రలేచి.. రాత్రి త్వరగా నిద్రపోవడం వల్ల డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. రోజూ కనీసం 7 గంటలు నిద్ర పోతే వ్యాధి రిస్క్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం సమయంలో నిద్రించడం వల్ల కఫా దోషం పెరుగుతుందని, సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం నిద్రపోకూడదని నిపుణులు చెబుతున్నారు. మంచి నిద్రతో పాటు.. ప్రతి రోజూ ఆహారం తిన్న తర్వాత కొద్ది సేపు నడిస్తే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నాయి. ఇలా చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. రోజుకు రెండుసార్లు తలస్నానం చేస్తే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు శరీర దుర్వాసన తగ్గుతుంది. ఆ తర్వాత వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. అంతేకాకుండా వేడి నీటితో స్నానం చేస్తే రక్త ప్రసరణ మెరుగుపడి.. షుగర్ లెవల్స్ తగ్గుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

గమనిక..

ఇది సోషల్ సమాచారం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించాం. వ్యక్తుల ఆరోగ్యాన్ని బట్టి ఫలితాలుంటాయి. వీటిని పాటించేముందు.. సంబంధిత నిపుణుడిని సంప్రదించడం శ్రేయస్కరం. అలాగే, హెల్తీ లైఫ్ స్టైల్, సరైన ఆహారం కూడా తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఎంతో మేలు.

అవని

మధుమేహానికి మందు.. మెంతి కూర

మెంతులు ఆరోగ్యానికి ఎంత మంచివో మెంతి కూర కూడా అంతే ప్రయోజనకరమైంది. మెంతికూరలో ఉండే ఫైబర్ కారణంగా వారంలో రెండు సార్లు మెంతి కూర తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అజీర్తి, కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలతో బాధపడేవారికి ఇది అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఈ చలికా లంలో శరీరాన్ని వేడిగా ఉంచుకోవాలి. దీని వల్ల ఇమ్యూనిటీ పెరిగి హెల్దీగా ఉంటాం. మెంతికూర తినడం వల్ల శరీరంలో వేడి పెరుగుతుంది. ఇందులో బాడీకి అవసరమైన విటమిన్స్, ఖనిజాలు, ఫైబర్ అందుతుంది. మెంతిఆకులలో ఉండే కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ డి, ఫైబర్ కారణంగా ఆరోగ్యం మెరుగుపడుతుంది. ముఖ్యంగా మెంతిఆకుల ఆహారం గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ సులభంగా కరుగుతుంది. ఇందులో ఉండే ఫైబర్ కారణంగా వారంలో రెండు సార్లు మెంతి కూర తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అజీర్తి, కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలతో బాధపడేవారికి ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మెంతి కూరలోని పోషకాలు శరీరంలోని విషవ్యర్థాలను బయటకు పంపించడంలో దోహదం చేస్తాయి. దాంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మెంతికూరలోని పోషకాలు చర్మంపై ముడతల్ని దూరం చేస్తాయి. చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. శరీరంలో హార్మోన్ బ్యాలెన్స్ చేయడంలో మెంతికూర అద్భుతంగా పనిచేస్తుంది. పీరియడ్స్ సమస్యల్లో కూడా మెంతికూర ఉపశమనం కల్గిస్తుంది. మెంతికూరలో ఉండే ఫైబర్ కారణంగా వారంలో రెండు సార్లు మెంతి కూర తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అజీర్తి, కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలతో బాధపడేవారికి ఇది అద్భుతంగా పనిచేస్తుంది. క్రమంగా బరువు తగ్గించేందుకు కూడా ఉపయోగపడుతుంది. మధుమేహం ఉన్నవారికి మెంతి కూర దివ్యౌషధంగా భావిస్తారు. రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ వ్యాధిగ్రస్థులకు మంచిది.

మతిమరుపుకు అల్లంతో చికిత్స...

అల్లం సహజ ఔషధం. అందుకే అనేక రోగాల నివారణకు ఆయుర్వేద ఔషధంగా దీనిని వినియోగిస్తుం టారు. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. పచ్చిగా నమలవచ్చు లేదంటే దీని రసాన్ని కూడా సేవించవచ్చు. అల్లం టీ కూడా తయారు చేసి తాగవచ్చు. అల్లంలోని జింజెరాల్ అనే సమ్మేళనం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో విటమిన్ బి3, విటమిన్ బి6, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫోలేట్, రైబోఫ్లావిన్, నియాసిన్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. అల్లంలోని ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది కడుపు సంబంధిత సమస్యలను నివారిస్తుంది. తద్వారా గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది. అల్లంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు సహజంగా రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. చర్మాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి. చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుస్తుంది. అల్లం బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కొవ్వును తగ్గించడంలో సహకరిస్తాయి. అల్లం జలుబు, దగ్గును నివారించడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇది వేడిని ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అల్లం తీసుకోవడం మధుమేహ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆర్థరైటిస్ రోగులకు అమృతంలా పనిచేస్తాయి. అల్లం తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు అల్జీమర్స్ వంటి మానసిక వ్యాధులను నివారిస్తాయి.

మార్కెట్

మార్కెట్లోకి రాయల్ ఎన్ ఫీల్డ్ బేర్ 650 బైక్

రూ.3.39 లక్షల నుంచి ధర ప్రారంభం..!

తాజాగా భారత్ మార్కెట్లోకి రాయల్ ఎన్‌ఫీల్డ్ బేర్ 650 మోటారు సైకిల్ ఆవిష్కరించింది. దీని ధర రూ.3.39 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై టాప్ హై ఎండ్ బైక్ రూ.3.59 లక్షల (ఎక్స్ షోరూమ్) లకు లభిస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇంటర్‌సెప్టర్ 650 మాదిరిగానే 650సీసీ ప్లాట్‌ఫామ్‌పై రూపుదిద్దుకున్నది. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇంటర్‌సెప్టర్ 650లో వలే చేసిస్, ఇంజిన్ ఒక్కటే. సస్పెన్షన్, వీల్స్ మాత్రం డిఫరెంట్. రాయల్ ఎన్‌ఫీల్డ్ బేర్ 650 మోటారు సైకిల్ ఫ్రంట్‌లో 19-అంగుళాల స్పోక్డ్ వీల్, రేర్‌లో 17-అంగుళాల వీల్ ఉంటాయి. రాయల్ ఎన్ ఫీల్డ్ స్క్రాంబ్లర్‌లో మాదిరిగా 43 ఎంఎం షోవా యూఎస్డీ ఫోర్క్ విత్ 130 ఎంఎం ట్రావెల్ ఉంటుంది. రేర్‌లో 115 ఎంఎం న్యూ షాక్ అబ్జార్బర్స్, ఎంఆర్ఎఫ్ నైలోరెక్స్ టైర్స్ విత్ బ్లాక్ ప్యాటర్న్స్ ఉంటాయి. ముందు 320 ఎంఎం డిస్క్, రేర్‌లో 270 ఎంఎం డిస్క్ అమర్చారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇంటర్‌సెప్టర్ 650లో మాదిరిగానే వైడ్ హ్యాండిల్ బార్, డ్యుయల్ చానెల్ బట్ స్విచ్చబుల్ ఏబీఎస్, ఫుల్ ఎల్ఈడీ లైటింగ్, సర్క్యులర్ టీఎఫ్టీ డిస్ప్లే, యూఎస్బీ టైప్ సీ చార్జింగ్ పోర్ట్ కూడా ఉంటాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ బేర్ 650 మోటారు సైకిల్ ఆయిల్ అండ్ ఎయిర్ కూల్డ్ 648సీసీ పార్లల్ ట్విన్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 7150 ఆర్పీఎం వద్ద 47 హెచ్పీ, 5150 ఆర్పీఎం వద్ద 56.5 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఈ మోటారు సైకిల్ 6-స్పీడ్ గేర్ బాక్స్ తో వస్తోంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ బేర్ 650 మోటారు సైకిల్ ఐదు రంగులు - వైల్డ్ హానీ, పెట్రోల్ గ్రీన్, గోల్డెన్ షాడో, బ్రాడ్ వాక్ వైట్, టూ ఫోర్ నైన్ రంగుల్లో లభిస్తుంది. ఈ నెల 10 నుంచి బుకింగ్స్, టెస్ట్ రైడ్స్ ప్రారంభం అవుతాయి.

ఎక్సైడ్ ఇండస్ట్రీస్, జెన్ టెక్, తాజ్ జీవీకే, రేమండ్ ఫలితాలు

ఆటో, టెలికం రంగ బ్యాటరీల తయారీ దిగ్గజం ఎక్సైడ్ ఇండస్ట్రీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జులై-సెప్టెంబర్(క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 14 శాతం క్షీణించి రూ. 233 కోట్లకు పరిమితమైంది. అధిక వ్యయాలు, నిల్వలు ప్రభావం చూపాయి.

గతేడాది(2023-24) ఇదే కాలంలో రూ. 270 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 4,372 కోట్ల నుంచి రూ. 4,450 కోట్లకు స్వల్పంగా బలపడింది. అయితే మొత్తం వ్యయాలు సైతం రూ. 4,044 కోట్ల నుంచి రూ. 4,158 కోట్లకు పెరిగాయి. తయారీ వ్యయాలు, నిల్వల పద్దు రూ. 107 కోట్ల నుంచి రూ. 229 కోట్లకు పెరిగింది. కాగా.. ద్విచక్ర, కార్ల విభాగాలలో రీప్లేస్‌మెంట్ మార్కెట్ నుంచి భారీ డిమాండ్ కనిపిస్తున్నట్లు ఎక్సైడ్ పేర్కొంది. ఇండస్ట్రియల్- యూపీఎస్, సోలార్ విభాగంలోనూ డిమాండ్ నెలకొన్నప్పటికీ హెమ్ యూపీఎస్ విభాగం మందగించినట్లు వెల్లడించింది.

జెన్ టెక్నాలజీస్...

ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జెన్ టెక్నాలజీస్ ఆదాయం రూ. 64 కోట్ల నుంచి రూ. 242 కోట్లకు పెరిగింది. లాభం రూ. 17 కోట్ల నుంచి రూ.65 కోట్లకు ఎగిసింది. ప్రథమార్థానికి సంబంధించి ఆదాయం రూ. 196 కోట్ల నుంచి రూ. 496 కోట్లకు, లాభం రూ. 64 కోట్ల నుంచి రూ. 139 కోట్లకు పెరిగింది. సెప్టెంబర్ 30 నాటికి తమ ఆర్డర్ బుక్ రూ. 957 కోట్ల స్థాయిలో పటిష్టంగా ఉందని సంస్థ సీఎండీ అశోక్ అట్లూరి తెలిపారు.

తాజ్ జీవీకే... ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో తాజ్ జీవీకే హోటల్స్ అండ్ రిసార్ట్స్ ఆదాయం రూ. 107 కోట్లుగా, లాభం సుమారు రూ. 20 కోట్లుగా (స్టాండెలోన్ ప్రాతిపదికన) నమోదైంది. క్రితం క్యూ2లో ఆదాయం రూ. 90 కోట్లు కాగా, లాభం రూ. 11 కోట్లు. తాజ్ డెక్కన్ హోటల్ పునరుద్ధరణ పనులు పూర్తవడంతో రాబోయే త్రైమాసికాల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించగలమని సంస్థ చైర్మన్ జీవీకే రెడ్డి తెలిపారు. బెంగలూరులోని యెలహంకలో నిర్మిస్తున్న 253 గదుల తాజ్ హోటల్‌ను 2026 ఆర్థిక సంవత్సరం ఆఖరు నాటికి ప్రారంభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. రూ.1 కోటి కంటే ఖరీదైన వాచ్ ధరించిన మార్క్

రేమండ్... రేమండ్ లిమిటెడ్ సెప్టెంబర్ త్రైమాసికానికి రూ.59 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.161 కోట్లతో పోల్చి చూస్తే 63 శాతం తగ్గిపోయింది. మొత్తం ఆదా యం క్రితం ఏడాది ఇదే కాలంలో ఉన్న రూ.512 కోట్ల నుంచి రెట్టింపునకు పైగా పెరిగి రూ.1,101 కోట్లకు చేరింది. రియల్ ఎస్టేట్, ఇంజనీరింగ్ వ్యాపారాల్లో మంచి వృద్ధిని చూసినట్టు సంస్థ చైర్మన్, ఎండీ గౌతమ్ హరి సింఘానియా ప్రకటించారు. థానేలో రిటైల్ స్పేస్ ప్రాజెక్ట్ పార్క్ అవెన్యూని ప్రారంభించినట్టు చెప్పారు.

రూ. 34కే బియ్యం.. మళ్లీ భారత్ బ్రాండ్ సేల్స్

అధిక ధరల నుండి వినియోగదారులకు ఉపశమనం కలిగించేందుకు.. కేంద్ర ప్రభుత్వం మంగళవారం రెండవ దశ భారత్ బ్రాండ్ కింద సబ్సిడీ ధరలకు గోధుమ పిండి, బియ్యం విక్రయాలను ప్రారంభించింది. ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్, కేంద్రీయ భండార్, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా విక్రయాలు జరగనున్నాయి. భారత్ బ్రాండ్ కింద కేజీ గోధుమ పిండి ధర రూ. 30 కాగా.. బియ్యం రూ. 34వద్ద అందుబాటులో ఉన్నాయి. గతంలో గోధుమ పిండిని రూ. 27.5కు, బియ్యాన్ని రూ. 29కే విక్రయించారు. అయితే ఇప్పుడు ఈ ధరలు కొంత పెరిగాయి. అయితే ప్రభుత్వం లక్ష్యం వ్యాపారం కాదని, మార్కెట్ ధరల కంటే తక్కువకు అందించడమే అని, ఫేజ్-2 ప్రారంభించిన సమయంలో కేంద్ర మంత్రి 'ప్రహ్లాద్ జోషి' తెలిపారు. గోధుమ పిండి, బియ్యం రెండూ కూడా 5 కేజీలు, 10 కేజీల ప్యాకెట్ల రూపంలో లభిస్తాయి. తక్కువ ధరకే గోధుమ పిండి, బియ్యాన్ని సరఫరా చేయడానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్సీఐ) నుంచి 3.69 లక్షల టన్నుల గోధుమ, 2.91 లక్షల బియ్యాన్ని సేకరించినట్లు ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ స్టాక్ ఉన్నంత వరకు విక్రయాలు జరుగుతాయి, అవసరమైతే ఇంకా ఎక్కువ కేటాయిస్తామని పేర్కొన్నారు. ప్రజలు కోరుకుంటే గోధుమ పిండి, బియ్యాన్ని మరింత చిన్న ప్యాకెట్ల రూపంలో కూడా అందించడానికి సిద్ధమని ప్రహ్లాద్ జోషి అన్నారు. మునుపటి దశలో కేంద్రం.. 15.20 లక్షల టన్నుల గోధుమ పిండిని, 14.58 లక్షల టన్నుల బియ్యం (అక్టోబర్ 2023 నుంచి జూన్ 30, 2024 వరకు) పంపిణీ చేసినట్లు సమాచారం.

స్టాక్ మార్కెట్లలో స్మార్ట్ రికవరీ.. కానీ రిలయన్స్...

హెచ్‌డీఎఫ్సీ బ్యాంకులకు నష్టాలు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ట్రేడింగ్ లో స్మార్ట్ రికవరీ సాధించాయి. తద్వారా సోమవారం నష్టాల నుంచి కొంత బయట పడ్డాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 694 పాయింట్ల లబ్ధితో 79,476.63 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్ కనిష్ట స్థాయిల నుంచి సెన్సెక్స్ 1100 పాయింట్లు పుంజుకున్నది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 218 పాయింట్లు పుంజుకుని 24,200 మార్కును దాటేసి 24,213 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ-30లో సగానికంటే తక్కువ స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. అదానీ పోర్ట్స్ 1.39 శాతం, ఐటీసీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్ టెల్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ నష్టపోయాయి. మరోవైపు జేఎస్ డబ్ల్యూ స్టీల్ 1.62 శాతం, టాటా స్టీల్, ఇండస్ఇండ్ బ్యాంక్, హెచ్సీఎల్ టెక్, టాటా మోటార్స్ పుంజుకున్నాయి. అలాగే ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ -50లో 31 స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. జేఎస్డబ్ల్యూ స్టీల్ 1.79 శాతం, హిందాల్కో ఇండస్ట్రీస్, టాటా స్టీల్, హెచ్సీఎల్ టెక్, టాటా మోటార్స్ లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.62 శాతం, భారతీ ఎయిర్ టెల్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్ నష్టపోయాయి. నిఫ్టీ-50లో మెటల్ ఇండెక్స్ 1.15 శాతం, ఆటో, ఫార్మా, ఐటీ, పీఎస్ యూ బ్యాంకు, హెల్త్ కేర్, కన్జూమర్ డ్యూరబుల్స్ లాభ పడ్డాయి. నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ, మీడియా, రియాల్టీ, కేంద్ర ప్రభుత్వ రంగ చమురు సంస్థలు నష్టపోయాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్-100 ఇండెక్స్ 0.18 శాతం, నిఫ్టీ మిడ్ క్యాప్-100 ఇండెక్స్ 0.04 నష్టపోయాయి.

షియోమీ ఇండియా ప్రెసిడెంట్‌గా మురళీకృష్ణన్ రాజీనామా

చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ అనుబంధ షియోమీ ఇండియా అధ్యక్షుడు బీ మురళీకృష్ణన్ వైదొలగనున్నారు. ఈ ఏడాది చివరికి అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటారని షియోమీ ఇండియా మంగళవారం తెలిపింది. ఆరేండ్ల పై చిలుకు షియోమీ ఇండియాలో పని చేసిన మురళీకృష్ణన్ అకడమిక్ రీసెర్చ్ వైపు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్ పట్టా అందుకోవాలని మురళీకృష్ణన్ భావిస్తున్నారు. 'టెక్నాలజీ ప్లాట్‌ఫామ్స్‌పై కన్జూమర్ బిహేవియర్' అనే అంశంపై ఆయన అధ్యయనం కేంద్రం కానున్నది. అయితే షియోమీ ఇండియా అధ్యక్షుడిగా వైదొలిగినా కంపెనీకి ఇండిపెండెంట్ స్ట్రాటర్జిక్ అడ్వైజర్‌గా మద్దతునిస్తారని షియోమీ ఇండియా తెలిపింది. 2018లో షియోమీ ఇండియాలో మురళీకృష్ణన్ చేరారు. నాటి నుంచి 2022లో కంపెనీ ఇండియా ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందడానికి ముందు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సహా పలు పోస్టుల్లో పని చేశారు. ఇండియాలో షియోమీ బ్రాండ్ విస్తరణలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఇటీవలే షియోమీ ఇండియా పదో వార్షికోత్సవాన్నిపూర్తి చేసుకున్నది. గతేడాది షియోమీ ఇండియా నుంచి మను కుమార్ జైన్ వైదొలిగిన తర్వాత నిష్క్రమించిన వారిలో మురళీకృష్ణన్ రెండో వ్యక్తి. అయితే మురళీకృష్ణన్ వారసుడెవరు అన్న విషయం మాత్రం షియోమీ ఇండియా వెల్లడించలేదు.

హత్య కేసును నీరుకారుస్తున్నారు

- కేసు నుండి నిందితులను తప్పించే ప్రయత్నం
- డబ్ల్యూజేఐ నేతలతో కేంద్ర మంత్రిని కలిసిన ఇల్లందు బాధిత విలేకరి సుదర్శన్

కరీంనగర్, నవంబర్ 5(నినాదం న్యూస్):
తనను హత్య చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులను అరెస్టు చేసే విషయంలో పోలీసులు విచారణ పేరిట కాలయాపన చేస్తున్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల విలేఖరి నిట్ట సుదర్శన్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తెచ్చారు.ఈ కేసులో తనకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేకుండా పోయిందన్నారు. తనపై జరిగిన హత్యోదంతంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టే విధంగా సంబంధిత ఉన్నతాధికారులకు సూచన చేయాలని సుదర్శన్ కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. మంగళవారం బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు న్యాలకొండ అనిల్ రావ్, తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్, టి సత్యనారాయణ, దారం జగన్నాథరెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ, మొగురం రమేష్ తదితరులతో ఆయన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు.అక్టోబర్ 17న తనపై జరిగిన దాడికి సంబంధించి సూత్రాదారుల్లో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు , రౌడీ షీటర్లు, డీఎస్పీ సమీప బంధువు ఉండడంతో కేసును నీరుగార్చేందుకు శత విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయని సుదర్శన్ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.స్థానిక డీఎస్పీ మొదటి నుండి కేసును నీరుగార్చేందుకు, నిందితులను కేసు నుండి తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు. ఎమ్మెల్యేసమీప బంధువు నాగేశ్వరరావు, అనుచరుడు ఆముదాల ప్రసాద్ ఈ కేసులో ఏ-8 గా ఉన్న విషయాన్ని బాధితుడు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. తనపై దాడికి సంబంధి స్పష్టమైన ఆధారాలు వీడియో ఫుటేజ్ రూపంలో ఉన్నప్పటికీ,అందులో కొందరిని కేసులో పేర్కొనకుండా డీఎస్పీ కిందిస్థాయి పోలీసులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు. తనపై దాడికి పాల్పడిన వారిపై హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ బాధ్యత డిఎస్పీపై ఉన్నప్పటికీ, ఆయన ఆ బాధ్యతను విస్మరించారని అన్నారు.ఈ విషయంలో నిష్పాక్షిక విచారణ జరిగేలా చూసేందుకు, సంబంధిత అధికారులతో మాట్లాడతానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సుదర్శన్ తో పాటు, డబ్ల్యూజేఐ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

పెద్దపల్లి, నవంబర్ 5(నినాదం న్యూస్):
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి అన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెండింగ్ డిఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మంగళవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ,పెండింగ్ లో ఉన్న వివిధ రకాల బిల్లులు చెల్లించాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకుని అమలు చేయాలని,డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో చోటు కల్పించిందని, అధికారంలోకి వచ్చినప్పటికీ ఇప్పటి వరకు తమ డిమాండ్లు కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నవంబరు 22లోగా హామీలను నెరవేర్చని పక్షంలో 23న భాగ్యనగరంలో ఇందిరాపార్కు వద్ద రాష్ట్రస్థాయి ధర్నాగ్రహ దీక్ష చేపట్టడం జరుగుతుందని సునిల్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టరు అరుణశ్రీకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎలగం కనుకయ్య,వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అనిల్ ప్రసాద్,సతీష్ కుమార్,గణేష్, రమేష్ బాబు,శ్రీనివాస్,వీరస్వామి,రాజేష్,

మహేందర్,చంద్రశేఖర్,రాజేశ్వర్ రెడ్డి, జిల్లా శాఖ పక్షాన గౌరవ అధ్యక్షులు విజేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఉమాపతిరెడ్డి,అసోసియేట్ అధ్యక్షులు జగన్, రాజేశ్వర్ రావు,కార్యదర్శి నరేష్ రెడ్డి,మహిళా ఉపాధ్యక్షులు పుష్పాలత,జిల్లా మహిళా ప్రముఖ్ సుమిత్ర,వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల హామీలు అమలు చేయాలి

- మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి
- సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

పెద్దపల్లి, నవంబర్ 05(నినాదం న్యూస్):
రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రావు డిమాండ్ చేశారు. అలాగే వేతనాలు పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేసి, బకాయి వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ఒక్క రోజు దీక్షలు నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతీ కార్మికుల పర్మినెంట్, వేతనాల పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు తదితర డిమాండ్ల సాధనకై రాష్ట్రంలో 34 రోజుల సమ్మె సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సమ్మెకు మద్దతు ప్రకటించిందని,మల్టీ పర్పస్ విధానం రద్దుచేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ఎత్తి చూపించారని గుర్తు చేశారు.పంచాయతీ కార్మికుల అధికారం చేపట్టి 11 నెలలు కావస్తున్నా పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బకాయి వేతనాలకు బడ్జెట్ కేటాయించినప్పటికీ అనేక పంచాయితీలలో కార్మికులకు వేతనాలపై చర్యలు చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు జరుగుతాయని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న పంచాయతీ కార్మికులకు నిరాశే ఎదురైందని, అసంతృప్తితో ఉన్న పంచాయితీ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని ఒక్కరోజు దీక్షలు చేపట్టడం జరిగిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో పంచాయితీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పంచాయతీ కార్మికుల సేవలను గుర్తించి సమస్యలు పరిష్కరించి మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో నవంబర్ 20 తర్వాత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిపెల్లి రవీందర్,ఎండి కాజా ఉపాధ్యక్షులు అశోక్, లచ్చయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి గౌసోద్దీన్,శ్రీనివాస్ ,అంబాల,లక్ష్మణ్,రాజయ్య,వైద్య సంపత్ రెడ్డి మల్ల నాగేశ్వర్ నాగరాజు ముస్తఫా,రవి,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ మండల అభివృద్ధికి కృషి

సుల్తానాబాద్,నవంబర్ 05 (నినాదం న్యూస్):
సుల్తానాబాద్ మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావులు స్పష్టం చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యా లయంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్య క్షుడు అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మా ర్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ను ఎంపీడీవో, అధికారులు, ఈజీఎస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గతంలో స్థాని క సంస్థల్లో ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన ఉన్న అనుభవంతో మండల అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని అన్నయ్య గౌడ్, ప్రకాష్ రావు లు తెలిపారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో గ్రామాల్లో సమస్యల ను ఎప్పటికప్పుడు పరిష్కా రానికి, మౌలిక సదుపాయాలకల్పనకు,అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్,ఎంపీడీవో దివ్య దర్శనరావు, ఈజీఎస్ ఏపిడి సత్యనారాయణ, విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, అంబుడ్స్ మెన్ శివప్రసాద్, ఎంపీఓ సమ్మిరెడ్డి, ఏపీవో మల్లీశ్వరి, ఈజీఎస్ ఎస్ఆర్ పి, కార్యాలయ సూపరిండెంట్ ఫక్రుద్దీన్, బాబా సాహెబ్, సిబ్బంది పాల్గొన్నారు.

కుల గణన సర్వేలో భాగస్వాములు కావాలి

- కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

కరీంనగర్, నవంబర్ 5(నినాదం న్యూస్):
రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఆరో తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వే లో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, లోకసభలో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన ను చేపడుతున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. 6వ తేదీ నుంచి ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్న ఈ సర్వే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలపై నిర్వహించనున్న సమగ్ర సర్వే వల్ల ప్రజానీకానికి మరింత మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరికీ అన్యాయం జరుగదని, సమన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రతి ఇంటి నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు. సర్వే అధికారుల ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని, సమగ్ర సమాచారాన్ని నమోదు చేయించాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని ఆయన కోరారు.

పత్తిపాకలో మొక్కలు నాటిన యూత్ యువశక్తి సభ్యులు

ధర్మారం నవంబర్ 5 (నినాదం న్యూస్):
ఈరోజు పత్తిపాక గ్రామంలో యువశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది.మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్ గారు మాజీ డైరెక్టర్ నరసింగం గారు గ్రామ కారోబారి రవి గారు మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు శేఖర్ గారు యూత్ వ్యవస్థాపకులు మహేష్ అధ్యక్షులు రాకేష్ సోను బైరి మహేష్ యూత్ సభ్యులు ఇర్ఫాన్ అక్షయ్ రఘువర్ధన్ రిషి గ్రామ యువకులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి లాన్ టెన్నిస్ ఎంపికల పోటీలు

మంథని టౌన్ నవంబర్ 05 (నినాదం న్యూస్) :
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా సెక్రెటరీ కొమురోజ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మంగళవారం ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి లాన్ టెన్నిస్ ఎంపికల పోటీలను మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ సహకారంతో త్వరలోనే మంథనిలో సింథటిక్ కోర్టును ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు చేపడతామని తెలిపారు. క్రీడాకారులందరూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికై ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. ఈ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 50 మంది క్రీడాకారులుపాల్గొనగ అండర్ 14 విభాగంలో పి .ఆరాధ్య, ఎస్ .హన్సిత, డి . సాయి దివ్య మనస్విని, ఎస్. ఈక్షిత, కే. శ్రేయాన్స్, ఎం . ఆశ్విజ్, టి . రాజ్ కుమార్, అండర్ 17 విభాగంలో టీ .హాసిని, కే .జ్యోతి, డి .అమూల్య, పి. వర్షిత, డి .సాయినిలాక్షిత్, సిరాజ్,ఎస్. సాత్విక్, పి.సరూన్, ఎంపికైనట్లు కొమరోజ్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాంబట్ల సంతోషిని, కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, లాన్ టెన్నిస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొజ్జ విజయకుమార్, సంయుక్త కార్యదర్శి సుంకరి జగదీష్, వల్లంబట్ల శ్రీనివాస్, జై .శ్రీ విష్ణు, పి .వినోద్, అట్టెం కిరణ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ జాఫర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

పెద్దపల్లి,నవంబర్ 05(నినాదం న్యూస్):
పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్,ఎల్లమ్మ చెరువు సమీపంలోని శ్రీ మడలేశ్వర స్వామి గుడి పక్కన నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళలు భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలుపోసి నాగదేవతను పూజించారు.నాగుల చవితి పండుగ సందర్భంగా భక్తులు, మహిళలు,నాగదేవతకు పుట్టలో ఆవు పాలు,కొబ్బరికాయలు,పూలు, పండ్లు, పవిత్రమైన భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

జిల్లా బ్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బందెల మురళి

బెల్లంపల్లి నవంబర్ 5 (నినాదం న్యూస్):
మంచిర్యాల జిల్లా బ్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల మురళి ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు మంగళవారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా సుధాకర్,ప్రధాన కార్యదర్శిగా ఎండి తాజుద్దీన్,కోశాధికారిగా ఎండి సర్వర్ మియా,సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా రాజ మౌళి, గౌరవ అధ్యక్షులుగా యశ్వంత రావు, సలహాదారునిగా పీర్ మహ్మద్, సలీం లను ఎన్నుకున్నట్లు సబ్యులు తెలిపారు.

7 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీనం

బెల్లంపల్లి నవంబర్ 5 (నినాదం న్యూస్):
మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న సుమారు7క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి స్వాదీనం చేసుకున్నారు.మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేకల మండి ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్,ఎస్ఐ లచ్చన్న లు తమ సిబ్బందితో అనుమానస్పదంగా వెళుతున్న ట్రాలీని ఆపి తనిఖీ చేయగా పిడిఎస్ రైస్ లభించాయని పోలీసులు తెలిపారు.అక్రమంగా మహారాష్ట్ర కు తరలిస్తున్న పిడిఎస్ రైస్ ను,సరఫరా చేసే టిఎస్27టి3167 నంబర్ గల ట్రాలిని స్వాధీన పరుచుకొని మందమర్రి విద్యానగర్ కు చెందిన నిందితుడు మోటం రాజు ను అదుపులోకి తీసుకొని మందమర్రి పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు.స్వాధీన పర్చుకున్న పిడిఎస్ రైస్ విలువ సుమారు 21వేల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

వార్డులో సిసి డ్రైన్ రోడ్డు పనులు ప్రారంభం

బెల్లంపల్లి నవంబర్ 5 (నినాదం న్యూస్):
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని13వ వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు,డ్రైన్ ల నిర్మాణానికి వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన ఇటీవల నిధులు మంజూరు చేసినట్లు కౌన్సిలర్ తెలిపారు.ఎమ్మల్యే ఆదేశాల మేరకు వార్డులోని గంగారం నగర్ లో 3లక్షలతో డ్రైన్ పనులు,అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో పాడైపోయిన రోడ్లకు కౌన్సిలర్ పర్యవేక్షణలో ఆయనే స్వయంగా దగ్గరుండి పూర్తిస్థాయిలో సిసి రోడ్లు వేయించారు.

నాగమ్మ.. చల్లగా చూడమ్మా!

-భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 05(నినాదం న్యూస్):
పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుట్టల వద్ద పాలు పోసి భక్తి ప్రభాత్తులు చాటుకున్నారు. పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల పరిధిలో మంగళవారం నాగులమ్మ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నాగులమ్మను దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పుట్టల వద్ద పాలు పోసి పూజలు చేశారు. మంథని, గాజులపల్లి, బోయిన్ పేట నాగులమ్మ ఆలయాలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సందడిగా మారాయి.

కారు టూ వీలర్ ఢీకొని వ్యక్తి మృతి

ధర్మారం నవంబర్ 5 (నినాదం న్యూస్). మండలంలోని కటికనపల్లి రాజీవ్ రహదారిపై గల స్టేజి వద్ద అదే గ్రామానికి చెందిన పెసరి స్వామి తన ద్విచక్ర వాహనంపై రోడ్డును దాటుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారు ఢీ కొనగా స్వామి అప్పటికక్కడే చనిపోయారు . కారు ఎవరిదని విషయం ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పుడ ఏర్పాటుకు కృషి చేస్తా

సుల్తానాబాద్, నవంబర్ 05 (నినాదం న్యూస్):
పుడ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ము నిసిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అ భయ మిచ్చారు. మంగళవారం మండలంలోని చైన్ పర్సన్ నివాసంలో పుడ ఏర్పాటుకు మున్సి పాలిటీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి తీర్మా నం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లుకు పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సాధన కమిటీ వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా జుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ పుడ ఏర్పా టుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. త్వ రలో మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశ నిర్వహించి, పుడా ను బలపరుస్తూ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూషణ వేణి రమేష్ గౌడ్, బొం కూరు సురేందర్, బొడ్డుపల్లి రామ్మూర్తి, కల్లెపల్లి రవి, తాళ్లపల్లి అంజయ్య, రాజేందర్, అజయ్ కు మార్ తదితరులు పాల్గొన్నారు.

బాలూడి కిడ్నాప్ కేసులో ముగ్గురు అరెస్ట్

కరీంనగర్, నవంబర్ 4(నినాదం న్యూస్): గత నెల 27న కిడ్నాప్ గురైన రెండున్నర సంసత్సరాల బాలుడిని కిడ్నాప్ చేశారు. బాలుని తల్లి షేక్ రేవా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు వన్ టౌన్ సిఐ కోటేశ్వర్ తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు సిఐ స్పెషల్ టీమ్ ఏర్పాటు చేశారు.ఎస్ఐ రాజన్న ,పిసి కుమార్ ,పిసి భాషీర్ ఆద్వర్యం లో ప్రత్యేక టీం ఏర్పాటు చేయగా నిందుతులను టవర్ సర్కిల్ వద్ద పిల్లలేని దంపతులకు అమ్ము చుండగా ముగ్గురు వ్యక్తులను పట్టుకొన్న పోలీసులు మరో వ్యక్తి పరారిలో వున్నాడు. స్థానిక చాకలి వాడకు చెందిన దాసరి స్వరూప , మోతె కృష్ణ అను వారు బాలుణ్ణి తల్లి వద్దనుండి కిడ్నప్ చేసి సాధనావేణి బొజ్జ, లలియాస్ లతా సాధనావేణి రమేష్ అను దంపతులకు 50,000/- రూపాయాలకు అమ్మినారు. సోమవారం రోజున నిందితులు బాలున్ని అమ్ముచుండగా అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు మేతేకృష్ణ పరారిలో వున్నాడని సిఐ బిళ్ళ కోటేశ్వర్ తెలిపారు.

దివ్యాంగుల నిర్ధారణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 05(నినాదం): పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని కలెక్టర్ శ్రీహర్ష మంగళవారం పరిశీలించారు. దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కోసం ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను 3 అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్నారు. అర్హత మేరకు అవసరమైన ఉపకారణాలు అందేలా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ శ్రీ హర్ష పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు చేయాలన్నారు. అనంతరం కమాన్ పూర్ మండలం పేరపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, మార్కెట్ సెక్రటరీ పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ముమ్మరంగా
టీడీపీ సభ్యత్వ నమోదు

జిల్లా టిడిపి నాయకుడు కేతినేని హరీష్

ఖమ్మం, నవంబర్ 05 (నినాదం న్యూస్):ఖమ్మంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంని ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా టిడిపి నాయకుడు కేతినేని హరీష్ అన్నారు మంగళవారం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవరణలో టిడిపి సభ్యత్వంపై కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సభ్య త్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగిం చుకోవాలని ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ రూపంలో గతంలో ఉన్న 2 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంపు జరిగిందని అన్నారు, కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చులుగా తక్షణసాయంగా పదివేల రూపాయలను ప్రకటించారు అని అన్నారు, ఈ సభ్యత్వ నమోదు విధానం అంతా ఆన్ లైన్ రూపంలో జరుగుతుంది ప్రతి ఒక్క కార్యకర్త తన సెల్ ఫోన్ ద్వారానే వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం కార్డు డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు, సభ్యత్వ నమోదు చేసే క్రమంలో సలహాలు సూచనల కోసం దగ్గరలోని టిడిపి కార్యాలయాన్ని సంప్రదించాలని అర్థం కాకపోతే ఒక పాస్ ఫోటో ,ఓటర్ ఐడి లేదా పాత సభ్యత్వం కార్డు తీసుకొని కార్యాలయానికి రావాలని కోరారు, ఈ కార్యక్రమంలో మల్లాది హనుమంత రావు, ఆరెం వరలక్ష్మి, రాజరాజేశ్వరి, మందపల్లి రజిని, మల్లంపాటి అప్పారావు, చావా రామారావు, చేకూరి శేఖర్ బాబు, దోమందుల సామిల్, కాట్రం స్వామి,తేళ్ళ చెన్నయ్య, తాత సుధాకర్, నల్లమాస మల్లయ్య, రావుట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సకాలంలో పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి నవంబర్ 4 (నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం, 23వ వార్డు స్టేషన్ రోడ్ కాలనీ,22వ వార్డు బూడిదల బస్తి లలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గుర్తించబడిన ఇండ్లు, ఆయా ఇండ్లకు అతికించిన స్టిక్కర్లను బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు సర్వే ప్రక్రియలో భాగంగా గుర్తించిన ఇండ్లలో ఈనెల 6నుండి ప్రారంభం కానున్న కుటుంబ సభ్యుల సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని తెలిపారు.ఎన్యుమరేటర్లకు సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ బ్లాక్‌లను కేటాయించడం జరిగిందని, సూపర్వైజర్ల పర్యవేక్షణలో ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్లను సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే నిర్వహణలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకొని ప్రక్రియను ఎలాంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే నిర్వహణలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకొని ప్రక్రియను ఎలాంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావు అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నాం

- అరెస్టులు మాకు కొత్తేమి కాదు
- మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్

కరీంనగర్, నవంబర్ 5(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ, మాజీ మంత్రి హరీష్ రావును అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదని ఎప్పటికీ ప్రజల పక్షాన పోరాడుతామని తెలియజేశారు. అదేవిధంగా గతంలో మాజీ సివిల్ సప్లై చైర్మన్ గా చేసిన అనుభవం నుంచి ఇప్పుడు చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెడతామని అన్నారు, రైతుల నుండి ఇప్పటివరకు వరి ధాన్యాలను కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, గతంలో గన్ని సంచులు టెండర్‌లో పూర్తిగా ఆపుతావకలు జరుగుతున్నాయని దాని బండారం బయట పెడతానని తెలియజేశారు. గతంలో గన్ని సంచులను 16 రూపాయలతో కొంటె ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న వారి నుంచి టెండర్ చేసి కమిషన్లకు కక్కుర్తి పడి 20 నుంచి 30 రూపాయలు మధ్యలో సివిల్ సప్లై ఉంటుందని సమాచారం ఉందని బండారం బయట పెట్టడానికి సిద్ధంగా ఉన్నా మని తెలియజేశారు. మహారాష్ట్ర ఎన్నికల కోసమే 63 కోట్ల కమిషన్ పంపియడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనిపై పూర్తిగా సిబిఐ,సిఐడి ఎంక్వయిరీ జరిపించాలని కోరారు, తెలంగాణ వ్యాప్తంగా గతంలో ఏడు కోట్ల గన్ని సంచులు కొనడం జరిగింది గతం కంటే ఇప్పటివరకు ఇంకా ఎక్కువ కొనాల్సిన అవసరం ఉంది కాబట్టి దాదాపు 63 కోట్ల భారీ స్కాం జరుగుతుందని కేవలం రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి షాడో టీం నడిపిస్తున్నాడని వారు చెప్పిన వారికే టెండర్లు, ట్రాన్స్పోర్ట్ ఆర్డర్స్, జాబ్స్ తదితర పనులు ప్రభుత్వ సొమ్మును గండి కొడుతున్నారని బండారం బయట పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కేంసారపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని
దిగుమతులు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల, నవంబర్ 05(నినాదం న్యూస్): గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ముందుగా రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు తమ యొక్క సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రూల్స్ ప్రకారం 10 శాతం బ్యాంకు గ్యారంటీ రైస్ మిల్లులకు యధా విధిగా వర్తిస్తుందని తెలిపారు. గతంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో భాగంగా వారు చెప్పిన రూల్స్ ప్రకారం బ్యాంకు గ్యారెంటి వర్తిస్తాయని తెలిపారు. అలాగే రైస్ మిల్లర్ గతంలో చెల్లించాల్సిన బకాయి బిల్లును చెల్లింపు చేస్తామని హామీ ఇచ్చారు. అందరి సహకారంతో ప్యాడి దిగుమతి కెపాసిటీ బట్టి మిల్లర్లు రైతులకు ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, డి ఎస్ ఓ, డియంఓ జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జోరు తగ్గని త్రిష

'థగ్ లైఫ్'లో బిజీబిజీ

త్రిష కథానాయికగా సినిమాల్లో అడుగుపెట్టి 20 ఏళ్లు పైనే అయింది. అయినా తన జోరు ఇప్పటికీ తగ్గలేదు. అందం, అభినయంతో ఇప్పటికీ తన క్రేజ్‌ను అలాగే మెయిన్‌టెన్ చేస్తోంది. ప్రస్తుతం మరో చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. కమల్ హాసన్ కథానాయకుడిగా దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్ లైఫ్' పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రమిది. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రంలో త్రిషతో ఓ పాట సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు ఇన్‌స్టా వేదికగా చిత్రబృందం వెల్లడించింది. ఇందులో శింబు, జోజు జార్జ్, నాజర్, గౌతమ్ కార్తిక్, పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి కీలక పాత్రలు పోషిస్తున్నారు. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నే షనల్, మద్రాస్ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం త్వరలో సినీ ప్రియుల ముందుకు రానుంది. ఈ చిత్రంతోపాటు త్రిష చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. వశిష్ట దర్శకత్వంలో యువి. క్రియేషన్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిరిస్తోంది. సంక్రాంతికి విడుదల కావలసిన ఈ చిత్రంని వాయిదా పడిన సంగతి తెలిసిందే.

పచ్చని పాలాల్లో
పడుచు కోకిల...

శ్రీలీల అందానికి ప్రకృతి కూడా ప్రేమలో పడాల్సిందే

ఈ మధ్య శ్రీలీల కూడా తన గ్లామర్‌తో కుర్రాళ్లను ఆకర్షిస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పంటపొలాల్లో ఫోటోలకు ఫోజులిచ్చింది. పచ్చని పంటపొలాల మధ్య చీరకట్టుకొని కొన్ని క్రేజీ ఫోటోలను నెట్టింట షేర్ చేసింది శ్రీలీల. దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన పెళ్లిసందడితో తెలుగు ప్రేక్షకులను పలకరించింది అందాల తార శ్రీలీలా. తొలితోనే తనదైన అందం, అభినయంతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిందీ చిన్నది. ఆతర్వాత ఈ ముద్దుగుమ్మ వరుసగా అవకాశాలు అందుకుంది. ధమాకా, స్కంద, ఆదికేశవర, ఎక్స్‌ట్రాఆర్డినరీ మ్యాన్, గుంటూరు కారం ఇలా అన్ని పెద్ద ల్లో నటించింది. అయితే ఈ బ్యూటీకి సాలిడ్ హిట్ మాత్రం పడలేదు. ధమాకా హిట్ అయినప్పటికీ ఆ క్రెడిట్ అంతా మాస్ రాజాకే వెళ్ళిపోయింది. ఇక ఇప్పుడు ఈ చిన్నది ఉస్తాద్ భగ్ సింగ్‌తో పాటు రాబిన్ హుడ్ అనే చిత్రంలో నటిస్తోంది. ఈ ల పైనే శ్రీలీల బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. ఉస్తాద్ భగ్ సింగ్, రాబిన్ హుడ్ ఈ రెండుల్లో ఏ ఒక్కటి బ్లాక్ బస్టర్ అయినా.. శ్రీలీల కెరీర్ మళ్లీ స్పీడ్ అందుకుంటుంది. లతో పాటు ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను కవ్విస్తుంది. ఈ మధ్య శ్రీలీల కూడా తన గ్లామర్‌తో కుర్రాళ్లను ఆకర్షిస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పంటపొలాల్లో ఫోటోలకు ఫోజులిచ్చింది. పచ్చని పంటపొలాల మధ్య చీరకట్టుకొని కొన్ని క్రేజీ ఫోటోలను నెట్టింట షేర్ చేసింది శ్రీలీల.

ఎనిమిదేళ్ల బాలుడి
చేతిలో మోసపోయా

కోలీవుడ్‌లో యువనటి నివేదా పేతురాజ్

తాను ఎనిమిదేళ్ళ బాలుడి చేతిలో మోసపోయానని హీరోయిన్ నివేదా పేతురాజ్ వాపోయారు. తన చేతిలో ఉన్న కరెన్సీని బలవంతంగా లాక్కొని పారిపోయాడన్నారు. కోలీవుడ్‌లో యువనటి నివేదా పేతురాజ్ 'ఒరునాల్ కూత్తు', 'పొదువాగ ఎన్‌మనసు', 'టిక్ టిక్ టిక్' వంటి అనేక చిత్రాల్లో నటించిన ఆమె... ఇపుడు చెన్నై నగరంలోనే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో అడయార్ ప్రాంతంలో ఒక బాలుడు చేతిలో మోసపోయినట్టు ఆమె వెల్లడించారు. విషయంలోకి వస్తే.. 'అడయార్ సిగ్నల్ వద్ద ఎనిమిదేళ్ళ బాలుడు డబ్బులు అడిగాడు. ఉచితంగా డబ్బులు ఇచ్చేందుకు నా మనసు అంగీకరించలేదు. దీంతో రూ. 50 విలువైన పుస్తకాన్ని కొనాలని చెప్పడంతో రూ. 100 నోటు తీయగా, ఆ బాలుడు రూ. 500 అడిగాడు. దీంతో పుస్తకాన్ని బాలుడికి తిరిగి ఇచ్చి, నేను ఇచ్చిన రూ.100 నోటు వెనక్కి తీసుకున్నాను. అయితే, ఆ పిల్లవాడు పుస్తకాన్ని కారులో పడేసి... చేతిలోని రూ.వంద నోటు లాక్కొని పారిపోయాడు' అని పేర్కొంది. ఇది చాలా సిగ్నల్స్ వద్ద జరుగుతున్న విషయమే. సోషల్ మీడియాలో కూడా ఇలాంటి ఘటనకు సంబంధించిన వీడియోనే ఒకటి వైరల్ అవుతుంటుంది.

సింహంతో.. నరసింహం

బాలకృష్ణతో సరదాగా సూర్య ముచ్చట్లు

బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'అన్‌స్టాపబుల్ టాక్ షో' మూడు సీజన్లు పూర్తి చేసుకున్న నాలుగో సీజన్ నడుస్తోంది. తాజా ఎపిసోడ్‌కి తమిళ స్టార్ సూర్య అతిథిగా హాజరై సందడి చేశారు. తన భార్య జ్యోతిక, తమ్ముడు కార్తి గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాలకృష్ణతో సరదాగా మాట్లాడారు. కార్తి తన ఫోన్‌లో సూర్య నంబర్‌ను ఏమని సేవ్ చేసుకుంటారని అడగ్గా.. అది అవుట్ ఆఫ్ సిలబస్ అంటూ నవ్వులు పూయించారు. మొదటి క్రష్ ఎవరో చెప్పాలని కోరగా.. 'వద్దు సర్ ఇంటికి వెళ్లాలి.. గొడవలు అవుతాయని' సరదాగా చెప్పారు. జ్యోతిక లేకుండా తన జీవితాన్ని ఊహించుకోలేనని సూర్య ఎమోషనల్ అయ్యారు. మానవత్వం ఉన్న మనిషిగా నలుగురికి సేవ చేయడంలోనే తనకు ఆనందం ఉందన్నారు. బాలకృష్ణ కార్తికి లైవ్‌లో ఫోన్ చేసి సూర్య గురించి అడగ్గా.. ఒక హీరోయిన్ అంటే సూర్యకు బాగా ఇష్టమని అన్నాడు. దీంతో కార్తిని 'నువ్వు కార్తివి కాదు.. కత్తివి రా' అని సూర్య అన్నారు. ఇక ఈ కార్యక్రమంలో కంగువా టీమ్ కూడా పాల్గొంది. బాబీదేవోల్, దర్శకుడు శివ కూడా బాలకృష్ణతో సరదాగా చిట్‌చాట్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. సూర్య హీరోగా శివ దర్శకత్వం వహించిన పీరియాడికల్ డ్రామా కంగువా విడుదలకు సిద్ధమైంది. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

బాక్సాఫీస్‌ను రూల్ చేయబోతున్న విజయ్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా దళపతి 69. హెచ్ వినోథ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్ర పోషిస్తోంది. ఈ మూవీలో ప్రకాశ్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, బాబీడియోల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే దళపతి 69 కొత్త షెడ్యూల్ షురూ అవగా.. విజయ్‌తోపాటు ప్రధాన తారాగణం పాల్గొంటున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. కాగా ఇప్పుడొక ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతూ.. విజయ్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రం ఓవర్సీస్ థ్రియాట్రికల్ రైట్స్ భారీ మొత్తానికి అమ్ముడుపోయాయన్న వార్త ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం రూ.78 కోట్లు పలికాయి. ఈ ధర ది గోల్, లియో చిత్రాల కంటే ఎక్కువ కావడం విశేషం. విజయ్ సినిమాకు క్రేజ్ ఎలా రేంజ్‌లో ఉందో ఈ ఒక్క వార్త చెప్పకనే చెబుతోంది. దళపతి-హెచ్ వినోథ్ కాంబో బాక్సాఫీస్‌ను రూల్ చేయడం పక్కా అని అర్థమవుతోంది.

ఆ కామెంట్‌కు నొచ్చుకున్న సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకుంది. అనారోగ్య సమస్యల కారణంగా ఏడాదికాలంగా సినిమాలకు బ్రేక్ తీసుకున్న సామ్.. ప్రస్తుతం మళ్లీ ప్రొఫెషనల్ లైఫ్‌లో బిజీ అవుతోంది. తాను నటించిన 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఇందులో భాగంగా సోమవారం తన ఇన్‌స్టా వేదికగా ఆస్క్ మీ ఎనీ థింగ్ సెషన్ నిర్వహించింది. అభిమానులతో సరదాగా కాసేపు ముచ్చటించింది. అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చింది. ఈ క్రమంలో ఓ నెటిజన్ సమంతను ఆసక్తికర ప్రశ్న వేశారు. కాస్త బరువు పెరగాలని విజ్ఞప్తి చేశారు. 'ప్లీజ్ మేడం, కాస్త బరువు పెరగండి' అంటూ నమస్కరిస్తున్న ఎమోజీతో కామెంట్ పెట్టారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741